సాయుల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 239, పేజీలు : 10+6 వెల : 6.50

కావేరి జలాలపై 'సుప్రీం'కు: సిఎం సిద్దరామయ్య 5లో

పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం: 100 మందిపైగా సజీవదహనం



పర్యాటకశాఖ ఉద్యోగులకు అవార్డులు ఇస్తున్న మంత్రి రోజా

## పర్యాటకంలో ఎపి 3వ స్థానం

### అవార్డులు ప్రదానం చేసిన మంత్రి రోజా

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు మార్పులు తీసుకుని వచ్చిందని ఎపి సాంస్కృతిక,పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. సిఎంజగన్ నేతృత్వంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో పర్యాటక, అతిథేయ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు.ప్రఖ్యాత ఒబెరాయ్ సంస్థ ఎపిలో 7 స్టార్ హోటళ్లు ప్రారంభించనున్నదన్నారు. 117 టూరిజం ప్రాజెక్టులకు విశాఖలో జరిగిన అంతర్జాతీయ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. దేశంలోనే 3వ ప్రజాదరణ కలిగిన పర్యాటక ప్రాంతంగా ఎపి ఉందని కేంద్ర పర్యాటకశాఖ వెల్లడించినట్లు తెలిపారు.

బుధవారం విజయవాడలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను మంత్రి రోజా ప్రారంభించారు. ఎపి,ఆన్యువల్ టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డులను మంత్రి రోజా అందజేసారు.5 స్టార్,7 స్టార్ బడ్జెట్ హోటల్స్, ఎకో ఫ్రెండ్లీ విభాగాల్లో పలు హోటల్స్. పలువురు చెఫ్‌లు,ట్రావెల్ ఏజెన్సీలకు, అడ్వెంచర్ క్లబ్బులకు అవార్డు అందించారు. ఈసందర్భంగా మంత్రి రోజామాట్లాడుతూ టూరిజంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. టూరిజంలో ఈజనరేషన్‌కు క్రియేటివిటీ పెరిగిందన్నారు.

స్ట్రెస్ రిలీఫ్‌కు డెస్టినేషనే సొల్యూషన్ పర్యావరణ హిత టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. 2023 సంవత్సరానికి లేపాక్షి ఉత్తమ పర్యాటక ప్రాంతంగా ఎంపికైంది. సిఎం జగన్ పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ దేశంలోనే నెంబరువన్‌గా ఉందన్నారు.టెంపుల్ టూరిజం, నేచర్ టూరిజంకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పర్యాటక స్థలాలను అన్యాక్రాంతంగా కాకుండా కాపాడుతున్నామన్నారు. టూరిజంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రోత్సాహకంగా అవార్డులు ఇస్తున్నామన్నారు.



రోబో చాయ్‌వాలా!: బుధవారం ప్రధాని మోడీ అహ్మదాబాద్‌లోని రోబోటిక్స్ గ్యాలరీని సందర్శించిన వేళ.. ఓ రోబో ఆయనకు చాయ్‌ని అందించిన దృశ్యం

## ప్రధానికి 'రోబో' చాయ్!

**గాంధీనగర్, సెప్టెంబరు27:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ గ్యాలరీని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆ గ్యాలరీలో ప్రదర్శించిన ఓ రోబో మోడీకి చాయ్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సామాజిక ≫2

## రైతులకు నష్టం కలిగితే

# ఇక సహించం

- ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపార సిండికేట్‌లు పెంచితే తీవ్రచర్యలు
- వ్యవసాయంతో పాటు ఆక్వారంగం గణనీయంగా అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆక్వా రైతులకు నష్టం కలిగించాలని చూస్తే ఎంత మాత్రం సహించమని సిఎం జగన్మోహనరెడ్డి హెచ్చరించారు. ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపారులు సిండికేట్ మారి భారీ పెంచడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. మేత ధరలు పెంచి ఆక్వా ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అసహనం వ్యక్తం చేసారు. ఆక్వా రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. తన దృష్టికివచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి జగన్ రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.వ్యాపారులు సిండికేట్‌గా మారి మేత విషయంలో రైతులకు ఇక్కట్లు కలిగిస్తున్న అంశంపై మంత్రులు,.అధికారుల కమిటీ నివేదికను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.

ఫీడ్ మార్కెట్ ధరకు భిన్నంగా పెంచి అమ్ముతున్న ఆక్వాఫీడ్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టిందన్నారు. మనం రాష్ట్ర ఆక్వా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తి, ఎగుమతి రంగాల్లో ≫2

## జిపిఎస్ ఏకగ్రీవంగా

# ఆమోదం



### అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన

### ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా

### ఉద్యోగి రిటైర్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నూతనంగా అమలులోకి తీసుకుని రావాలను కుంటున్న గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌కు ఆమోదం లభించింది. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్) పరిధిలో ఉన్న ఉద్యోగులు తమకు గతంలో అమలులో పాత ఫించను విధానాన్ని అమలు చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు సిఎం జగన్‌తో నేరుగా సమావేశమైన పరిస్థితి ఉంది.వారి ఎదుట జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తామని సిఎం జగన్ వెల్లడించారు. మంత్రి మండలి సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో జీపీఎస్ బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులోని కీలక అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. ఉద్యోగులకు సిపిఎస్‌కు ప్రత్యామ్నయంగా ఎలా న్యాయం చేయగలమనే దిశలో సిఎం జగన్ పలు మార్లు అధికారులతోచర్చించారు.దాదాపు రెండేళ్లకు పైగా చర్చించి.సముచితమనే అభిప్రాయం ఏర్పడిన తరువాత జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.సిపిఎస్ పథకం రద్దు, జిపిఎస్ అమలు సందర్భంలో పలువురు ప్రభుత్వానికి పలు సలహాలు ఇచ్చారన్నారు. 2024 తరువాతనో మరి కొన్నాళ్లకో అమలుచేస్తామని, ఇప్పటికి ఈఅంశాన్ని దాటవేయమని చెప్పారన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు చేసిన వాగ్దానానికి కట్టుబడి మంచి చేయాలనుకున్నారన్నారు. జిపిఎస్‌ను అమలు ప్రతిపాదన తెచ్చారన్నారు.ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలకన్నా ఉద్యోగుల ప్రయోజనం కీలక మన్నారు.ఇది ఒక చారిత్రాత్మకంగా నిలిచి ఉండే పథకంగా నిలవాలన్నారు.

ఇక అన్ని రాష్ట్రాలు ఈదిశలో ఆలోచిస్తాయన్నారు. ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి ఉన్న బేసిక్‌పేలో 50శాతం గ్యారెంటీ పెన్షన్ ఇవ్వనున్నారన్నారు. పెన్షన్‌దారు మరణిస్తే భార్యలేదా భర్తకు ఫించన్‌లో 60శాతం గ్యారెంటీ పొందుపర్చారన్నారు. ద్రవ్యోల్బణం ప్రకారం సర్దుబాటు చేసిన డిఎగా లాస్ట్ డ్రా బేసిక్‌పేపై జీవన వ్యయం సర్దుబాటు చేస్తారన్నారు. ఉద్యోగి వార్షిక ఆదాయంలో తగ్గుదల ఉన్నా నెలకు రూ.10వేలు కనీస పింఛను భరోసా ఇవ్వబోతున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం వర్తింపచేస్తారన్నారు. జిపిఎస్ పథకం వర్తించాలంటే బిల్లు ప్రకారం ప్రభుత్వం పేర్కొన్న నిబంధనలు ఓ సారి పరిశీలిస్తే వాలంటరీ రిటైర్మెంట్ అయితే 20 ఏళ్ల ≫6

## 'క్యాష్'పై 'సుప్రీం' విచారణ

# 3కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది.దీనికి ముందు సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.బుధవారం చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీ ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా అత్యవసరంగా విచారణ చేపట్టాలని ధర్మాసనంకు తెలిపారు.ఈ కేసును విచారించేందుకు జస్టిస్ ఎస్వీఎన్‌భట్టి విముఖతను వ్యక్తం చేసారు.నాట్ బిఫోర్‌మీ అంటూ వ్యాఖ్యానించారు.మరో బెంచికి ఈ కేసు మరో బెంచి బదిలీ అయింది. ఈ విషయాన్ని లూథ్రా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దగ్గర ప్రస్తావించేందుకు వెళ్లారు. సిజెఐ ధర్మాసనం కేసును విచారించడానికి అంగీకరించింది.లూథ్రా ధర్మాసనం ఎదుట తన వాదన విన్పిస్తూ కేసు ఈ రోజు లిస్టయినా వాదనలు జరుగలేదని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని లూథ్రా వాదించారు. 17ఏను అనుసరించి గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయకూడదన్నారు. 17ఏను సవరణ చేయక ముందు ఈ స్కామ్ జరిగిందని సిఐడి న్యాయవాది లాయర్ రంజిత్ వాదించారు. విచారణ దశలో ఉండగా ఈ కేసును ఎలా క్వాష్ చేస్తామని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.

మీరు ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాము బెయిల్ కోరడం లేదని లూథ్రా తెలిపారు.కేసును త్వరగా లిస్ట్ చేయాలనుకుంటున్నామని సిజెఐకి తెలిపారు.చంద్రబాబును సిఐడి కస్టడీ అడుగుతుందని, దానిలోంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు, కేసు క్వాష్ చేయాలని కోరారు.

అయితే కేసును ధర్మాసనం విచారిస్తుందని,వారం రోజుల తరువాత విచారణ జరుగుతుందని సిజెఐ స్పష్టం చేసారు.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ఈ కేసును మరో బెంచికి బదిలీ చేసింది.కోర్టుకు ఇంచుమించు వారం రోజుల సెలవులున్నందున వచ్చే మంగళవారం విచారణ జరిగే అవకాశాలున్నాయి. ≫2



## 'ముందస్తు' బెయిల్ కోసం లోకేష్ అప్పీలు

### హైకోర్టును ఆశ్రయించిన వైనం

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ అలైన్మెంట్ కుంభకోణం కేసులో బుధవారం మరో మలుపుతిరిగింది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న లోకేష్ తరుపున న్యాయవాదులు హైకోర్టులో ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ కేసులో ఏ14 నిందితునిగా లోకేష్‌ను సిఐడి చేర్చింది. సదరు పిటిషన్‌ను న్యాయస్థానానికి సమర్పించింది. రాజధాని పేరుతో అమరావతిలోని అన్ని రోడ్లను కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) వేసే ప్రాజెక్టు పేరిట నాటి టిడిపి సర్కార్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడిందంటూ అధికారపార్టీకి చెందినమంగళగిరి శాసనసభ్యుడు ≫2



బుధవారం అనంతలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## పెల్లుబికిన ప్రజావెల్లువ

### వేల సంఖ్యలో రోడ్లపైకి జనం

### కాగడాల ప్రదర్శనతో కదం తొక్కిన మహిళలు

### లెక్కచేయని పోలీస్ ఆంక్షలు

### ర్యాలీలో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తూ జనం వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మహిళలు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో టిడిపి, జనసేన, సిపిఐ నేతలు ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శనపేరుతో జరిగిన ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగడాల ప్రదర్శనతోపాటు ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారంటూ ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు, జనసేన, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఆయా పార్టీల అభిమానులు ర్యాలీ నిర్వహించారు.

ఈ కాగడాల ప్రదర్శనకు, ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించడంతోపాటు నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు సూచించినప్పటికీ ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం అని చెప్పొచ్చు. అనంతపురం శివారులోని రుద్రంపేట బైపాస్ నుంచి జిల్లా ప్రభుత్వ ≫2

# అవి నిరూపించలేని కేసులు

### స్కిల్ కేసులో బాబు అరెస్టుకు ఒక్క ఆధారమూ చూపలేదు

### అక్రమ అరెస్టుపై నిరసన చేస్తే హత్యాయత్నం కేసులా

### సీతానగరం నిరసన దీక్షలో నారా భువనేశ్వరి



సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో మాట్లాడుతున్న భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 27:** స్కిల్ డవ్‌లప్‌మెంట్‌కేసులో అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసారు కానీ ఇప్పటివరకూ ఒక్క అదారమూ చూపలేకపోయారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రూ 371 కోట్లు దారి మళ్లించారని చేబుతూన్న అ డబ్బులు ఎక్కడికి వెళ్లాయో నిరూపించడంలేదని అన్నారు. ఏకేసులో అయినా అధారాలు చూపించి అరెస్టుచేస్తారు కానీ ఈ కేసులో అధారాలు లేకుండా అరెస్టు చేసి ఇపుడు డబ్బులు ఎక్కడికి వెళ్లాయో విచారిస్తూన్నారని అన్నారు. ఇలాంటి విచిత్రాలు ఎవరూ చూసి వుండరని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సితానగరంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల సోమ్ము దోచుకోలేదని అయినా జైల్లో నిర్బందించారని అయన కోసం మీరందరూ పోరాటానికి వచ్చారు. ప్రజల మనిషిని జైల్లో వేసి పందోమ్మిది రోజులైంది. చంద్రబాబు వేసిన ప్రశ్నలకు సిఐడి సమాధానం చెప్పలేక పోయింది. నలభై ఐదేళ్ల రాజకీయ ప్రస్తానంలో ఎన్నో కేసులు పెట్టారుకానీ ఏదీ నిరూపించలేక పోయారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉండి పనిచేసిన వ్యక్తి చంద్రబాబు. ≫2

## జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

### కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం 5లో



బుధవారం ఇండోర్‌లో జరిగిన స్మార్ట్‌సిటీ సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# పోలవరం బ్యాక్‌వాటర్‌పై తెలంగాణ ఆగ్రహం

## కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న ఏపి

### కేంద్ర జలసంఘానికి తెలంగాణ సర్కార్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణకు చెందిన 954 ఎకరాల భూమి ముంపుకు గురవుతున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ముంపు కారణంగా జనవాసాల్లో ప్రజలు జంతుజాలం అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ఈ ఎన్ సి మురళీధర్ కేంద్ర జల సంఘానికి లేఖ రాసి తక్షణమే పోలవరం బ్యాక్ వాటర్ వల్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. పోలవరంపై తొమ్మిది అభ్యంతరాలు ఎత్తి చూపినా ఒక్క దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆయన లేఖలో పేర్కొన్నారు. సిడబ్ల్యుసి పిపిఏ సమావేశాలో ఇచ్చి హామిలు కూడా అమలు చేయడలేదని తెలంగాణ అభ్యంతరాలను పెడచెవినపెడుతున్న ఆంధ్రప్రదేశ్ సర్కార్‌ను సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా నడుచుకొనేలా మార్గ నిర్దేశం చేయాలని మురళీ కోరారు.సుప్రీం కోర్టుకు కేంద్రం నివేదించినట్లు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని కంటి తుడుపు చర్యలు సరికని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తరతరం తాను 90 టియంసిల నీరు కేటాయించుకున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రజలసంఘం చైర్మన్‌కు లేఖ రాసింది. తెలంగాణకు 90 టియంసిల నీరు కేటాయించుకునే హక్కు లేదని ఏపి ప్రభుత్వం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎగువ రాష్ట్రాలకు మళ్ళించే 45 టియంసిలు పూర్తిగా తెలంగాణకు దక్కుతాయని అనడం కోర్టు దిక్కరణ అని ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఈ ఎన్ సి చీఫ్ సి.నారాయణరెడ్డి ఆరోపిస్తూ లేఖరాశారు.
దీనికి ప్రతిగా బుధవారం పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తమ అభ్యంతరాలు వినతులను పట్టించుకోవడంలేదని తెలంగాణ ప్రభుత్వం ఆక్షేపిస్తూ లేఖా యుద్ధంకు దిగింది.

# 3కు వాయిదా

**ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ 29కి వాయిదా**

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ ఈ నెల 29 వాయిదా పడింది.ఆ రోజు మధ్యాహ్నం ఈ కేసుపై విచారణ జరుగుతుంది.ఈ చంద్రబాబు బెయిల్ పిటీషన్‌పై బుధవారం జరిగిన విచారణలో సిఐడి తరపున ఏజి శ్రీరామ్ వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని,అలా చేస్తే ఆయన సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని వివరించారు.రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచ్చారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని వివరించారు.తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.అయితే ఈ కేసును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

**ఏసిబి కోర్టులో 4కు వాయిదా**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ ఆయనను కస్టడీ కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం అక్టోబరు4వ తేదీకి వాయిదా వేసింది.వీటితో పాటు చంద్రబాబును అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో పీటీ వారెంట్లపై విచారణకు అనుమతిని కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లను అదే రోజుకు వాయిదా వేసింది.చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయ్యారు.ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు. అక్టోబర్ 5 వరకు ఆయనకు ఏసిబి విజయవాడ కోర్టు రిమాండ్‌ను ఆదేశించింది.ఈ కేసులో చంద్రబాబును ఈ నెల24,25 తేదీల్లో సిఐడి కస్టడీలో ఉంచి విచారించారు.కస్టడీలో ఆయన సహకరించలేదని,మరో ఐదు రోజులు కస్టడీకి అవకాశం ఇవ్వాలని సిఐడి ఏసిబి కోర్టులో పిటిషన్ వేసింది.అదే సమయంలో చంద్రబాబు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఏసిబి కోర్టు పిటిషన్ వేసారు.ఈ పిటిషన్లపై ఏసిబి కోర్టు విచారణ చేపట్టాల్సిఉంది.ఈ నెల 4వ తేదిన విచారణ జరుగుతుంది.చంద్రబాబు కేసులో క్వాష్‌ను కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ వచ్చే నెల 3న విచారణకు వస్తుంది.

# పెల్లుబికిన ప్రజావెల్లువ

అనంతపురం జిల్లా పరిషత్, సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల శ్రీరామ్ సతీమణి, జనసేన జిల్లా నాయకులు భవానీ రవికుమార్, టిడిపి నాయకుల సరిపూటి రమణ, ఆదినారాయణ, మహిళా నాయకురాలు గాండ్ల విశాలాక్షి, విజయశ్రీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసు అధికారులు ప్రకటించి ప్రధాన కూడలిలలో పోలీసు బృందాలు మకాం వేసినా కాగడాల ప్రదర్శనతోపాటు నిర్వహించిన ర్యాలీలో ఎక్కువమంది జనం పాల్గొనడం విశేషం. సీఎం జగన్‌డౌన్ డౌన్, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్ తదితరులు మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. వైసిపి ప్రభుత్వంపై తిరగబడేవిధంగా జనం రోడ్లపైకివచ్చారని ఇందుకు అనంతపురంలో జరిగిన ర్యాలీనే ఉదాహరణ అన్నారు. సిఎం జగన్ కక్ష సాధింపు చర్యతో టిడిపి నేతలపైనే కాకుండా తమ అధినేతపైనే అక్రమ కేసులు పెట్టాడన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు ఈ ప్రజా నిరసన అద్దం పడుతోందని, ఇప్పటికైనా పాలకులు తమ తప్పును తెలుసుకోవాలని హెచ్చరించారు.




బుధవారం రాజస్థాన్ ఝుంఝునులోని బిట్స్ పిలానీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రభృతులు

# అవి నిరూపించలేని కేసులు

ఆయన ఊపిరి ఆలోచన ప్రజలే. ప్రజలకు ఏం చేస్తే మంచి జరుగుతుందో, రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలి అని నిరంతరం ఆలోచిస్తారని అన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా అనేక మంది సిఐజంగా ఎదిగారని అన్నారు. ఎప్పుడూ జైలుకి రాని నాకు హెరిటేజ్ అప్పగించి ఒక కంపెనీని ఎలా నడిపించాలో చెప్పి కంపెనీని అప్పగించారు మూడు నెల్లలో కంపెనీని నడిపించే గలిగాను. తాను వెళ్ళిన దారిలో గుంతలను వీధి లైట్లను కూడా పట్టించుకుని వాటిని పరిష్కరించేవారు. ఇంత బాధ్యతగా ఉన్న వ్యక్తిని జైల్లో పెట్టి ఏం సంతోషం ఉంటారు. కుటుంబ పెద్దను జైల్లో పెడితే బిడ్డలు ఊరుకుంటారా నిరసన తెలిపితే హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. సృష్టికి ఆదికే మూలమన్న విషయం మరచిపోయి మహిళలు అనికూడా చూడకుండా కేసులు పెట్టడం దారుణం. రాష్ట్ర ప్రజల పోరాటం ఎన్నటికీ మరచి పోలేమని అన్నారు.యువత భవిష్యత్తుకోసమే లోకేష్ యువగళం ప్రారంభించారని ఆయన పాదయాత్రను అడ్డుకునేందుకు ఈప్రభుత్వం వాహనాలు, మైకులు ఇతర సామాగ్రీని ఎత్తుకెళ్లిందని ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం ఆగదని అన్నారు. చేయిచేయికలిపి చంద్రబాబు మద్దతుగా ఉందామని అన్నారు. పోలీసులు వారి విధులను మరచి ప్రభుత్వం ఏదిచెబితే అదిచేస్తున్నారు. రాష్ట్రం మీ జీవితాల గురించి ఆలోచించి ఎన్నికల్లో మీ ఓటును వినియోగించాలని దైర్యంతో ఉంటే ఈ ప్రభుత్వాలు ఏమీ చెయ్యలేవని అన్నారు.

## లోకేష్ అప్పీలు

ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఫిర్యాదుతో సిఐడి ఈ కేసును దర్యాప్తు చేసింది. ఐపిసి , అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద గత ఏడాది ఏప్రిల్‌లో సిఐడి కేసు నమోదు చేసింది. దర్యాప్తు అనంతరం ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో చంద్రబాబు కీలక నిందితులుగా ఉన్నట్లు సిఐడి పేర్కొంది.ఈ కేసులో ఇప్పటికే ఏ-1గా చంద్రబాబు, ఏ-2గా నారాయణను సిట్ పేర్కొంది. ఇప్పుడు ఏ-14గా పేర్కొంటూ విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానం మంగళవారం ప్రత్యేక మెమో దాఖలు చేసింది. ఈ పరిణామాల నడుమ నారా లోకేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టాల్సి ఉంది.

## 'రోబో' చాయ్!

మార్కెట్లో పంచుకున్నారు. గుజరాత్ సైన్స్ సిటీలో రోబోటిక్స్ గ్యాలరీ ఎంతగానో ఆకట్టుకుంది. రోబో మాకు చాయ్ ఇచ్చిన ఫోటోను మిస్ అవ్వొద్దు అని మోదీ ఆ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ గ్యాలరీలో అధునాతన రోబోలను ఆసక్తిగా తిలకించిన ప్రధాని వాటిని తన ఫోన్లో ఫోటోలు తీసుకున్నారు. 2003లో గుజరాత్‌కు మోదీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ వైబ్రాంట్ గుజరాత్ తొలి సదస్సు జరిగింది. నాటి సంగతులను మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ తొలి సదస్సు జరిగినప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులెవరూ సమావేశాలకు రాలేదు. నేను అభివృద్ధి గురించి ఆలోచిస్తే వారు రాజకీయాలు చూశారు అంటూ పరోక్షంగా కాంగ్రెస్‌ను విమర్శించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 944138
2nd Prize Rs.7000/- 44042
3rd Prize Rs.3500/-
07894 14492 34053 42668 46360
47492 49797 59811 61618 68977
4th Prize Rs.200/-
1522 2584 2690 3321 3876 4827 7799
8310 9054 9266
5th Prize Rs.100/-
2546 3378 5165 5306 5398 6488 7813
8166 8369 8774
6th Prize Rs.50/-
0011 1845 3050 4652 5738 6968 9173
0049 1851 3062 4724 5741 7109 9197
0065 1879 3218 4888 5751 7215 9292
0170 1898 3441 5108 5866 7241 9452
0296 2084 3653 5147 5958 7440 9460
0436 2138 3816 5154 6230 7450 9634
0497 2280 3911 5208 6394 7803 9711
0557 2705 3914 5248 6483 7809 9763
0610 2713 4145 5324 6555 8507 9794
0978 2851 4238 5383 6596 8585 9817
1022 2862 4289 5474 6707 8604
1072 2889 4470 5571 6725 8625
1103 2891 4473 5585 6905 8992
1446 3009 4533 5621 6918 9067
1623 3020 4564 5655 6928 9164

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 429288
2nd Prize Rs.7000/- 35241
3rd Prize Rs.3500/-
02228 17535 28610 31450 32326
33535 42218 45729 56869 90567
4th Prize Rs.200/-
2652 3101 3574 4268 6788 8321 8427
8936 9063 9273
5th Prize Rs.100/-
0182 0386 1322 1926 3481 4501 6197
8384 8842 9966
6th Prize Rs.50/-
0073 1788 3404 5796 6791 7904 9174
0390 1990 3946 5859 6905 7955 9259
0438 2025 4243 5868 6995 8226 9318
0532 2263 4254 5881 7126 8262 9416
0534 2290 4382 5990 7220 8277 9458
0543 2317 4466 6046 7224 8365 9666
0724 2654 4473 6199 7258 8404 9718
0829 2718 4639 6214 7311 8519 9954
0977 2804 4785 6223 7465 8520 9961
1205 2855 4881 6333 7484 8555 9963
1293 2870 5039 6335 7561 8665
1310 2943 5066 6345 7582 8683
1587 3126 5255 6382 7623 8717
1688 3308 5545 6491 7628 8903
1730 3390 5657 6751 7829 8938

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 847990
2nd Prize Rs.7000/- 24253
3rd Prize Rs.3500/-
42358 49887 56569 66117 66736
71982 75369 81394 84933 89563
4th Prize Rs.200/-
2656 3696 4339 5144 8288 8542 8793
8799 9966 9971
5th Prize Rs.100/-
0145 1417 2515 2889 3333 4135 7536
7949 9290 9478
6th Prize Rs.50/-
0407 1188 2798 4269 6076 7424 8987
0552 1295 2887 4297 6119 7780 9030
0564 1345 3137 4351 6150 7925 9050
0566 1378 3169 4445 6205 7962 9203
0599 1387 3482 4684 6223 7964 9264
0627 1665 3575 4697 6442 8025 9438
0751 1696 3602 5061 6445 8158 9442
0760 1724 3605 5120 6464 8221 9646
0762 1795 3744 5152 6535 8324 9847
0769 1868 3760 5197 6591 8346 9892
0831 2034 3772 5262 6628 8467
0952 2309 3966 5272 6815 8607
0995 2405 4063 5522 6831 8742
1061 2508 4087 5670 7227 8860
1074 2773 4218 6006 7250 8953

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 579566
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
01924 02303 05832 55310 60107
65527 70011 72550 82211 84899
4th Prize Rs.200/-
1614 3509 4090 4165 5286 5453 5806
6593 9267 9772
5th Prize Rs.100/-
1171 2825 5574 5729 6118 6178 6895
7648 8511 9937
6th Prize Rs.50/-
0004 1542 2669 4297 5906 7466 9222
0007 1546 2779 4310 5945 7475 9272
0047 1707 2946 4336 6062 7527 9542
0149 1805 3266 4458 6111 7654 9567
0558 1952 3276 4489 6221 7675 9568
0736 2004 3358 4676 6348 7807 9625
0763 2020 3515 4892 6529 8284 9640
0921 2181 3558 5078 6681 8319 9667
0961 2238 3724 5098 6686 8596 9808
1123 2326 3738 5116 6749 8651 9854
1188 2353 3919 5145 6918 8666
1228 2410 3956 5252 6938 8700
1287 2465 3981 5332 6941 8760
1414 2508 4169 5494 7108 8765
1529 2561 4223 5774 7416 9105

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 317650
2nd Prize Rs.7000/- 02509
3rd Prize Rs.3500/-
05591 21718 58850 64956 69462
74777 83326 92253 95682 98355
4th Prize Rs.200/-
0396 1122 1777 2001 3986 4696 5807
6830 8304 9639
5th Prize Rs.100/-
3011 4524 4795 6387 6446 6483 6694
6719 8887 9005
6th Prize Rs.50/-
0104 2017 2991 4831 6344 7752 8788
0159 2058 3218 4843 6351 7787 8972
0195 2115 3335 4924 6462 7805 9047
0328 2243 3447 4993 6754 7955 9273
0406 2329 3594 5008 6825 7969 9287
0492 2366 3727 5331 6865 7999 9401
0602 2435 3764 5560 6869 8123 9587
0692 2660 4155 5586 6900 8250 9690
0706 2692 4171 5666 6967 8289 9781
0863 2745 4221 5761 7324 8391 9855
1201 2848 4455 5838 7423 8416
1513 2881 4517 6045 7428 8509
1616 2922 4523 6077 7551 8540
1737 2961 4556 6247 7557 8548
1843 2964 4661 6251 7693 8641

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 218603
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
07366 12593 14624 28754 34483
38716 39252 66572 75337 92666
4th Prize Rs.200/-
0124 0660 1158 2379 2599 3221 4273
4541 4795 7996
5th Prize Rs.100/-
2227 2358 2370 3307 4903 5548 5663
6263 6891 8763
6th Prize Rs.50/-
0017 1241 2951 4516 5993 8042 9475
0044 1441 3103 4569 6356 8139 9536
0047 1486 3185 4748 6426 8180 9581
0140 1669 3242 4760 6474 8345 9657
0172 1742 3337 4834 6624 8597 9732
0415 1766 3504 4859 6684 8663 9803
0491 1795 3625 5042 6878 8705 9861
0560 1796 3762 5329 6941 8852 9871
0787 2178 3824 5399 7245 8930 9875
0910 2222 3835 5560 7334 9163 9982
1010 2265 4001 5582 7416 9213
1057 2350 4016 5619 7623 9223
1189 2474 4063 5852 7683 9280
1193 2521 4271 5863 7707 9342
1229 2662 4507 5919 7929 9463

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 228132
2nd Prize Rs.7000/- 28676
3rd Prize Rs.3500/-
11459 19001 20180 25088 25840
44115 55037 64825 75981 79408
4th Prize Rs.200/-
0428 1484 1862 2638 2941 4010 4655
6755 7965 8510
5th Prize Rs.100/-
0210 1888 2550 2726 3694 4578 5847
7727 9525 9863
6th Prize Rs.50/-
0069 1401 2860 4579 6174 7337 9005
0108 1408 2981 4611 6320 7460 9185
0111 1535 3145 4743 6400 7674 9443
0236 1579 3213 5236 6518 8035 9610
0326 1778 3408 5471 6703 8102 9654
0334 1898 3434 5476 6789 8143 9656
0349 2002 3460 5514 6977 8152 9795
0465 2046 3474 5527 7072 8252 9802
0471 2250 3660 5583 7123 8474 9821
0516 2311 3873 5588 7175 8482 9929
0749 2391 4182 5655 7181 8550
0944 2562 4250 5683 7187 8617
1004 2614 4264 5931 7189 8826
1100 2812 4347 5954 7251 8851
1352 2830 4449 5970 7323 8990

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 386985
2nd Prize Rs.7000/- 59004
3rd Prize Rs.3500/-
10415 17461 21125 40000 50462
58011 59308 60858 74047 82624
4th Prize Rs.200/-
1885 1919 2757 4202 4463 4600 4633
5669 7222 8600
5th Prize Rs.100/-
0589 0742 3048 3944 4000 4543 5029
5525 7994 8203
6th Prize Rs.50/-
0118 2279 3528 4987 6202 7408 8691
0278 2516 3669 5011 6345 7413 8782
0352 2541 3913 5069 6661 7465 9024
0788 2601 4003 5126 6719 7674 9278
0943 2648 4028 5222 6796 7774 9314
1195 2680 4101 5416 6920 7813 9439
1442 2803 4119 5493 7006 7963 9538
1480 2821 4538 5503 7060 7977 9720
1573 2960 4619 5556 7084 8054 9893
1624 3145 4664 5597 7086 8347 9926
1829 3203 4695 5923 7114 8467
2056 3258 4721 6004 7115 8505
2093 3269 4782 6141 7244 8510
2094 3326 4803 6145 7249 8525
2145 3419 4892 6194 7386 8572

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:27/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 736445
2nd Prize Rs.7000/- 28292
3rd Prize Rs.3500/-
12779 16850 34019 55748 61930
70995 84676 86018 87683 88601
4th Prize Rs.200/-
0883 1562 4428 6203 6998 7736 8694
9075 9127 9490
5th Prize Rs.100/-
1110 2912 4704 5056 5450 6080 7563
8518 8799 9114
6th Prize Rs.50/-
0120 1880 3724 4979 6515 7737 9222
0183 1916 3725 5130 6566 7756 9290
0607 1920 3744 5199 6737 7858 9325
0651 1970 3765 5262 6864 8044 9657
0744 2061 3784 5359 6910 8123 9685
0784 2256 3814 5556 7216 8152 9690
0833 2264 3839 5591 7234 8153 9767
0984 2269 3840 5693 7322 8264 9835
1232 2716 3853 5756 7373 8492 9931
1312 3079 3931 5758 7472 8527 9995
1376 3085 4362 5844 7523 8584
1408 3245 4466 6126 7573 8682
1450 3352 4475 6254 7616 8710
1652 3368 4598 6311 7648 8854
1792 3412 4668 6396 7732 8988

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564341
2nd Prize Rs.7000/- 38916
3rd Prize Rs.3500/-
01464 10768 11511 15300 20918
26393 30650 30986 44857 52822
4th Prize Rs.200/-
2474 3360 4024 6402 6625 6687 6820
7901 9273 9614
5th Prize Rs.100/-
0395 1889 1929 2209 2656 3924 6267
6602 8189 8398
6th Prize Rs.50/-
0058 1222 2645 4671 6017 7536 8199
0123 1236 2762 4713 6048 7612 8202
0232 1397 3025 4740 6090 7821 8393
0343 1565 3079 4750 6247 7829 8407
0492 1647 3440 4886 6252 7883 8437
0596 1688 3465 4894 6254 7891 8446
0850 1753 3776 4920 6311 7939 8961
0853 1813 3902 4963 6388 7952 9040
0866 1823 4082 4974 6409 8011 9581
0895 1840 4198 5145 6424 8067 9957
0945 1869 4349 5400 6600 8072
0975 1953 4359 5430 6641 8089
1102 1970 4528 5498 6957 8111
1110 2439 4565 5683 7224 8149
1155 2530 4645 5821 7346 8162

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:27/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 965482
2nd Prize Rs.7000/- 98440
3rd Prize Rs.3500/-
19291 21198 32479 43142 43795
54230 54407 76233 76738 87329
4th Prize Rs.200/-
1315 1736 2659 2958 3797 4301 4788
6070 7641 9180
5th Prize Rs.100/-
0241 5090 5549 5707 5897 7063 7468
8700 9540 9626
6th Prize Rs.50/-
0080 1026 2641 4382 5975 7865 9008
0206 1270 2877 4622 6029 8060 9087
0276 1311 2887 4659 6106 8106 9164
0319 1536 2912 4669 6294 8189 9359
0362 1590 2924 4792 6456 8247 9504
0544 1663 2976 4819 6516 8347 9665
0611 1898 2985 5063 6873 8539 9741
0623 2153 2999 5195 6936 8556 9837
0701 2242 3275 5354 7056 8571 9913
0740 2301 3287 5432 7120 8604 9945
0785 2416 3483 5525 7144 8606
0841 2422 3953 5527 7151 8676
0954 2439 4184 5545 7287 8722
0998 2456 4232 5566 7381 8781
1018 2556 4255 5944 7637 8915

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 153704
2nd Prize Rs.7000/- 97763
3rd Prize Rs.3500/-
18449 29714 31595 31921 42837
64172 64792 75538 86219 86929
4th Prize Rs.200/-
3326 4451 5830 5889 6204 6622 6725
6762 7799 8942
5th Prize Rs.100/-
1006 1129 2047 2242 2521 2554 4739
4773 6574 9016
6th Prize Rs.50/-
0075 1964 3610 4674 6131 7740 8906
0186 2147 3663 4680 6143 7762 9012
0463 2349 3694 4705 6147 7872 9039
0779 2389 3749 4733 6158 7938 9079
0916 2414 3791 4858 6244 8019 9226
1016 2501 3798 5016 6317 8053 9460
1022 2652 3911 5076 6421 8054 9473
1063 2694 3934 5162 6444 8111 9556
1223 2718 4142 5263 6598 8248 9576
1364 2747 4146 5267 6751 8345 9759
1424 2831 4188 5280 6754 8372
1483 2880 4305 5296 6879 8418
1786 2946 4426 5386 7291 8601
1826 3195 4477 5417 7330 8693
1929 3386 4579 5514 7646 8863

# ఇక సహించం

అనూహ్య ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రం నుంచి అధికంగా ఆక్వారంగం నుంచి ఎగుమతులు బాగానే ఉన్నాయన్నారు.అయితే ఆక్వా రైతులకు వ్యాపారుల నుంచి రావాల్సినంత సహకారం లేదంటున్నారన్నారు.ఈ సమస్యను అధిగమించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు.ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి వీలుగా రైతులకు సహకరించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్బీకెల ద్వారా ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో మెరైన్ ఉత్పత్తుల్లో 46శాతం రాష్ట్రం నుంచే జరుగుతున్నాయన్నారు.అందుకనే ఈ రంగాన్ని తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు.సింగిల్ డెస్క్ పద్ధతిలో పరిశ్రమలకు అనుమతుల విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. అత్యంత పారదర్శక విధానంలో భాగంగా ఈ మార్పులను తీసుకుని వస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటరును ఏర్పాటు చేస్తున్నామన్నారు.త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టంపై ఆరా తీసి,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ,సిదిరి అప్పలరాజుతో పాటుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ,సీనియర్ ఉన్నతాధికారులు విజయానంద్, పూనం మాల కొండయ్య,కన్నబాబు సభ్యులుగా ఉంటారని తెలిపారు.రాష్ట్రంలో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. ఉత్పత్తి వున్నా చేపలు,రొయ్యలు పెంపకానికి వాటి మేత ధరలు అధికంగా పెరగడం సమస్యగా మారింది.ఆక్వారంగంపై పెట్టుబడికి తగిన రేటు,ఉత్పత్తి,.ఎగుమతి రంగాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే సందర్భంగా ఆక్వాఫీడ్ ధరలను వ్యాపారులు జట్టు కట్టి పెంచేసారు.అయితే ఆక్వా ఉత్పత్తుల ధరలు తగ్గించారని వివరించారు.దీని వలన ఆక్వారంగం తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని వివరించారు.ఈ ఇబ్బందులను రైతు సంఘాలు,ఇతర నిఘా వర్గాలు ద్వారా సీఎం జగన్‌కు సమాచారం అందించింది.పలువురు రైతులు సైతం సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసారు.శ్రీకాకుళం జిల్లా బడగట్ల పాలెంలో మేజర్ ఫిషింగ్ హార్బర్‌ను, అదే జిల్లాలోని మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ నిర్మాణం చేస్తారు.విశాఖ జిల్లా పూడిమాడకలోను,పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోను, కృష్ణాజిల్లా మచిలీపట్టణంలోను,గుంటూరు జిల్లా నిజాం పట్టణంలోను, ప్రకాశం జిల్లా కొత్త పట్టణంలోను, నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో మేజర్ ఫిషింగ్ హార్బరులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు.టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇదే సందర్భంలో నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలను ఆధునీకరించాలని, అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. పశువులకు సైతం అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చిన క్రమంలో అందుకు అనుగుణంగా విస్తృత ప్రయోజనం కల్పించాలని కోరారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.అందులో భాగంగానే ఆక్వా రంగాన్ని ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.అదే సందర్భంలో ఆక్వా రంగానికి అండగా నిలవాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీకావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు.ఆక్వా రంగంలో ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ పెరగడానికి వీలుగా నాణ్యమైన విత్తనం అందే విధంగాను చర్యలు ఉండాలన్నారు.ఆక్వా రంగానికి ప్రభుత్వం వ్యవసాయ రంగంతో పాటుగా పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**28-9-2023, గురువారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్లపక్షం**
చతుర్ధశి సా.6.49, పూర్వాభాద్ర రా.1.48, వ.ఉ.10.10-11.35, దు.ఉ.9.58-10.46, 2)మ.2.46-3.34, శుభసమయం - ఉ.5.10-5.45, రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్య ప్రసంగాలను సాగిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. అయినప్పటికీ సానుకూల ఫలితాలను సాధిస్తారు.

**మిథునం :** ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** కుటుంబ సమస్యలు వృత్తిమీద ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం :** చర్చలు ప్రయాణాలు ఫలిస్తాయి. ముఖ్యమైన ఒప్పందాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి.

**కన్య :** హక్కుల కోసం న్యాయ పోరాటాన్ని సాగిస్తారు. సనాతన సాంప్రదాయ విషయాల మీద ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** కోపతాపాలకు దూరంగా ఉండండి. విలువైన సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. సంతాన విద్యా అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** విదేశీ విద్యా, ఉద్యోగ వ్యవహారాలు సానుకూల పడతాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు అనుకూలం.

**మకరం :** ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. స్తంభించిన కార్యక్రమాలలో కదలిక ఏర్పడుతుంది.

**కుంభం :** కటుంబ విషయాలలో గోప్యత అవసరం. వాహనాలకు రిపేర్స్ తప్పక పోవచ్చు.

**మీనం :** పెద్దగా ఉపయోగం లేని ప్రయాణాలను చేస్తారు. వ్యవసాయ రంగంలోని వారికి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-09Pg3exHMNWJQER:Layout 1 1/1/02 6:20 AM Page 1



# 'ఇన్నర్'పై జగన్ సర్కార్ కట్టుకథలు

## వేయని రోడ్డులో రూ.2,400 కోట్లు లబ్ధి అనడం రాజకీయ కుట్ర

## పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని లేని రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని భావించిన నాటి సిఎం చంద్రబాబు, శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నీటి వసతి, రవాణా సౌకర్యం ఉండి, రాష్ట్రానికి మధ్యలోఉండే ప్రాంతాన్ని రాజధాని నిర్మాణానికి ఎంపిక చేశారని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఇన్నర్ రింగ్ రోడ్డుప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆమె పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..

అమరావతిని రాజధానిగా ప్రకటించి నపుడు ప్రతిపక్షనేతగాఉన్న జగన్‌రెడ్డి కూడా టిడిపి ప్రభుత్వ నిర్ణయాన్ని చప్పట్లతో స్వాగతించారని అన్నారు.. రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతి ప్రాంతంలో నిర్మించాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నేడు జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ ప్రభుత్వందుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేని దానిలో అవినీతి జరిగిందని చెప్పడటం పిచ్చివాగుడేనని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సిఎం నరపభుత్వం రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే ఇలాంటి పిచ్చి అంశాలను తెరపైకి తెస్తున్నాయని అన్నారు. అనురాధ వెల్లడించిన అంశాలు ఇలా ఉన్నాయి.

**ఇన్నర్ రింగ్‌రోడ్డు..ప్రాజెక్టు.. వాస్తవాలు:** రూపాయి అవినీతికి ఆస్కారం లేని ప్రాజెక్టు.. ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టుపై టిడిపి ప్రభుత్వంలో కేవలం చర్చమాత్రమే జరిగింద న్నారు. అదికూడ ఎక్కడా కార్యరూపం దాల్చలేద న్నారు.. రాజధాని అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలను అనుసంధానిస్తూ ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుపై చర్చించిందన్నారు.. దానిలో భాగంగా సింగపూర్‌కు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ సుర్బానా జూరాంగ్ వారు తయారుచేసిన మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి స్టంప్ కన్సల్టెంట్‌సంస్థ దీన్ని తయారు చేసిందన్నారు. స్టప్ తయారుచేసిన ఇన్నర్‌రింగ్ రోడ్డు ముసాయిదాలో మూడు ఆప్షన్‌లు ఇవ్వగా, ఎపి సిఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో 8.2.2017న (101-2017) తీర్మానంలో ఒక ఆప్షన్ ఎంచుకుని నిర్ణయంతీసుకున్నారని తెలిపారు. దీనిపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన తర్వాత 12.2.2018న (202-2018)సమావేశంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ముసాయిదాను ఆమోదించా రన్నారు. ఈ ముసాయిదాను 17.2.2018న ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించి గెజిట్ నోటిఫి కేషన్ ఇచ్చి 30రోజులలోపు ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించార న్నారు.. వచ్చిన 1185 అభ్యంతరాలు,సూచనలను ఒక ప్రత్యేక కమిటీద్వారా పరిశీలనచేయించి వాటికి అనుగుణంగా మార్పులుచేశారన్నారు.. 10 రోజులపాటు వీరితో చర్చలు కూడ జరిపారన్నారు. ఈవిధంగా తయారైన ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ తుది ప్రణాళికను ఎగ్జిక్యూటివ్ కమిటీ 10.9.2018న సిఫారసు చేయగా దాన్ని సిఆర్డీఏ అథారిటీ 19.9.2018న ఆమోదించిందన్నారు. ఈ తుది నమూనా ప్రకారం ఇన్నర్ రింగ్‌రోడ్ 75 మీటర్ల వెడల్పుతో 96.25 కిలోమీటర్ల మేరకు, అమరావతిలోని 27 రోడ్లను కలుపుతూ 87.19 కిలోమీటర్ల రోడ్డును ప్రతిపాదించారని తెలిపారు.. ఈ నిర్మాణంలో 41 గ్రామాల్లో 3521.7 ఎకరాల భూమి అవసరం అవుతుందని అమరావతిని కలిపి 27 రోడ్లకు గాను 109.88ఎకరాల భూమి అవ సరం అవుతుంది నిర్ధారించినట్టు తెలిపారు. ఈ 41 గ్రామాల్లో ఏయే సర్వే నెంబర్లనుంచిరోడ్డు వెళుతుందో సర్వేనెంబర్లతో సహా బహిరంగంగా ప్రకటిం చారన్నారు.. మే2023లో సమాచార హక్కు చట్టం కింద ఎపి సిఆర్డీఏఇచ్చిన సమాచారంప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఒక్క ఎకరాభూమి కూడ సేకరించలేద న్నారు.ఏ రకమైన బడ్జెట్‌ను కేటాయించలేదన్నారు. 2018 సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇవ్వటంతోనే ఆగిపోయిందన్నారు.

**కార్యరూపం దాల్చని ప్రాజెక్టుపై కట్టు కథలు..వాస్తవాలు:** వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 27.4.2022న ఎపి సిఐడికి ఈ రోడ్డును ప్రతిపాదించటంలో చంద్రబాబు, నారాయణ కుట్రచేసి హెరిటేజ్, రామకృష్ణా హౌసింగ్, లింగమనేని సంస్థలకు వేలకోట్ల రూపాయలు లబ్ది కలిగేవిధంగా అవకతవకలకు పాల్పడి అధికార దుర్వినియోగం చేశారని ఫిర్యాదుచేశారన్నారు.వెంటనే సిఐడి 6.5.2022లో రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు.. అంటే కేవలం వారం రోజుల్లో ఇంతపెద్ద వ్యవహారంపై ప్రాథమిక దర్యాప్తు ముగించటం, రామకృష్ణారెడ్డి ఆరోపణలను ధృవీకరించటం, సిఐడివిభాగం 16-2022 నెంబర్‌తో 9.5.2022న ఎఫ్ఐఆర్ నమోదు చేయటం అంతా ఆఘమేఘాలపై జరిగిపోయిందన్నారు. ఇది జరిగాక గత 16 నెలల్లో నారాయణ, లింగమనేని రమేష్, రామకృష్ణ సంస్థలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేయటానికి వారి ఆస్తులను జప్తుచేయటానికి సిఐడి చేయని ప్రయత్నమే లేదన్నారు..దీంతో ఎవరిపైన అయితే తప్పుడు ఆరోపణలు చేసి, విచారణ పేరుతో వేధించిందో వారందరూ కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని, దాంతో ఈ కథ అపుడే ముగిసిందన్నారు. దాన్ని మరలా బయటకు తీసి ఇపుడు చంద్రబాబు, లోకేష్‌ను అదే కేసులో విచారించటానికి సిద్ధమయ్యారని అన్నారు. కాగితాల్లో తప్ప కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్ వ్యవహారంలో పెద్దకుంభకోణం జరిగిందని, రూ.3400 కోట్లు అక్రమంగా లబ్ధిపొందాలని జగన్ రెడ్డి జేబు సంస్థ సిఐడి, ఎసిబి కోర్టులో మెమో దాఖలుచేసిందన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబుపై పెట్టిన కేసు అయినా, ఇన్నర్‌రింగ్‌రోడ్ వ్యవహారంలో లోకేష్ పేరు చేర్చడమైనా టిడిపిలో అలజడి రేపి, ప్రజలను గందరగోళ పరచాలన్న ప్రభుత్వ కుట్రల్లో భాగమే అన్నారు. నాలుగేళ్లుగా వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్రంలోవిధ్వంసాలు సృష్టిస్తూ, అవినీతి దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించిందన్నారు. ఈ ప్రభుత్వం పని అయిపోయందని వచ్చే ఎన్నికల్లో టిడిపినే విజయం సాధిస్తుందని, ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అనురాధ అన్నారు. దీంతోఏదో రకంగా తెలుగుదేశంను దెబ్బ తీయాలని, ఆ పార్టీ అధినేతను మానసికంగా దెబ్బ కొట్టాలన్న దురాలోచనలో భాగమే మొన్నటి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకేసు, నేడు ఇన్నర్ రింగ్‌రోడ్డ ప్రాజెక్టుపై చేస్తున్న దుష్ప్రచారం అన్నారు, ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందటూ ఏ14గా లోకేష్ పేరు చేర్చటం రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములను ఎవరైనా అన్యాక్రాంతం చేస్తుంటే, వారు చూస్తూ ఊరుకుంటారా? ఈ నీతిమాలిన ప్రభుత్వానికి ఆ మాత్రం ఇంగిత జ్ఞానం కూడ లేదంటూ అనురాధ ఎద్దేవాచేశారు.



అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

# నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు.అనంతరం మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వినూత్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు.ఈ నగరవనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కోవలోనే ఈరోజు మంగళగిరి ఏకోపార్కును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఏకో పార్కునందు రూపొందించిన ఎంట్రన్స్ ఆర్చ్, పిల్లలు ఆడుకునే స్థలం, వాకింగ్ ట్రాక్, విశ్రాంతిగది, సిట్టింగ్ బెంచీలు, ఓపెన్‌జిమ్, యోగా సెంటర్, పిల్లలకు అద్బుతం చర్ ప్లే జోన్,కొండపైకి నడిచి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన దారిని మంత్రి పెద్దిరెడ్డి పరిశీలించి చాలా అందంగా రూపుదిద్దడం జరిగిందని సంతో షాన్ని వ్యక్త పరిచారు.ఏకో పార్కులో మొక్కలు నాటి వాటికి నీరు అందించారు.

# మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** మిలాద్- ఉన్- నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్‌భవన్ నుంచి విడుదలైన ప్రకటనల్లో సర్వమానవ సౌభాతృత్వమే ఇస్లాం లక్ష్యమన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితం మానవాళిరి ప్రేమ, మానవత్వం.ధర్మాలను బోధిస్తుందన్నారు. మనం మన తోటి ప్రజలకు విశ్వాసం, నమ్మకం, శ్రద్ధ, కరుణతో సేవ చేసినప్పుడు ప్రవక్త లక్ష్యం నేరవేరుతుందన్నారు.ఈద్ మిలాద్- ఉన్- నబీ శుభదినమన్నారు.దయ,కరుణలతో పాటు పవిత్ర ప్రవక్త బోధనలను గుర్తు చేస్తుందన్నారు.మహమ్మద్ జన్మదినం అందరిలో శాంతి,సద్భావనలను కలిగిస్తుందన్నారు.

# ఎఎన్‌యుకు ప్రపంచ వర్సిటీల ర్యాంకు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఏఎన్‌యు మరొక ప్రపంచ స్థాయి ర్యాంకును సాధించింది. లండన్‌లోని టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024ని విడుదల చేసింది. ఇందులో ఏఎన్‌యు ప్రపంచవ్యాప్తంగా 1201-1500వ ర్యాంకును పొందిందన్నారు. తద్వారా వర్సిటీని భారతదేశంలోనే ఉత్తమయూనివర్సిటీగా పేర్కొంది. టైమ్స్ సంస్థ ర్యాంకులు ప్రకటించేందుకు ఇనిస్టిట్యూట్ టీచింగ్ విషయాల పరిశీలన, పరిశోధన, అనులేఖనాలు, అంతర్జాతీయ ఔట్‌లుక్, పరిశ్రమ ఆదాయం వంటి అంశాలను పరిశీలించి ఈ ర్యాంకులను ప్రకటిస్తారు. దేశంలోని 91 యూనివర్సిటీలలో 58వ ర్యాంకును, ప్రపంచ వ్యాప్తంగా 1904 వర్సిటీలలో టీచింగ్‌లో విభాగంలో వర్సిటీ 207వ ర్యాంకును పొందింది. ఈసందర్భంగా వీసీ ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తంలో ఈ ర్యాంకు వర్సిటీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ ర్యాంకు సాధనకు ఉద్యోగుల కృషి, పరిశ్రమలు, సమాజం, ప్రభుత్వం సహాయసహకారాలు మూలం అన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు మాట్లాడుతూ వర్సిటీ దినదినాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర బి.నాగకిషోర్‌ను వీసి రాజశేఖర్ అభినందించారు. వర్సిటీకి ప్రపంచ ర్యాంకు రావడం పట్ల వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు సంతోషం వ్యక్తం చేశారు.

# న్యాయవాదులపై పోస్టులు పెట్టిన 26 మందికి నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్‌లను విచారించిన జడ్జిలపై రాజకీయ పరంగా, ఉద్దేశపూర్వకంగానే దూషణపర్వం కొనసాగిందని ఎపి ప్రభుత్వం కోర్టుదృష్టికి తీసుకుని వెళ్లింది. హైకోర్టులో ఇవాళ క్రిమినల్ కంటెంప్ట్ పిటిషన్‌పై విచారణజరిగింది.పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో పలుఅంశాలను ప్రభుత్వఅటర్నీ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు వివరించారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత హైకోర్టు.దిగువన కోర్టు జడ్జిలపై అనేక అనుచిత వ్యాఖ్యానాలు,అభ్యంతర పోస్టింగ్‌లు వచ్చాయి. టిడిపి నేతలు, చంద్రబాబు సానుభూతి పరులు న్యాయ వ్యవస్థపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారు.న్యాయమూర్తులపై నిందలు,ఆరోపణలు, విమర్శలు చేసింది.ఈ వ్యహారంలో టిడిపి నేత బుద్దా వెంకన్న,గోరంట్లబుచ్చయ్యచౌదరి. ఎస్.రామకృష్ణ, కళ్యాణి సహా 26 మందికి నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఏపీ డీజీపిని ఆదేశించింది.వీరికి చెందిన గూగుల్, ఎక్స్,ఫెస్‌బుక్‌కు కుడా నోటీసులు ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసింది. ఎసిబికోర్టులో హాజరుపరిచింది. కోర్టులో 10గంటలవాదనల తరువాత చంద్రబాబుకు రిమాండ్ విధించింది.ఆపై హైకోర్టులో క్వాష్‌పిటిషన్ దాఖలు చేసారు. దానిని హైకోర్టు కొట్టేసింది.ఈ తీర్పులను ఇచ్చిన జడ్జీలను సామాజిక మాధ్యమాల వేదికగా రాయడాని, చూడటానికి వీలులేనిరీతిలో ట్రోల్ చేసారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై పాట విడుదల



చంద్రబాబు అరెస్టుపై రూపొందించిన పాటను విడుదల చేస్తున్న ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ రూపొందించిన పాటను బుధవారం రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విడుదల చేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఈపాటను ఇక్కడిఎన్టీఆర్ భవన్‌లో రిలీజ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వాస్తవాలు వివరించేలా ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, టిడి జనర్ధాన్, పంచుమర్తి అనురాధ, షరీఫ్, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు,ఉండి రామరాజు, ఉండల్లి శ్రీదేవి, బీద రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు. మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు.కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్పూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహిస్తాయని వ్యాఖ్యానించారు.

# గేరు మార్చినా ఉపయోగం లేదు

## అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం

## టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం 'ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో విధ్వంసం, విధ్వే షంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు. నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహిం చిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్ట్రానికి జగన్ రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పాలన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# కెఎల్ శాటిలైట్ ప్రయోగం సక్సెస్

## రాకెట్ ప్రయోగం దిశగా అడుగులు

## కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ



కెఎల్ శాట్ ఉపగ్రహ ప్రయోగాన్ని ప్రారంభిస్తున్న కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** అనుకున్నట్లుగానే కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యాపకులు,విద్యార్థులతో కలసి రూపొందించిన కెఎల్ శాట్-1 విజయవంతమైంది. దీంతో వర్సిటీ ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి.విశ్వవిద్యాలయ చైర్మన్ కోనేరు సత్యనారాయణ సతీసమేతంగా హాజరై స్వహస్తాలతో శాటిలైట్‌ను నింగిలోకి వదిలారు.సర్వత్రా ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ ఊపిరి పీలు ్చకున్నారు.ప్రత్యేకంగా చెన్నైలో తయారు చేయించిన బెలున్‌లో గ్యాస్‌ను నింపడంతో ఆ బెలూన్ కాస్తా తెలికై భూ గురుత్వాకర్షణను దాటుకొని నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్దంగా ఉన్న సమయంలో సరిగ్గా కిలోన్నర బరువున్న చిన్నతరహా ఉపగ్రహాన్ని ఆ బెలూన్‌కి అనుసంధానం చేసి నింగిలోకి పంపారు.

**అంతా అనుకున్నట్లుగానే...**

పరిశోధకులు ముందుగా చెప్పినట్లుగానే సుమారు గాలిలో గంటన్నపాటు ప్రయాణించిన కెఎల్ శాట్-1 భూమి గురుత్వాకర్షణను దాటుకొని సుమారు 35 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది.అక్కడ కొంతసేపు ఉన్న తర్వాత మండే సూర్యతాపానికి గ్యాస్‌తో నిండిఉన్న బెలూన్ ఒక్కసారిగా పగలిపోయింది.దాంతో వెంటనే భూ గురుత్వాకర్షణకు లోనై ఉపగ్రహం తిరిగి సమాంతరంగా భూమిని వేగంగా చేరుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అప్పటికే అనుసంధానింపబడి ఉన్న పారాచూట్ యాక్టివేట్ అయి ఉపగ్రహ వేగాన్ని నియంత్రిస్తుంది. నిదానంగా భూమిని చేరుకుంటున్న ఉపగ్రహం కెఎల్ యూనివర్సిటికి 80 కిలోమీటర్ల వృతంలో ఏదో ఒక ప్రాంతంలో పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు.ఈరోజు ఉదయం 10.30గంటలకు శాటిలైన్ పంపిన సిగ్నల్స్ ప్రకారం సత్తెనపల్లి సమీపంలో ట్రాక్ అవుతున్నట్లు రూపకర్త డాక్టర్ కె.శరత్‌కుమార్ వెల్లడించారు.

ఈ సందర్భంగా వర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ మాట్లా డుతూ తమ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్‌ను తాను లాంచ్ చేయడం చారిత్రాత్మకఘట్టమన్నారు. గన్నవరం, చైన్నై ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ అనుమ తితో ఈ ప్రయోగం చేసినట్లు పేర్కొన్నారు.తాము వాతావరణ పరిస్థితులపైన అధ్యాయనం చేయడానికి గత పది సంవత్సరాల క్రితమే సూపర్ కంప్యూటర్‌ను రూ.కోటి ఖర్చు చేసి కొనుగోలు చేశామన్నారు.ఇటీవల మరో రూ.4కోట్లు ఖర్చుచేసి ఆ సూపర్ కంప్యూటర్‌ను అప్‌డేట్ చేయించామన్నారు.వాతావరణ మార్పులపైన తమ వర్సిటీలోని పరిశోధన అధ్యాపక బృందం గత పది సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నారన్నారు.

అయితే ఈ శాటిలైట్ వలన తమ పరిశోధనలు మరింత ముందుకు వెళతాయన్నారు.రాష్ట్ర ప్రజలకు తమ పరిశోధకుల అధ్యాయనాల నివేదికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

రానున్నకాలంలో తాము రాకెట్ లాంచింగ్‌చేసే విధంగా అడుగులు వేస్తామన్నారు. ఆ దిశగా ప్రయత్నాలను తమ పరిశోధనా అధ్యాపకులు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దేశీయ శాటిలైట్లు అందిస్తున్న సమాచారం ప్రకారం ఒక గంట వరకు వాతావరణ పరిస్థితులపై నివేదికలు అందుతూ ఉంటాయని అయితే తాము రూపొందించిన శాటిలైట్ మాత్రం ప్రతి సెకనుకు వాతావరణ నివేదికను అందిస్తుందన్నారు. తమ శాటిలైట్ అందించే వాతారణ సమాచారం రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో కెఎల్ వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చైర్మన్ కోనేరు రాజాహారీన్,వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారధివర్మ,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు,విభాగాధిపతులు పాల్గొని శాటిలైట్ రూపొందించిన విద్యార్థులను, డాక్టర్ కె.శరత్‌కుమార్‌ను శ్రీకావ్య,ఇసీఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ లను అభినందించారు.

# సిఎం తన ఆస్తులను ధైర్యంగా ప్రకటించే దమ్ముఉందా?

## కన్పించని ఇన్నర్ రింగ్‌రోడ్‌కు, లోకేష్‌కు సంబంధం ఏంటి?

## 1.50లక్షల ఎకరాల చుక్కల భూములను కాజేసిన జగన్‌సర్కార్

## రానున్న ఎన్నికల్లో రైతులే చుక్కలు చూపిస్తారు

## మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి అధ్యక్షుడు జివి



**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నీతిపరులంటే జగన్‌రెడ్డికి ఏహ్యాభావమని, అందుకే చంద్రబాబు, లోకేష్‌లను తప్పుడు కేసులతో అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డువ్యవహారానికి లోకేష్‌కే ఏం సంబంధం అని ప్రశ్నించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా చేసిన లోకేష్‌కు రాజధానిలో వేయని ఇన్నర్‌రింగ్ రోడ్డుకు లింకు పెట్టం జగన్‌రెడ్డి భయానికి నిదర్శనమని అన్నారు. యువగళం పాదయాత్రతో జగన్‌రెడ్డి ప్యాంట్లు తడుపుకుంటున్నారని అన్నారు. లోకేష్‌పై తప్పుడు కేసులు పెట్టి ఆయన్నికూడ జైలుకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని జీవి దుయ్యబట్టారు. బుధవారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ జరగకుండా ఎక్కడా రోడ్డే వేయకుండా లోకేష్ ప్రమేయం ఉందని సిఐడి చెప్పటంముమ్మాటికీ జగన్‌రెడ్డి దుర్మార్గాల్లో భాగమే అన్నారు.

ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పటం నిజంగా బుద్ధిలేనితనమే అన్నారు. అమలుకు నోచుకోని ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ సిఐడి ఎఫ్ఐఆర్‌లో యువనేత పేరును చేర్చారంటే జగన్‌రెడ్డి ఎంతగా లోకేష్‌కు భయపడుతున్నారో తెలుస్తోందన్నారు. చంద్రబాబు ఆయన కుటుంబం పదేళ్ల నుంచి తమ ఆస్తుల వివరాలను ప్రకటిస్తుంటే. జగన్‌రెడ్డి ఒక్కసారికూడా ఎందుకు ప్రకటించలేదని జివి ప్రశ్నించారు. అలా ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు. రాజకీయాలు అడ్డుపెట్టుకుని ఎక్కడా ఏనాడూ చంద్రబాబు తప్పుచేసిందే లేదన్నారు. నీతినిజాయితీలకు మారుపేరుగా ఉన్నచంద్రబాబును ప్రజలు ఆదరిస్తున్నారనే అక్కసుతోనే అన్యాయంగా తప్పుడు కేసులతో మా నాయకుడిని జైలుకు పంపారన్నారు. జగన్‌రెడ్డి బతుకే బినామీ బతుకని, తన ఆస్తుల్ని కూడ తనవి కావనే చెప్పుకునే దుస్థితిలో ఆయన ఉన్నారని అన్నారు. 1.50 లక్షల ఎకరాల చుక్కల భూములు కాజేసిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు చుక్కలు చూపించటం ఖాయమని అన్నారు.

28-9Pg4 :Layout 1 1/1/02 6:21 AM Page 1



వార్త

ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం.

- సాధి

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. దేశంలో రాను రాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ అన్నింటికి మించి పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, ఇదీఅది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే. పాలల్లోనే కాదు పాల ద్వారా తయారయ్యే నెయ్యి, ఇతర తీపిపదార్థాలు, బట్టర్ లాంటివి కూడా కల్తీమయం అయిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో కేజీల కొద్దీ కల్తీనెయ్యి పట్టుబడింది. కొందరిని అరెస్టు చేశారు. వారు ఎంతోకాలంగా పాల ఉత్పత్తులను కల్తీ చేస్తూ అమ్ముకుంటున్న విషయం దర్యాప్తులో బయటపడింది. ఇక ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో పాలల్లో కల్తీ ప్రమాదకరస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీవేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడంలేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం చూసినా దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్షాకాలంలో కొంత ఉత్పత్తి పెరిగినా ఎండాకాలం వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నది. ఉత్పత్తికి, వినియోగానికి ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు పెద్దఎత్తున కల్తీకి పాల్పడుతున్నారు. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే పాలల్లో భారీ ఎత్తున కల్తీ బయటపడింది. ఇక గ్రామాల నుంచి నగరాలకు వచ్చే పాలఅమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. గతంలో కూడాభారీ ఎత్తున చిన్న సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటుకాక ఎనభై శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల్లో పాలఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఫలితంగా గ్రామాల నుంచికాకుండా పట్టణాల నుంచి నగరాల నుంచి గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేద ప్రజలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చిన్న, సన్నకారు రైతుల్లో అధికశాతం పాల ఉత్పత్తికి మంగళం పాడారనే చెప్పొచ్చు. మధ్యతరగతి, పెద్దరైతులు కూడా పాడిపరిశ్రమ పట్ల పెద్దగా శ్రద్ధచూపడం లేదు. గతంలో ఎన్నో భూములు విస్తారంగా ఖాళీగా ఉండేవి. అటు ప్రభుత్వ భూములు, ఇటు పెద్దల బీడుభూములు ఎన్నోపశువులు మేపుకోవడానికి ఉపయోగించుకునేవారు. భూముల డిమాండ్ పెరగడంతో ఎక్కడికక్కడ భూముల చుట్టూ పటిష్టమైన కంచెలు ఎవరికివారు వేసుకున్నారు. దీంతో పశువులు మేయడానికి భూములు లేకుండాపోయాయి. భూములు లేనివారు పశువులను పెంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. పెద్ద రైతులేమో ఆవైపు దృష్టిపెట్టడం లేదు. కూలీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతోగ్రామాల్లో పాడిపరిశ్రమ పతనం అంచునకు చేరిందని చెప్పొచ్చు. ఇక ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద పెద్ద డయిరీల్లో అధికశాతం నష్టాల ఊబిలో కూరుకుపోయి కొన్నిమూతపడినా, మరికొన్ని అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు అంతంతమాత్రంగానే ఉండడంతో అసలు పాడిపరిశ్రమ మనుగడ సాగించగలదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి పాడిపరిశ్రమను ప్రోత్సహించకపోతే రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన పాలు దొరకడం ప్రశ్నార్థకమే.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ ఆక్వినాస్

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌గా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు. బీచర్

## ప్రజావాక్కు

### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలికాలంలో పశుసంపద గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం 30లక్షలకుపైగా కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయం చేయడంవల్ల వచ్చే ఆదాయం పెట్టిన పెట్టుబడి ఖర్చులకే సరిపోతుండడం వల్ల ఇతర ఆదాయ మార్గాలను కర్షకులు ఎంచుకుంటున్నారు. అయితే పశుసంపద పెరుగుతున్న దానికి అనుగుణంగా మానవ వనరులు పెరగడం లేదు. వైద్యసిబ్బంది కొరత వల్ల రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో పశువైద్య శాలలు మూతపడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలువంటి వాటిని అందచేస్తోంది. గొర్రెలపంపిణీ తర్వాత వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. కానీ వీటి పెరుగుదలకు అనుగుణంగా పశువైద్యసిబ్బంది పోస్టులను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం పశువైద్య శాఖలో 255కిపైగా సిబ్బంది నియామకాలను చేపట్టాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికిఅందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు.

-ఆర్. ప్రకాశరావు, విశాఖపట్నం

### రైతు మెచ్చే పాలన కావాలి

రైతు అనేవాడు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతులేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పదికాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏదేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది. అలాకాకుండా రైతుల జీవితాలు ఒకవేళకష్టాల, నష్టాల ఊబిలో కూరుకుపోయి వారు తీవ్రదారిద్ర్యాన్ని అనుభవిస్తే మాత్రం అదిఏదేశానికైనా, ఏరాష్ట్రానికైనాఎనలేని అరిష్టమే.

- బి.మధు, నంద్యాలజిల్లా

### క్రీడాకారుల పట్ల వివక్ష తగదు

చైనాలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు జరగనున్న 19వ ఆసియా క్రీడలలో పాల్గొననున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు అతిథ్య చైనా ప్రభుత్వం అక్రిడిటేషన్లు, వీసాలు నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగంలోనివిగా చెప్పుకుంటున్న చైనా ఉద్దేశ్యపూర్వకంగానే అరుణాచల్‌ప్రదేశ్ క్రీడాకారులుఆసియా క్రీడలలో పాల్గొనకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది. ఇది అంతర్జాతీయ క్రీడా నియమాలకు విరుద్ధం. ఇరుదేశాల మధ్య భూభాగ సమస్యలను దౌత్యస్థాయిలో పరిష్కరించుకోవాలి. అంతేకానీ సమస్యను క్రీడలతో ముడిపెట్టడం సమంజసం కాదు. చైనా వైఖరిని క్రీడాభిమానులు ఖండిస్తున్నారు. ఆసియా ఒలింపిక్ మండలి చొరవ తీసుకొని భారత్‌కు చెందిన అరుణాచల్‌ప్రదేశ్‌క్రీడాకారులను ఆసియాక్రీడలలో పాల్గొనేలా చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యాలక్ష్మి పథకం అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్‌మెంట్, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ బాలికలకు ఉచితమైన కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు, హాస్టల్ వసతి, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి కేజీ టు పిజి విద్యా ఆధ్వర్యంలో నూతన సంక్షేమ పథకాన్ని విద్యా సంస్కరణలో భాగంగా ప్రవేశపెట్టాలి. దీంతో బాలికల విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటంలేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడం లేదు. ప్రభుత్వ నియమం ప్రకారంహోటల్ యజమానులు వారు అందించే ఉత్పత్తులు సేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్‌చేయాలి. అయినప్పటికీఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదల లేదు. చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలి

**విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదల కల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టిపెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.**

పి.సతీష్

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 18వ జి-20 సమావేశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందుకోసం రూ.900 కోట్లు బడ్జెట్‌గా అనుకున్నప్పటికీ దాదాపు రూ. నాలుగువేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ముగింపు ప్రసంగంలో భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెప్పిన ప్రధాని మోడీ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన విజన్‌పై చేస్తోన్న కృషికి జి-20 వేదికగా మారడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. జి-20 సమావేశాలకు విచ్చేసిన అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారని పత్రికలలో వార్తలు వచ్చాయి. మరోవైపు మనదేశ ప్రజలు నిరుద్యోగం, చాలీచాలని వేతనాలు, కుటుంబ బడ్జెట్‌ను ధ్వంసం చేస్తున్న ఆకాశాన్నంటే ధరల లాంటి సమస్యలతో సతమతమవుతున్నారనేది చేదు వాస్తవం. కుటుంబాల పొదుపు సగానికిసగం పడిపోయిందని ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తీసికట్టుగా మారిందనే విషయాన్ని తాజాగా ఆర్థిక గణాంకాలు చెప్తున్నాయి. మనదేశం బ్రిటన్‌ను దాటి ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెగ సంబరపడిపోతున్నారు. అయితే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మనదేశ ప్రజల తలసరి ఆదాయం సుమారు 2,500 డాలర్లు. అంటే తలసరి ఆదాయం విషయంలో మనకు, బ్రిటన్‌కు దాదాపు 20 రెట్లుతేడా! మనదేశ ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను మించిపోతే మనదేశ ప్రజలకు ఏం ఒరిగింది? ప్రపంచ దేశాల్లో తలసరి ఆదాయం విషయంలో మనదేశస్థానం 138. జి-20దేశాల్లో ఇండియా స్థానం18. ఆకలి సూచికలు, మానవాభివృద్ధి సూచికలు, స్వేచ్ఛ, ప్రజల జీవన ప్రమాణాలు ఇలా ఎందులో చూసినా జి-20 దేశాల్లో మన స్థానం తీసికట్టుగానే ఉంది. 1980లో ఇండియా, చైనా ఆర్థిక వ్యవస్థలు సమాన స్థాయిలో ఉంటే నేడు చైనా ఆర్థికవ్యవస్థ మన కంటే ఐదురెట్లు ఎక్కువ. చైనా ప్రస్తుతం ప్రపంచంలో 2వస్థానంలో ఉంది. ఎన్ని ప్రతికూలతలు ఎదుర్కొన్నా చైనా ఇప్పటికీ ప్రపంచానికే గ్రోత్ ఇంజిన్‌గా ఉంది. దీనికి ప్రధాన కారణం చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్ర గణనీయం. ఫార్చ్యూన్ 500 కంపెనీలలో చైనాప్రభుత్వరంగ సంస్థలు గణనీయమైన సంఖ్యలో ఉంటే, మనదేశానికి చెందిన ఎల్‌ఐసి, ఎస్‌బిఐ వంటి అతి కొద్ది ఆర్థికసంస్థలే స్థానం సంపాదించాయి. అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారి దేశ జిడిపిలలో నాలుగుశాతంపైగా నిధులు ఖర్చుపెడుతుంటే మనదేశం కేవలం 0.65శాతం నిధులు ఖర్చుపెడుతోంది. పేటెంట్స్ కోసం దరఖాస్తులు చేసే విషయంలో ప్రపంచంలో చైనా మొదటిస్థానంలో ఉంటే అమెరికా, జపాన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విషయంలో మన పరిస్థితి వర్ణనాతీతం. ప్రపంచ ఆకలిసూచిలో మనదేశ స్థానం నానాటికీ దిగజారిపోతుంది. 121 దేశాల జాబితాతో వెలువడిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది. ఒకపక్కన మల్టీ డైమన్షనల్ పావర్టీ సూచికలు తగ్గాయని దాదాపు 13.5 కోట్ల మంది గత ఐదేళ్ల కాలంలో దారిద్ర్యరేఖపైకి ఎగబాకారని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మరొకపక్క దాదాపు 80కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు, సంక్షేమ పథకాల రూపంలో ఇస్తున్నామని, దీంతో పేద ప్రజలకు పెద్ద లబ్ధి చేకూరుతోందని పత్రికలలో, టీవీ ప్రకటనలలో ప్రచార హోరు గుప్పిస్తున్నారు. 80కోట్లమంది ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల తిండిగింజల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే వారు ఎలా పేదరికం నుంచి బయటపడినట్లు? ప్రభుత్వలెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతంపైబడి కోట్ల పేదలు ఉండడం గమనార్హం. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం సగానికిపైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారికి సరైన పోషకాహారం లేకపోవడంవల్లే ఇలా జరుగుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థలో పది కోట్ల మంది ప్రజలకు భాగస్వామ్యం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14



శాతం మందికి సంవత్సర కాలంలో సగటు పని దినాల్లో పనిచేసే అవకాశం లేకుండాపోయింది. ప్రఖ్యాత లేగాటమ్ ప్రొస్పెర్టీ సూచికల ఆధారంగా 167 దేశాల్లో మనదేశం 103వ స్థానంలో ఉంది. ఆరోగ్య కల్పన విషయంలో 112వ స్థానంలో, విద్యలో 106వ స్థానంలో, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో 112వస్థానంలో ఉంది. 2014లో మనదేశం రూ.58.6 లక్షల కోట్ల అప్పును కలిగి ఉంటే 2023 నాటికి అది రూ. 155.6లక్షల కోట్లు దాటింది. 2014 నాటికి సగటు ప్రతీ భారతీయునిపై రూ. 43,124 అప్పు ఉంటే అది రూ. 1,09,373 అయింది. అప్పుల్లో మునిగిపోతోన్న ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా ముందుకు ఎలాపోతున్నట్లు? నిరుద్యోగ సమస్య నేడు చాలా జటిలంగా మారింది. యువకుల్లో నిరుద్యోగిత తారాస్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టీసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మనదేశంలో అది గరిష్టంగా 54 శాతం మాత్రమే. ప్రభుత్వరంగ సంస్థల డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అధికారిక గణాంకాల ప్రకారం2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో రెండు లక్షల డెబ్బై వేల పర్మినెంట్ ఉద్యోగులు తగ్గిపోయారు. ఈ సంస్థలు గత తొమ్మిదేళ్లలో రూ.2.49 లక్షల కోట్లరూపాయల లాభం ఆర్జించాయి. అదే కాలంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షల్లో పెరిగారు. సంస్థలు లాభసాటిగా ఉన్నా నియామకాలు జరగడం లేదన్నది సుస్పష్టం. భారతదేశంలో ఆదాయాల వ్యత్యాసం మును ఎన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై ప్రతిపక్షాలతోపాటు పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని చేసిన సూచనలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని సూచనలు ఇస్తూనే ఉన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా పెరుగుతోంది. వీరి సంపదలోని ఈ అనూహ్య పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను, దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్‌శక్తులకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టుల్లో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం, స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని, ప్రభుత్వం అలాకాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? కేంద్ర ప్రభుత్వానికి 2014 నుండి ఇప్పటిదాకా పెట్రోల్, డీజిల్ అమ్మకంపై వచ్చిన ఆదాయం రూ.26లక్షల కోట్ల రూపాయల పైమాటే. మనదేశంలో సగటున 26 కోట్ల కుటుంబాలున్నాయని అంచనా. అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరల రూపేణా ప్రతికుటుంబంపై పడిన అదనపు భారం లక్ష రూపాయలు పైమాటే. కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నపరోక్ష పన్నుఆదాయంతో ధరలనియంత్రణచేపట్టలేదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరొకపక్క బడాబాబులు బ్యాంకులకు బకాయిపడ్డ లక్షల కోట్లు పారుబకాయిలను మాఫీ చేస్తున్నారు. గత 9ఏళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దల 14.56 లక్షల కోట్ల పారు బకాయిలను మాఫీచేసికేవలం 15శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షలకోట్లు మనదేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ. 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బతీస్తాయో 80,90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థికవ్యవస్థల పతనం చూస్తే తెలిసిపోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. దేశీయ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి దేశీయ పొదుపు కీలకం అని సౌత్ కమిషన్ ఏనాడో స్పష్టంగా చెప్పింది. అయినా మన పాలకుల తీరు మారట్లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యను ఆరోగ్యాన్ని కల్పించడం, పోషకాహార కల్పన, యువతకి నైపుణ్యాల మెరుగుదలకల్పన వంటివి ప్రభుత్వ తక్షణ ప్రాధమ్యాలు. దేశ పాలకులు వాటిపై దృష్టి పెడితేనే దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది. వ్యవస్థను గాడిలో పెట్టె నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల జీవితాలు ఇంకా దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

బుగ్గన మధుసూదనరెడ్డి

మన కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్భయ, దిశ చట్టాలు తీసుకువచ్చినా మహిళలపై అత్యాచారాల పరంపర మాత్రం దేశంలో నిత్యకృత్యంగా మారడం అత్యంత దురదృష్టకరం. ప్రతిరోజు ఏ పేపర్, ఏన్యూస్ ఛానల్ చూసినా దేశంలోని ఏదోఒక రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై అఘాయిత్యాలు జరిగిన దుర్వార్తలే మన కంట కనపడుతూ ఉంటాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ఉత్తరాది రాష్ట్రాలలో అయితే మహిళలపై అత్యాచారాలు శృతిమించిపోతున్నాయి. అక్కడి రాష్ట్రాలలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి సైతం కూడా శక్తికి మించిన భారంగా పరిణమించి లా అండ్ ఆర్డర్ అనేది కూడా ఒక్కొక్కసారి అక్కడ అదుపు తప్పుతుండటం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో దూసుకుపోతున్నప్పటికీ వారి మాన ప్రాణాలకు మాత్రం మనదేశంలో రక్షణ కరవు అవుతుండడం గగన కుసుమంగా పరిణమిస్తుండడం మనదేశంలో ఏర్పడినఅత్యంత ప్రమాదకర పరిస్థితికి అద్దంపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణాలను ఒక్కసారి మనం మననం చేసుకోవాల్సివస్తే నిందితులకు, రేపిస్ట్‌లకు సత్వరమే కఠిన శిక్షలు అమలు చేయకపోవడం, చట్టంలోని లొసుగులను వారికి అనుకూలంగా మలుచుకుంటుండడం కూడా ఇలా విచ్చలవిడిగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, అఘాయిత్యాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడానికి సాక్షిభూతంగా నిలుస్తున్నాయి. మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించి దాదాపు 76 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా మహిళలు పట్టపగలు కూడా ఒంటరిగా బయటకు వెళ్లలేని దౌర్భాగ్యస్థితి మనదేశంలో రాజ్యమేలుతున్నది అనే మాట ఎవరు కాదనలేని పచ్చియదార్థం. అహింసావాది, మన జాతిపిత మహాత్మాగాంధీ సెలవిచ్చినట్లు అర్ధరాత్రి నడిరోడ్డున మహిళలు ఎలాంటి భయం, భీతిలేకుండా స్వేచ్ఛగా సంచరించినప్పుడే మన భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు. కానీ మనదేశంలో అర్ధరాత్రి మాట దేవుడెరుగు కనీసం ఏదైనా పని నిమిత్తం ముఖ్యంగా నగరాలలోని మహిళలు పట్టపగలు సైతం బయటకు వెళ్లలేని సందిగ్ధావస్థలో నేటి మహిళలు కొట్టుమిట్టాడుతున్నారు. అనే విషయం అక్షర సత్యం. ఏదిఏమైనా మన మహిళాలోకానికి అత్యంత పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే ఏ పాలకులు అయినా, పోలీసు న్యాయవ్యవస్థ అయినా తమ కర్తవ్యాన్ని, బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించినట్లు లెక్క. కానీ మహిళల రక్షణ విషయంలో మనదేశంలో అలాంటి ఆరోగ్యకరమైన పరిస్థితి కనుచూపుమేరలో కూడా కానరావడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఎప్పుడైతే మనదేశంలో మహిళలపై నిత్యం ఏదో ఒక ప్రదేశంలో జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, వేధింపులు కొంతలో కొంతైన తగ్గుముఖంపడతాయో అప్పుడే మనదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయినట్లు లెక్క. కనీసం రాబోయే కాలంలోనైనా మనదేశంలోని మహిళలు ఎలాంటి ఇబ్బందులు వేధింపులు, హింసలకు గురికాకుండా తమ మానాన తాము స్వేచ్ఛగా జీవించే వాతావరణాన్ని కల్పించేలా మన పాలకులు, న్యాయ, పోలీసు వ్యవస్థ చాలా తీవ్రస్థాయిలో కృషిసల్పాలని మనమంతా మనసా, వాచా, కర్మణా హృదయపూర్వకంగా కోరుకుందాం. ●



# రిజర్వేషన్‌ల అమలులో జాప్యమెందుకు?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశంలో మొదటిసారి బ్రిటిష్‌కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకుని ఉంటుంది. కానీ ఆ తరువాత ఏ ప్రభుత్వమూ కులాలవారీగా జనాభాను లెక్కపెట్టలేదు. దేశంలోనిమెజార్టీ వర్గాలైన ఒబిసిప్రజలు కులగణన చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. ఒబిసిల జనగణన విషయంలో మాత్రం నవభారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శపూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణకు ద్రోహం చేసింది. 2014లో బిసివర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బిజెపి గతంలో హామీనిచ్చి గద్దెనెక్కి కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఎన్నికల ముందు 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బిసి జనగణన సైతం చేపడతామని మొండి చెయ్యి చూపించారు. దీనివల్ల వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలిసి ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దామాషా ప్రకారం దక్కాల్సినవాటా విషయంలో తమకు రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తేలితేనే సాధ్యమవుతుందని నేడు దేశవ్యాప్తంగా బిసి వర్గాలు డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి. నరేంద్రమోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తు చేస్తున్నారు. బిసిలు తమ జనాభాలో సగం వంతు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. 92 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఒబిసిలకు ఆర్థిక, సామాజిక ఫలితాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ, ఎస్టీ లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చిచెప్పింది. 1990లో విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వ మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు బిసి వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుని బిసి రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బిసిల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బిసి వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడప్రభుత్వం 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బిసిల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రకటించింది. ఆనాడు అధికారంలోఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలకు అనుగుణంగా మా ప్రభుత్వం బిసిజనగణన చేపట్టబోదు అంటూ నిర్మొహమాటంగా తోసిపుచ్చింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బిసి జనగణన అటకెక్కింది. 2011లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనకు ప్రయత్నం జరిగినప్పటికీ కారణాలేమిటో కానీ ఆ గణన సరిగా జరగలేదని వివరాలను దాచిపెట్టింది. పైగా తప్పుల తడకగా ఉన్నదని ప్రభుత్వమే అంగీకరించడం వెనుక బిసిలుఅంటే అగ్రవర్ణాలకు ఎంతటి వ్యతిరేకతఉన్నదో అర్థంచేసుకోవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒబిసి డేటా బయటకు రాకుండా నాటి నుంచి నేటివరకు పాలకులు జాగ్రత్తపడ్డారు. 2021లో జనాభా లెక్కలు కొవిడ్ కారణంగా ఆగిపోయాయని చెప్పే కేంద్ర ప్రభుత్వం కొవిడ్ తగ్గినా జనాభా లెక్కలు మాత్రం మొదలు పెట్టలేదు. ఒబిసిల గణాంకాలు తేలితే ఆర్థిక, సామాజిక, రాజకీయంగా రిజర్వేషన్లు పొందుతారని కుట్రతో జనగణన చేయడం లేదనే విమర్శ ఉంది. ఈ దేశంలో పులులకు, సింహాలకు సైతం లెక్కలు ఉంటాయి. మా బిసివర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి? అంటూ ఒబిసి సమాజం ప్రశ్నిస్తున్నది. ఓట్లు మావి సీట్లు మీకా? అంటూ మెజార్టీ ప్రజల మనోగతాన్ని తెలియచేస్తున్నారు. ఎన్నికల కాలం వచ్చేసరికి నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బిసి జనగణనకి మద్దతుగా డంబాచారం చేస్తున్నాయి. తెలంగాణ, ఎపి, బీహార్, ఒడిశా, రాష్ట్రాల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించాయి. అధికారంలో లేనప్పుడు బిజెపి సైతం స్వయంగా బిసి జనగణనకు మద్దతునిచ్చి, ఒబిసిగా చెప్పుకునే నరేంద్రమోడీ ప్రధానిగా ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీవర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. 1953లో ఏర్పర్చిన కాకా కాలేల్కర్ కమిషన్‌ఇచ్చిన రిపోర్టు ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచుకోవడమనేది స్పష్టంగా చెప్పడం జరిగింది. దాని ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 50శాతం పైగా అమలుచేస్తుంది. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బిసి వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్స్ఇచ్చి పుండుమీద కారం చల్లినట్లు చేసింది. ఈ పరిణామాలతో మరింత ఆగ్రహించిన బడుగులు జనాభాలో మేమెంతో మాకంతా శాతం వాటా ప్రభుత్వపథకాలలో నిగ్గుతేల్చాలని నిలదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతర్వాత ఒబిసిల జనగణన చేయాలని, అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి లేఖరాశారు. అధికారికంగా మాత్రం స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలే వేస్తున్నారు తప్ప ఒబిసిలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. బిసి జనాభా ఇంతా అని తేలితే దానికితగ్గట్టు చట్టసభల్లో ప్రాతినిధ్యంకోసం రాజకీయ రిజర్వేషన్ డిమాండ్ వస్తుంది కాబట్టి, దాన్ని నివారించడానికి ఈ జనగణన చేపట్టడం లేదు. ఏ ప్రాతిపదిక కింద ఒసిలకు పదిశాతం రిజర్వేషన్ ఇచ్చారు? నిజంగానే శాస్త్రీయంగా ఏదైనాకమిషన్ నివేదిక ఉందా? 1993లోనే సుప్రీం కోర్టు జనాభా దామాషా ప్రకారం చూపగలిగితే పెంచుకోవచ్చని స్పష్టం చేసింది. చిత్తశుద్ధిఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో సవరించేవాళ్లు. కాంగ్రెస్, బిజెపిలు అధికారంలో ఉండి ఒబిసిల రిజర్వేషన్లకు మొదటి నుండి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ●

28-09Pg5:Layout 1 1/1/02 6:23 AM Page 1



# జడ్జిల నియామకాల్లో ఇంత జాప్యమా?

## కేంద్రంపై సుప్రీంకోర్టు అసహనం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. గతేడాది నవంబర్ నుంచి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులు 70 వరకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిని ఇన్నాళ్లు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని కేంద్రాన్ని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఈ సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ కార్యాలయం చొరవ తీసుకోవాలని పేర్కొంది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటమరణి ఏడు రోజులు సమయం అడిగారు. దీనిపై జస్టిస్ సంజయ్ కిషన్ స్పందిస్తూ నేను ఎన్నో చెప్పాలనుకున్నాను. కానీ నన్ను నేను నియంత్రించుకుంటున్నాను. సమస్య పరిష్కారానికి అటార్నీ జనరల్ ఏడు రోజులు మాత్రమే సమయం అడిగారు. నేను ఇప్పటికి మౌనంగా ఉంటున్నారు. వచ్చేసారి ఇక ఊరుకోను. అటార్నీ జనరల్ కార్యాలయమే కేంద్రం దగ్గరున్న పెండింగ్ సిఫార్సుల సమస్యను పరిష్కరించాలి. ఎందుకంటే న్యాయమూర్తుల కొరత అన్నది అతి పెద్ద సమస్య' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుండబద్ధలు పెట్టారు. జడ్జీల నియామకం జాప్యం అవుతున్న కొద్దీ చాలా మంది లాయర్లు తమ దరఖాస్తుల్ని వెనక్కి తీసుకుంటున్నారని, అత్యంత ప్రతిభ కలిగిన లాయర్లు న్యాయమూర్తుల పదవుల్లోకి రాకుండా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కిందటి వారం వరకు 80 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 10 మంది నియామకం జరిగింది. ఇప్పుడు పెండింగ్‌లో 70ఉన్నాయి. వాటిలో 26 న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించినవి. ఒక సమస్యాత్మక హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి నియామకం కూడా ఇంకా పెండింగ్‌లో ఉంది' అని జస్టిస్ కౌల్ వివరించారు. న్యాయమూర్తుల నియామకం అంశంలో కేంద్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

# నెల్సన్ మండేలా మనవరాలు కేన్సర్‌తో మృతి



**దక్షిణాఫ్రికా, సెప్టెంబరు 27:** జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మనవరాలు జొలేకా మండేలా(43) చనిపోయారు. రచయిత, ఉద్యమకారిణి అయిన జొలేకా రొమ్ము క్యాన్సర్‌తో పోరాడుతూ కన్ను మూశారు. క్యాన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న జొలేకా మండేలా ఆసుపత్రిలో చేరారు. ఊరిపితిత్తులతో పాటు ఆమె శరీరంలోని ప్రధాన భాగాలకు కేన్సర్ కణాలు వ్యాపించాయి. దీం తో సోమవారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఇన్ని రోజు లు ఆమెను జాగ్రత్తగా చూసుకున్న వైద్య బృందానికి ధన్య వాదాలు అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు వెలువడింది. 1980 లో జన్మించిన జొలేకా మండేలా తన చివరి శ్వాసవరకు రచయితగా, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తగా, న్యాయం కోసం ప్రజాగళం వినిపించిన ఉద్యమకారిణిగా పనిచేశారు. జొలేకామండేలాకునలుగురుపిల్లలున్నారు. తనకు కేన్సర్ సోకడంతో దానికి సంబంధించిన చికిత్స, తన చిన్నతనంలో లైంగిక వేధింపులు, డ్రగ్స్‌కు అలవాటు తదితర అంశాలపైఇటీవలే డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. జొలేకామండేలా మృతిపట్ల నెల్సన్ మండేలా ఫౌండేషన్ సంతాపం తెలిపింది. 32 యేళ్ల వయసులో తొలిసారి ఆమెకు కేన్సర్‌సోకడంతో చికిత్స చేయించుకున్నారు. అనంతరం 2016లో మళ్లీ కేన్సర్ తిరగబెట్టడంతో ఆమె మృతి చెందారు.



# పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం

## ఇరాక్‌లో 100 మందికిపైగా సజీవదహనం

**మొసూల్, సెప్టెంబరు 27:** ఇరాక్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగా ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకొని 100మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇరాక్‌లోని నినెవెహ్ ప్రావిన్స్‌లో మంగళవారంరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక కథనాల ప్రకారం, హమ్‌దానియా ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి పెళ్లి వేడుక జరుగుతుండగా ఉన్నట్టుండి మంటలుచెలరేగాయి. చూస్తుండగానే అవి హాల్ అంతా వ్యాపించాయి. దీంతో ఆ వేడుకలో పాల్గొన్న అతిథులు, కుటుంబసభ్యులు అందులో చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో 114 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నినెవెహ్ ప్రావిన్స్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 150 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టతరాలేదు. అయితే పెళ్లి వేడుకలో పేల్చిన బాణసంచా కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. వేడుక జరుగుతున్న సమయంలో కొందరు టపాసులను పేల్చారు. ఈ క్రమంలోనే షాండ్లియర్‌కు మంటలు అంటుకున్న క్షణాల్లో వ్యాపించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఘటన సమయంలో వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేస్తున్నారు. ప్రమాదంలో వారు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

# మణిపూర్ వెళ్లేందుకు మోడీకి ఒక్కరోజు కూడా వీలు కాలేదా?: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మణిపూర్ పర్యటించేందుకు ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో కల్లోలిత పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఒక్క రోజు సమయం కూడా ఎందుకు దొరకడం లేదో అర్థం కావడం లేదు. అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయనకు మణిపూర్‌ను సందర్శించే సమయం లేకపోవడం ఎంతో బాధాకరం. దేశంలో ఏం జరుగుతున్నా మోడీకి పట్టింపులేదు. మణిపూర్ రాష్ట్రాన్ని విడిచిపెట్టారు. ప్రధానమంత్రి అధికారంలోకి రావాలని మాత్రమే ఆరాటపడుతున్నారు' అని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా మోడీపై విమర్శలు గుప్పించారు.' 147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. కానీ ప్రధానికి మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడానికి సమయం లేదు. మణిపూర్ హింసలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్న భయానక ఫోటోలు మరోసారి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ గొడవలో మహిళలు, పిల్లలను హింసించడం ఆయుధంగా మారిందని ఇప్పుడు స్పష్టమవుతోంది. అందమైన మణిపూర్ రణరంగంగా మారడానికి కారణం బిజెపి. ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను తొల గిస్తేనే అక్కడి హింసాకాండను ఆపేందుకు మొదటి అడుగువేసినట్లు అవుతుంది'అని ఖర్గే పేర్కొన్నారు. జాతుల మధ్యవైరంతో అట్టుడికి పోయిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు, సాయుధ మూకల చేతిలో హతకు గురైన విషయం విదితమే. వారి మృతదేహాల ఫోటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# నా పేరిట సొంత ఇల్లు లేదు..

## లక్షలాది ఆడబిడ్డలను సొంతింటి యజమానులను చేసిన కేంద్రప్రభుత్వం: ప్రధాని మోడీ



**బొడేలీ, సెప్టెంబరు 27:** తన పేరిట ఓ ఇల్లు లేదని, అయితే దేశంలోని లక్షలాది ఆడబిడ్డలను కేంద్రంలోని తమ ప్రభుత్వం సొంత ఇంటియజమానులుగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీబుధవారం అన్నారు. గుజరాత్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ వచ్చిన సందర్భంగా చొటేదేపూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత మాట్లాడారు. దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో రూ.4.500కోట్ల వ్యయమైన విద్యా రంగప్రాజెక్టులను ప్రధానిమోడీ ఈ జిల్లాలోని బొడేలీ పట్టణం లో ప్రారంభించారు. అయితే ఈ పట్టణంలో ఎక్కువగా గిరి జనుల ఆధిపత్యమే కొనసాగుతుంది. తాను ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా కొనసాగిన కాలంలో మీతో ఎక్కువ సమయం గడిపే అవకాశంవచ్చిందని, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, అంశాల గురించి తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం తానుఎంతో సంతృప్తిగా ఉన్నానని, కేంద్రంలోని తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకోసం నాలుగుకోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. పేదలకోసం, వారి గూడు కోసం గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. తాము వారు ఆత్మగౌరవంతో బతికేందుకు పేదల కోసం ఇళ్లు నిర్మించామని ప్రధాని మోడీ అన్నారు. అయితే దేశంలోని పేదలప్రజల అవసరాల మేరకు మధ్యవర్తుల ప్రమేయంలేకుండా తమ ప్రభుత్వం ఆవాసాలను నిర్మిస్తున్నదని అన్నారు.ఆక్రమంలోనే లక్షలాది ఇళ్లను నిర్మించి మహిళల పేరిట రిజిస్టర్ చేయించామన్నారు. అయితే తనకంటూ తన పేరిట ఇల్లు లేనప్పటికీ, తమ ప్రభుత్వం దేశంలోని ఆడబిడ్డలను సొంత ఇంటి యజమానులను చేయగలిందని, ఈ విషయంలో తాను చాలా సంతృప్తిలో ఉన్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇదిలా ఉండగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిభాగానికి చెందిన విద్య సమీక్ష కేంద్ర పేరిట ఏర్పాటయిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌పట్ల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చాలా ఆకర్షితుడయ్యారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి విద్య సమీక్ష కేంద్రాలను దేశవ్యాప్తంగా నెలకొల్పాలని తనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కోరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఏర్పాటైన విద్య సమీక్ష కేంద్రాన్ని ఇటీవల ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా సందర్శించారు. అయితే కార్యక్రమం తర్వాత దేశంలోని అన్నిజిల్లాల్లోనూ ఇటువంటి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ ప్రాజెక్టుకు తమ వంతు సహకరించేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగాఉందని అన్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.మూడుదశాబ్దాల నుంచి సందిగ్ధంలో ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎట్టకేలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రధానిమోడీ అన్నారు. ఈ సందర్భంగా పేర్లేవీ ప్రస్తావించకుండానే విపక్షాలపైధ్వజమెత్తారు. రిజర్వేషన్లపై కూడా వారు రాజకీయాలు చేస్తున్నారన్నారు.తానుగుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవరకు గిరిజన ప్రాంతాల్లో ఓ సైన్సు పాఠశాల లేదని, ఇటువంటి స్థితిలో, సైన్సు స్కూళ్లు లేని స్థితిలో మీరు ప్రతిష్టాత్మకమైన మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందడం ఎలా సాధ్యమవుతుందని ప్రధాని అన్నారు.

# పన్నూపై నిషేధం విధించండి

## కెనడా హిందూ గ్రూపుల విజ్ఞప్తి



**ఒట్టావా, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్‌ఎఫ్‌సి) ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపిం చింది. హెచ్‌ఎఫ్‌సికి చెందిన లీగల్ కౌన్సిల్ పీటల్ థ్రోనింగ్ మంగళవారం దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎఫ్‌సి ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు.' గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు. ఈ క్రమంలో అతడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ,అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది.అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి.అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలి' అని హెచ్‌ఎఫ్‌సి తరపు పీటర్ కోరారు. సిఖ్స్‌ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురు పత్వంత్ సింగ్‌పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్‌లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదంరగులుతున్నవేళ, సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్నూ తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు.కెనడా విడచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు.

### ఇ-మెయిల్ చూడని వైనం..

# 'బెయిల్' వచ్చినా 3యేళ్లు జైల్లోనే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఓ కేసులో శిక్ష అనుభవిస్తోన్న వ్యక్తి, బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం అతడికి శాపంగా మారింది. న్యాయస్థానం బెయిల్ ఇచ్చినప్పటికీ, అందుకు సంబంధించి ఇ-మెయిల్‌లో వచ్చిన ఆర్డరు కాపీని అధికారులు తెరవకపోవడంతో అతడు మూడేళ్లపాటు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. దీని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిందితుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉదంతం గుజరాత్‌లో వెలుగు చూసింది. గుజరాత్‌కు చెందిన చందన్‌జీ ఠాకూర్ (27) ఓ హత్య కేసులో దోషి. దీంతో అతడు జీవితఖైదు అనుభవిస్తున్నాడు. అయితే సెప్టెంబరు 29, 2020న అతడి శిక్షను గుజరాత్ హైకోర్టు నిలిపివేసింది. ఇందుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రీ జైలు అధికారులకు ఆర్డరు కాపీని ఇ-మెయిల్‌లో పంపించింది. కానీ జైలు అధికారులు మాత్రం మెయిల్‌లో ఉన్న అటాచ్‌మెంట్‌ను తెరిచి చూడలేదు. దాంతో ఇప్పటివరకు జైల్లోనే ఉండాల్సి వచ్చింది. తాజాగా అతడు బెయిల్ కోసం మళ్లీ హైకోర్టును ఆశ్రయించడంతో అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ అంశాన్ని గుజరాత్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది.' బెయిల్ ఆర్డరు కాపీలు కోర్టు రిజిస్ట్రీ నుంచి జైలు అధికారులకు చేరినప్పటికీ అందులోని అటాచ్‌మెంట్‌ను మాత్రం ఓపెన్ చేయలేకపోయారు.అంతేకాకుండా ఆ ఇ-మెయిల్‌ను జిల్లా సెషన్స్ కోర్టుకు పంపినప్పటికీ, అక్కడకూడా సరైన పర్యవేక్షణ కనిపించలేదు. దరఖాస్తుదారుడికి బెయిల్ వచ్చినప్పటికీ ఆ స్వేచ్ఛను అతడు ఆస్వాదిం చలేక పోయాడు' అని హైకోర్టుధర్మాసనం పేర్కొంది.బాధితుడి దీనస్థితిని పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం,అధికారులు నిర్లక్ష్యం వహించినందుకుగాను అతడికి రూ.లక్ష పరిహారాన్ని అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా కొవిడ్ సమయంలో ఇలా మెయిల్‌లో ఇచ్చిన ఆదేశాలన్నీ అమలయ్యాయా? లేదా అనే విషయాన్ని తెలియచేయాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సూచించింది.

# రోడ్డుపై అత్యాచార బాధితురాలు, సాయం కోరినా కనికరించని వైనం



**భోపాల్, సెప్టెంబరు 27:** సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇంటా, బయటా నిత్యం ఏదో ఒకచోట వేధింపులు ఎదరవుతూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఎవరిని వదిలిపెట్టడం లేదు. దాడులు, వేధింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలతో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై నేరాలు తగ్గడం లేదు. దుర్మార్గుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడంలేదు. తాజాగా మధ్యప్రదేశ్‌లో సభ్యసమాజం తలదించుకునే ఘటన ఒకటి వెలుగు చూసింది. మైనర్ (12) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. అత్యాచార బాధితురాలు ఒంటిపై గాయాలతో, ప్రతి ఇంటికి వెళ్తూ సాయం కోసం అర్ధించే దృశ్యాలు సోషల్ మీడియాలో కలవరం రేపుతున్నాయి. అర్ధనగ్నంగా, రక్తస్రావంతో బాలిక బాధపడుతూ కనిపిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దారుణ ఘటన ఉజ్జయిని సమీపంలోని బాద్‌నగర్ రహదారిపై చోటుచేసుకుంది. ఈ దిగ్భ్రాంతికర దృశ్యాలు రోడ్డుపై ఉన్న సిసికెమెరాల్లో రికార్డయ్యాయి. షాక్‌కు గురిచేస్తోన్న ఈ వీడియో 12 ఏళ్ల వయసున్న ఓ బాలిక ఇంటిపై ఓ క్లాత్‌తో వీధుల్లో తిరుగుతూ కనిపిస్తుంది. రోడ్డు మీద ప్రజలు ఆమెను చూస్తూ ఉన్నారే తప్ప సాయం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం మరింత సిగ్గుచేటు. సహాయం కోసం ఓ వ్యక్తిని సంప్రదించగా అతను బాలికను వెళ్లిపోమ్మంటూ నెట్టేయడం వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. చివరికి బాధితురాలు ఓ ఆశ్రమానికి చేరుకుంది. అక్కడ ఓ పూజారి ఆమెను చూశారు. ఆమెపై టవల్ కప్పి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు జరిపిన పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించారు. బాలిక ఒంటిపై తీవ్ర గాయాలుండటంతో మెరుగైన చికిత్స కోసం ఇండోర్ తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఉజ్జయిని పోలీస్ చీఫ్ సచిన్ శర్మ తెలిపారు. బాలికపై ఎక్కడ అఘాయిత్యం జరిగిందో ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ జరిపి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతానికి బాధితురాలి వివరాలు కూడా తెలియలేదని అయితే ఆమె మాటలు చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి చెందినట్లు తెలుస్తుందన్నారు. ఈ భయానక సంఘటన మధ్యప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న ఘోరాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2019 నుంచి 2021 మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో అత్యధికంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులు నమోదయ్యాయి. ఎక్కువ అత్యాచారాల ఘటనలు నమోదయ్యాయి. వాటిలో 50 శాతానికి పైగా నేరాలు మైనర్లపైనే జరిగాయి.

# నిజ్జర్ హత్య వెనుక పాక్ ఐఎస్ఐ!



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 27:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిఘా వర్గాల సమాచారాన్ని వెల్లడించాయి. భారత్–కెనడా మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే ఐఎస్ఐ. నిజ్జర్‌ను అంతమొందించి ఉంటుందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ నిజ్జర్‌కు కెనడాలో ఉంటున్న పాక్ ఐఎస్ఐ నిఘా ఏజెంట్లతో సంబంధాలున్నాయి. కెనడాకు వచ్చే తమ గ్యాంగ్ స్టర్లకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఐఎస్ఐ గత కొన్నేళ్లుగా నిజ్జర్‌పై ఒత్తిడి పెం చుతోంది. కానీ అతడు మాత్రం ఖలిస్థానీ నేతలకు అనుకూలంగా పని చేస్తున్నాడు. ఇక స్థానికంగా పాపులారిటీ పెంచుకున్న అతడు, డ్రగ్స్ అక్రమ దందాను నియంత్రిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అతడిపై కోపం పెంచుకున్న ఐఎస్ఐ నిజ్జర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇద్దరు ఏజెంట్లకు ఈ బాధ్యతను అప్పగించినట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక కెనడాలో నిజ్జర్ ఉంటున్న ప్రాంతానికి చుట్టుపక్కల ఐఎస్ఐ మాజీ అధికారులు నివసిస్తున్నట్లు తెలిసింది. వీరిలో మేజర్ జనరల్స్ నుంచి హవల్దార్ స్థాయి అధికారులు ఉన్నారు. వీరి ద్వారానే నిజ్జర్ కదలికలను తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జూన్‌లో హార్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపారు. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్,' గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్ అధిపతి అయిన హార్‌దీప్, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఒకడు. అతడి తలపై రూ.10లక్షల రికార్డు ఉంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

# విద్యార్థుల హత్యతో మణిపూర్‌లో మళ్లీ కలకలం

## అఫ్స్పా చట్టం మరో 6 నెలలు పొడిగింపు



**ఇంఫాల్, సెప్టెంబరు 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలతో రాష్ట్రంలో మరోసారి నిరసనలు పెల్లుబికాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో దాదాపు రాష్ట్రమంతటా అఫ్స్పా చట్టం పరిధిని విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోయిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో మైతేయ్ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు దారుణ హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫొటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరోసారి నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ హత్యలను ఖండిస్తూ విద్యార్థులు కూడా బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. సిఎం నివాసానికి సమీపంలో నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు. భాష్పవాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు. ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం కల్లోలంగా ఉందని ప్రకటించిన సర్కార్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధిని విస్తరించింది. 19 పోలీస్ స్టేషన్ల పరిధులు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది. అఫ్స్పా చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో భద్రతా బలగాలకు విశేషాధికారాలు లభిస్తాయి. వారంట్ లేకుండా వారు ఎక్కడైనా సోదాలు నిర్వహించవచ్చు. ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్రమంలో సైనికులు ఎవరిని కాల్చి చంపినా వారిపై ఎలాంటి విచారణ జరగదు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కొన్నేళ్లుగా ఈ చట్టం అమల్లో ఉండగా గతేడాది మణిపుర్‌లో ఈ చట్ట పరిధిని కుదించారు.

# కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య




**బెంగళూరు, సెప్టెంబరు 27:** తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సిఎం సిద్ధరామయ్య తమ వద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని సెప్టెంబరు 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబరు నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చగలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తే సరిపోతుందన్న సిడబ్ల్యుఆర్‌సి ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎంపిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీకి కీలక బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంట్‌లో బిఎస్పీ ఎంపి డానిష్ అలీపై మతానికి సంబంధించి వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరికీ ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవల్ని వినియోగించుకునేందుకు ఓ నియోజకవర్గ ఇంఛార్జిగా పార్టీ నియమించింది. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్ టోంక్ నియోజకవర్గం నుంచి పోటీలో దిగనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అక్కడ ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుతో ఉన్న బిజెపి రమేహ్ బిధూరికీ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ఆయన ఎంపిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పీకర్‌తో సహా ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. స్పీకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖలో పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ మైనారిటీ వర్గానికి చెందిన సభ్యుడిపై ఇలాంటి పదాలు ఉపయోగించలేదు అని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వివాదం నేపథ్యంలో బిధురి చేసిన వ్యాఖ్యలపై బిజెపి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బిజెపి సైతం ఆయన కామెం ట్స్‌ని సీరియస్‌గా తీసు కుంది. ఇంతలో ఎన్నికల బాధ్యతలు అప్పగించడం చర్చనీ యాంశం అయింది.

# అమెరికాలో టెక్ సిఇఒ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** అమెరికాలో ఓ యువ టెక్ సిఇఒ దారుణ హత్యకు గురయ్యారు. బాల్టిమోర్ ప్రాంతంలో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కంపెనీ వ్యవస్థాపకురాలు, సిఇఒ పావాలాపెరి గత సోమవారం తన అపార్ట్‌మెంట్‌లోనే విగత జీవిగా కనిపించారు. ఓ నేరగాడు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాల్టిమోర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాపెరి ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి సోమవారం ఉదయం పోలీసులకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆమె ఫ్లాట్ నుంచి ఎంతకీ బయటకు రావడం లేదని దాని సారాంశం. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి చూడగా లాపెరి విగతజీవిగా కనిపించారు. ఆమె తలకు బలమైన గాయ మైనట్లు గుర్తించారు. దీని కారణంగానే ఆమె మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమె హత్యకు 32 ఏళ్ల జేసన్ డీన్ బిల్లింగ్‌స్లే అనేవ్యక్తి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. లైంగిక నేరం కేసులో గతం లో శిక్ష అనుభవించిన అతడు గతేడాది అక్టోబరులో జైలు నుంచి విడుదల య్యాడు. అతడు అత్యంత ప్రమాకరమైన వ్యక్తి అని, అతడివల్ల హానీ జరగొ చ్చని బాల్టిమోర్ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. అతడి కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. అయితే లాపెరితో జేసన్‌కు ఎలాంటి పరిచయంలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నేరప్రవృత్తిలో భాగంగానే అతడు ఆమెపై దాడిచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తు న్నారు. 26 యేళ్ల లాపెరి 2018లో ఎకోమ్యాప్ టెక్నాలజీస్ పేరుతో స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. తక్కువ కాలంలో ఈ కంపెనీకి మంచి పేరొచ్చింది. మెటా వంటి దిగ్గజసంస్థలకు ఈకంపెనీ సేవలందిస్తోంది. దీంతో ఈ యేడాదిప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 30అండర్ 30జాబితాలో చోటు దక్కించుకున్నారు.

28-09Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:25 AM Page 1





## భువనేశ్వరికి మహిళల సంఘీభావం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని చాగల్లు, పెద్దాపురంకు చెందిన వివిధవర్గాల మహిళలు కలిసి బుధవారం సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరం, విద్యానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో భువనేశ్వరిని కలిసి తమ మద్దతు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషిచేసిన చంద్రబాబుపట్ల ప్రభుత్వంకక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా తమ గ్రామాలలోని యువతకూడా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారనిచెప్పారు. పార్టీ అధికారం నుండి చంద్రబాబు అరెస్టు దాకా తమకు నిత్యం అండగా నిలుస్తున్న మహిళల రుణం తీర్చుకోలేనిది భువనేశ్వరిఅన్నారు. కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నా ధైర్యంగా మహిళలు ముందుకువచ్చి చంద్రబాబు కోసం పోరాడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉండవల్లి..ఊసరవెల్లిలా ఎందుకు మారావు!

### జగన్ అండ్ కో అక్రమాలపై ఎందుకు నోరు మెదపరు

### విధ్వంసకుడు చర్యల్లో భాగమై వ్యక్తిత్వం కోల్పోవద్దు

### టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఉండవల్లి అరుణ్ కుమార్ బాగా చదువుకున్నారు.. నా కంటే ముందు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి, ఆయనను నేడు రాష్ట్ర ప్రజలు ఊసరవెల్లి అనే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని నారా లోకేష్ క్యాంపు కార్యాలయం వద్ద అయ్యన్న పాత్రుడు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబును స్కిల్ కేసులో సీబీఐతో విచారించాలని హైకోర్టులో ఉండవల్లి కేసు వేశారు. అసలు ఈ కేసులో ఏమైనా పస ఉందా ఆ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారమైనా ఉందా డబ్బులు ఏదైనా చంద్రబాబు కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి ఒక్కరూపాయి అయినా వెళ్ళిందన్న ఆధారం ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబును బయట తిరగనివ్వకూడదనే దురుద్దేశంతో జగన్ కుట్రలు పన్నుతుంటే దానికి ఉండవల్లి సహకరిస్తున్నారన్నారు. రాజానగరం ఆవ భూముల్లో కుంభకోణం జరిగితే ఒక్కసారి కూడా మాట్లాడలేదు. కత్తిపూడి జంక్షన్ వద్ద పాలస్ భూముల్లో ఖనిజ సంపద దోచుకుంటుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. ల్యాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి దాన్ని భారతి సిమెంట్ కంపెనీలకు టిప్పర్లతో పోలీసుల కనుసన్నల్లో తోలుతుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. లక్షల టిడ్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా జగన్మోహనరెడ్డి ఏడిపిస్తుంటే ఎందుకు నోరెత్తలేదు. మేధావిగా చెప్పుకుని తిరిగే నువ్వు తప్పుడు మనుషులకు సహకరిం చడం ఏంటని ప్రశ్నించారు. **జగన్ అక్రమాలపై ప్రశ్నం చలేరా?:** ఉండవల్లి రామోజీరావుపై ఎప్పటి నుండో పోరాటం చేస్తున్నారు. కానీ రామోజీరావుపై ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. రామోజీరావు ఒక్కరికి కూడా అన్యాయం చేయలేదు. అగ్రిగోల్డ్ బాధితులు కొన్ని వేల మంది ఉన్నారు. వారి సమస్యలపై ఉండవల్లి ఒక్కసారి కూడా ఎందుకు నోరెత్తలేదు. ఉండవల్లి ముఖ్యమంత్రి డైరెక్షన్ లోనే మాట్లాడతాడా ..ఉండవల్లి మేధావా మేతావా అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. పోలీసులు జగన్ చుట్టూ తిరగడం తప్ప శాంతి భద్రతలు, యువత భవిష్యత్తు గురించి ఆలోచించడంలేదని అయ్యన్న పాత్రుడు దుయ్యబట్టారు. **కుట్రదారులతో కుమ్మక్కు కావద్దు:** జగన్మోహనరెడ్డి మందు సీసాల్లో విషపూరితమైన మందు పోసి అమ్ముతుంటే మీకు కనబడటం లేదా ? 25 ఏళ్లకు ఏపీ మద్యంపై జగన్మోహనరెడ్డి అప్పులు తెస్తే ఇది కూడా మీకు కనబడలేదా, కలెక్టర్ కార్యాలయం మొదలు రైతు బజార్ మీద కూడా జగన్మోహనరెడ్డి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కసారి కూడా మేధావి ఉండవల్లి ఎందుకు నోరెత్తడం లేదు. ఉండవల్లి చేసే మేధావి నిష్పక్షపాతంగా ఉండాలి అంతే ఒక వర్గానికి కొమ్ముకాసేలా వ్యవహరించడం సరికాదు. ఉండవల్లి తన అనుభవాన్ని, మేధో శక్తిని రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉపయోగించాలి. కుట్రదారులతో కుమ్మక్కై నిజాయితీని, వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న విధ్వంసకుడి చర్యల్లో ఉండవల్లి పాత్రదారుడు కావద్దని అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేశారు.



## ది డివైన్ హిస్టరీ ఆఫ్ శ్రీ అనంతాళ్వార్ ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరణ

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ది హిందూ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్ వారు ముద్రించిన ది డివైన్ హిస్టరీ ఆఫ్ శ్రీ అనంతాళ్వార్ అనే తమిళ పుస్తకాన్ని తిరుమల పెద్ద జీయర్ స్వామి చిన్న జీయర్ స్వామి కలిసి బుధవారం తిరుమలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్దజీయర్ స్వామి మాట్లాడుతూ 1053-1138 మధ్య కాలంలో తిరుమల కొండపై నివసించిన శ్రీ వైష్ణవ భక్తశ్రేష్ఠుడు అనంతాళ్వార్ చరిత్రను ఈ గ్రంథం వెలుగులోకి తెస్తోందన్నారు. అనంతాళ్వార్ తిరుమల పుణ్యక్షేత్రంలో పుష్ప కైంకర్యం ప్రారంభించారని, పూలతోటలను అభివృద్ధిచేసి, ప్రతి రోజు ఆలయానికి పూలమాలలు సమర్పించారని అన్నారు. అనంతాళ్వార్ తోటలో జరుపుకునే పవిత్రమైన బాగ్ సవారీ రోజున ఈ పుస్తకం విడుదల చేయబడిందని ఆయన చెప్పారు. ఈ పుస్తకాన్ని మొదట తెలుగులో హైదరాబాద్ భక్తుడైన పివి రామి రెడ్డి రాశారు. దీనిని తమిళంలో రాజి రఘునాథన్ అనువదించారు. ఈ కార్యక్రమంలో ది హిందూ బిజినెస్ లైన్ ఎడిటర్ రఘువీర్ శ్రీనివాసన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ అరనాల, స్పెషల్ పబ్లికేషన్స్ ఇన్‌చార్జి ఆర్. శ్రీనివాసన్, క్లస్టర్ హెడ్ ఎస్‌డిటి రావు పాల్గొన్నారు.

## ఘనంగా గోవిందరాజస్వామి పవిత్రోత్సవాలు, పూర్ణాహుతి



**తిరుపతి రవాణా, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తిరుపతిలోని గోవిందరాజస్వామి వారి ఆలయంలో మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు బుధవారం సాయంత్రం పూర్ణాహుతితో ఘనంగా ముగియనున్నాయి. ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొల్పి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. రాత్రి 7.30 నుండి 9.30 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగింయనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఎసి శ్రీనివాస దీక్షితులు, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు ప్రారంభం



**తిరుపతి టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మ వారి ఆలయంలో పవిత్రోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు శ్రీ పద్మావతి అమ్మవారికి విశేష పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఉదయంసుప్రభాతంతో అమ్మవారిని మేల్కొల్పి సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు ఉత్స వర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం ధ్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాది మండలపూజ, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలోఅమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసారు. అనంతరం అమ్మవారికి విశేషం గా అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో కన్నుల పండుగగా భాగ్ సవారి

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు భాగ్ సవారి ఉత్సవం నిర్వ హించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీ అనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీ దేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలుకోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారు వారు అశ్వత్త వృక్షానికి బందిస్తాడు. అయితే స్వామి వారికి పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరిక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామి వారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీ నుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామి వారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తుని యొక్క భక్తికి మెచ్చి స్వామి వారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాలు మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ భాగ్‌సవారి ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామి వారు సాయంత్రం 4.30 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకుని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకు ముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురశై వారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్ సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, పేష్కార్ శ్రీవారి, పార్ఫతే దార్తులసీ ప్రసాద్, శ్రీ వారి భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా గణనాథుని ధ్వజావరోహణం

### ఘనంగా ఏకాంతసేవ, వడాయత్తు ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు బుధవారం ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంతసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 18 నుండి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఈనెల 19న ధ వ్జారోహణంతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం జరిగిన ధ్వజావరోహణంతో ముగిసింది. ముందుగా ఉదయం ఆలయంలో త్రిశూల స్నానం, వసంతోత్సవం కార్యక్రమంను కన్నుల పండువగా నిర్వహించారు. అలాగే రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఈనెల 19న ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించగా, తొమ్మిది రోజులు అనంతరం బుధవారం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదారులచే స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్దంభంపై ఎగుర వేసిన మూషికపటాన్ని శాస్త్రోక్తంగా పూజల అనంతరం అవతనం గావించారు. ఈసందర్భంగా మూషిక పటానికి పూజలు నిర్వహించారు. అనంతర ం స్వామివారికి వడాయత్తు ఉత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి వడలతో మాలవేసి, పెసరు పప్పు పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం వీటిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. అనంతరం స్వామివారికి ఏకాంతసేవను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కంకణదారులైన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఇన్‌చార్జి ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ తదితరులు కంకణ విసర్జన గావించారు. ఈకార్యక్రమంలో ఆలయఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# నేడు తిరుపతిలో అనంత పద్మనాభ వ్రతం

**తిరుమల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమలలో సెప్టెంబరు 28వ తేదీన అనంత పద్మనాభ వ్రతాన్ని టిటిడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6గంటలకు శ్రీ వారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీ భూవరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి వారి పుష్కరిణిలో అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీ వారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు. కాగా అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంతపద్మనాభ స్వామి వారి అవతారంలో ఉన్న శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందోఅదే విధంగా ఈయన మూర్తిగా శ్రీ అనంత పద్మ నాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశ వ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వస్తారు. తిరుమలలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభ వ్రతం పర్వదినాలలోమాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు. కార్యక్రమంలో టిటిడి ఉన్నతాధికారులు, అర్చకులు పాల్గొంటారు.

# దక్షిణాది నుంచి బీహార్ మధ్య రాకపోకలు సాగించే ప్రత్యేక రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల నుంచి బీహార్‌ల మధ్య నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రతి సోమ, బుధవారాల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03253 ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును డిసెంబర్ 06 వరకు పొడిగించారు. అలాగే, ప్రతిబుధవారం హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 07255 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06 వరకు, ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచిపాట్నాకు బయల్దేరే నెంబర్ 07256 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు పొడిగించారు.

ప్రతి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 09 వరకు, ప్రతి బుధ^వారం కోయంబత్తూరు నుంచి బరౌనీకు బయల్దేరే నెంబర్ 03358 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 13 వరకు ప్రతి గురువారం దాణాపూర్ నుంచి సికింద్రా బాద్‌కు బయల్దేరే నెంబర్ 03225 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03226 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03245 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06 వరకు, ప్రతి శుక్రవారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు, ప్రతి ఆది, సోమ వారాల్లో దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03251 ప్రత్యేక బైవీక్లీ ఎక్స్ ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు, ప్రతి మంగళవారం, బుధవారాల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03252 ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 12 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03259 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 05 వరకు, ప్రతి గురువారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్03260 ప్రత్యేక వీక్లీ ఎక్ ్స ప్రెస్‌ను డిసెంబర్ 07వరకు, ప్రతి గురువారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03247 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07 వరకు, ప్రతి శనివారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03248 ప్రత్యేక వీక్లీ ఎక్ ్స ప్రెస్‌ను డిసెంబర్ 09 వరకు, ప్రతి శుక్రవారం దాణాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03241 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 08 వరకు, ప్రతి ఆదివారం బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03242 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 వరకు పొడిగించారు.

# జిపిఎస్ ఏకగ్రీవంగా ఆమోదం

≫ కనీస సర్వీస్ చేసి ఉండాలన్నారు. సర్వీస్ మధ్యలో రాజీనామా చేస్తే పథకం వర్తించదన్నారు. క్రమశిక్షణా చర్యలు, బర్తరఫ్ వంటి సందర్భాల్లో పథకం వర్తించదన్నారు. జిపిఎస్‌తో ప్రభుత్వంపై రూ.2500 కోట్లు అదనపు భారం పడుతుందని తెలిపారు. ఆశా వర్కర్లుకు గతంలో రూ.3వేలు మాత్రమే ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంలో ఆశావర్కర్లకు జీతాలను రూ.10వేలకు పెంచామన్నారు. 108 డ్రైవర్లుకు వేతానాలు పెంచామన్నారు. అంబులెన్స్‌లో పని చేసే ఇతర ఉద్యోగులకు వేతానాలు పెంచామన్నారు. ప్రతి విభాగంలో ఉద్యోగులకు న్యాయం చేస్తున్నామన్నారు. ప్రత్యేక సెలవులతో పాటుగా గతంలో ఉన్న వివిధ రకాల శెలవుల విస్తృతి, సదుపాయం పెంచామన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్తున్నారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అర్థం చేసుకుంటున్నారన్నారు. సహకరిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 60 నుంచి 62కు పెంచామని గుర్తు చేసారు. జీపీఎస్ ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టం చేసారు..2014 నాటి నుంచి ఉద్యోగం చేస్తున్న వారందరిని రెగ్యులైజ్ చేస్తున్నామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసామన్నారు. విలీనంతో దాదాపు 53వేల మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లుకు ఆమోదం తెలిపిందనా న్నరు.

**విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై స్వల్పకాలిక చర్చ**

శాసనసభలో విజయవాడలో 125 అడుగులకుపైగా ఎత్తు నిర్మాణమవుతున్న అంబేద్కర్ విగ్రహం నిర్మాణంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. చైతన్య ఉద్యమాలకు గడ్డ రాష్ట్రం నడిబొడ్డులో ఉన్న విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు సిఎం జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. విగ్రహం నిర్మాణం పూర్తయ్యిందన్నారు. కన్వెన్షన్ హాలు నిర్మాణం పనులు, ఉద్యానం ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ స్థాయి అధ్యయన కేంద్రం ఇక్కడ ఉంటుందన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో అంబేద్కర్ మైదానం తీర్చిదిద్దపడుతుందన్నారు. విజయవాడను విశ్వనగరం చేస్తుందన్నారు. నవంబర్26 రాజ్యాంగ దినోత్సవం రోజు ఈ విగ్రహాన్ని సిఎం జగన్ ఆవిష్కరి స్తారని తెలిపారు. ఎంఎల్ఎలు సుధాకర్‌బాబు, మొండితోక జగన్మోహనరావు తదితరులు చర్చలో పాల్గొన్నారు.

**విద్యారంగంలో పెనుమార్పులు, పేద విద్యార్థులకు ఊతం**

విద్యారంగంపై అసెంబ్లీలో కొద్ది సేపు ప్రస్తావన కొనసాగింది. ఈ సందర్భంగా విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అమెరికాలో ఐక్యరాజ్యసమితితో పాటు పలు విశ్వవిద్యాలయాల సదస్సులో ఎవ్వరికీ తీసిపోని రీతిలో ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతున్నారంటే అది సిఎం జగన్ తీసుకుని వచ్చిన విద్యాసంస్కరణవలన సాధ్యమైందన్నారు. పర్యాటక శాఖలో ప్రగతి గురించి మంత్రి రోజా, బిసి వర్గాల సంక్షేమం గురించి మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల్‌కృష్ణ(వేణు), జోగి రమేష్‌లు మాట్లాడారు, మైనార్టీ సంక్షేమంపై ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాషా మాట్లాడారు. శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి తదితరులు మాట్లాడారు. వైద్య రంగంలోని సంస్కరణలను గురించి ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని వివరించారు. పౌరసరఫరా వ్యవస్థలో సంస్కరణలను గురించి సంబంధిత శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలను గురించి ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు వివరించారు.

# శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణకు ఆహ్వానం

### స్వామి అమ్మవార్ల సేవలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కె.పళని స్వామి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి 29న వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరే రథయాత్ర గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లికార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. కావున గిరి ప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**నిత్యాన్నదానానికి విరాళం :** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ నాగార్జున నగర్‌కు చెందిన బడిస లిహిర రు.1,30,000/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థమై బుధవారం తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.పళని స్వామి రాగా, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.





నిత్యాన్నదాన పథకమునకు విరాళం అందిస్తున్న దాతలు, ఆశీర్వచన మండపంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి

# మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోంది

### హక్కుల సంఘం సీనియర్ నేత ప్రొ.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోందని, హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. సమస్యలను పరిష్కారించాల్సిన ప్రభుత్వాలే హింసకు పూనుకున్నాయని, క్రిష్టియన్లు, హిందువుల మధ్య ఘర్షణలను సృష్టించాయని ఆరోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలో సంక్షోభం నెలకొనడం వల్లనే మణిపూర్‌లో అల్లర్లకు కారణమని, మణిపూర్‌లో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకోవాలని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎడిటర్స్ గిల్డ్‌పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, జి.నారాయణరావు, సీనియర్ నాయకుడు డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. ప్రజల మధ్య వైరుధ్యాలను పరిష్కారించాల్సిన న్యాయ స్థానాలు మణిపూర్ ప్రజల మధ్య చిచ్చురేపుతున్నాయని ఆరోపించారు.



మణిపూర్‌లో పర్యటించిన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రదర్శిస్తున్న హరగోపాల్ తదితరులు

# బిసిలకు కాంగ్రెస్ 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### మాణిక్‌రావు ఠాక్రేకు జాజుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 60 సీట్లు కేటాయిం చాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కోరారు. ఈమేరకు బుధవారం పలువురు బిసిసంఘాల ప్రతి నిధులతో కలిసి గాంధీభవన్‌లో ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బిసివాదం బలంగా ఉన్న నియోజవర్గాలు, అభ్యర్థుల బలా బలాలపై ఠాక్రేకు వివరించారు.

అనంతరం శ్రీని వాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయిం చడంతోపాటు కర్ణాటక తర హాలో ఇక్కడ కూడా బిసి మఖ్యమంత్రిని చేయా లన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చేసిన ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను తెలంగాణలో కచ్చి తంగా అమలు చేయాలని ప్రతి ఉమ్మడి జిల్లాను యూని ట్‌గా తీసుకుని టికెట్లు కేటాయించాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త





## శ్రీసంపత్ వినాయగర్‌కి వెయ్యిలడ్డులతో సహస్రనామార్చన

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



ఆసిలమెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామివారికి వినాయకచవితి నవరాత్రి ఉత్సవంలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవములలో భాగంగా తొమ్మిదవ రోజు అన్నప్రసాదంకు 2వేల మంది భక్తులు పాల్గొని స్వీకరించారు. ఉదయం నాలుగు గంటలకు హోమము అభిషేకాభిషేకములు ఆరుగంటలకు అలంకరణ మంగళహారతి ప్రసాద స్వీకారం తదుపరి ఉభయదాతలు చే ప్రత్యేక అభిషేకాలు ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు అభిషేకం బుకింగ్ లేనివారికి సర్వదర్శనం ఉదయం ఆరుగుటల నుంచి 12గంటల వరకు కలదు సాయంకాలం -మిగతా 11లో

## సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన తిప్పల

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త





ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం ఉదయం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయన ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి వివరించారు.

## స్కాంలలో చంద్రబాబు, లోకేష్
# దొందూ దొందే



**-ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు -ఎంపీ విజయసాయి రెడ్డి**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు భూదోపిడిలో చంద్రబాబు ఎ1 కాగా, లేకేష్ ఏ 14గా సీఐడీ పేర్కొందని, తండ్రికి తగ్గ తనయుడిని లోకేష్ నిరూపించుకున్నారని రాజ్యసభ సభ్యులు అన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పుతో భూదోపిడీకి పాల్పడ్డారని, లింగమనేనితో క్విడ్ ప్రోకో, హెరిటేజ్‌కు భూములు కానుకగా ఇవ్వడంతో లోకేష్‌ని నిందితుడిగా చేరుతప్తూ సీఐడీ కోర్టులో మెమో దాఖలు చేసిందన్నారు. ప్రస్తుతం లోకేష్ ఢిల్లీలో ఉన్నందున అతను బైవన్ గెట్‌ఆఫర్ ఇవ్వవచ్చని సూచించారు. తన తండ్రి కేసు వాదించిన వారికే తన కేసూ ఇస్తానని లోకేష్ ఆఫర్ ప్రకటించవచ్చని అందుకు ఇదే సరైన సమయమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తండ్రీ కొడుకుల ఆటలకు శుభంకార్డు పడిందన్నారు. ఈ దోపిడిలో భాగస్వాములైన మాజీ మంత్రులు బినామీలు ముందుస్తు బెయిళ్ల, స్క్వాష్ పిటిషన్లతో ఏసీబీ కోర్టు నుంచి వరకు కోర్టుల విలువైన సమయాన్ని హరిస్తున్నారని విజయసాయి రెడ్డి మండిపడ్డారు. కుల గణన చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమన్నారు. బీసీ కుల గణన చేపట్టడం ద్వారా ప్రభుత్వం ఖచ్చితమైన లక్ష్యాలు నిర్ధేశించుకోవచ్చని అన్నారు. బీసీ కుల గణనకు సీఎం జగన్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారన్నారు. అనకాపల్లి, -మిగతా 11లో

## పథకం ప్రకారమే చంద్రబాబు అరెస్టు

**-దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పథకం ప్రకారమే చంద్రబాబును అరెస్టు చేశారని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు వ్యతిరేకిస్తూ దక్షిణ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బుధవారం సాలిపేట రామాలయం వద్దనుంచి బాబుతో మేము కార్యక్రమం జరిగింది. అనంతరం కోటవీధి దగ్గర జరిగిన నిరసన కార్యక్రమం లో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఓడిపోతాము అనే భయంతో చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేశారని అన్నారు. కొంతమంది అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం అని అన్నారు. రోజురోజుకి ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల ఆదరన పెరుగుతుందని చెప్పారు. చంద్రబాబు బయటికి వచ్చేవరకు నిరసన కార్యక్రమాలు జరుగుతాయని అదే సమయంలో ప్రజల్ని బాబుతో ఏమైనా కార్యక్రమం ద్వారా చైతన్యవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ -మిగతా 11లో

# విశాఖలో లులూను తరిమేశారు..

**- మీకొక వందనం...ఇక్కడ ఉండలేం...**
**అని చెప్పి వెళ్లిపోయినా లులూకు**
**హైదరాబాద్‌లో ఘన స్వాగతం**
**- జగన్మోహన్‌రెడ్డి స్టేట్ స్పాన్సర్డ్**
**టెర్రరిజంతో విసిగిపోయిన లులూ అసలు**
**ఏపీలో పెట్టుబడులే పెట్టమని చెప్పేసింది..**
**-మీరివర్స్ పాలన వలన విశాఖ లో 5వేల మంది**
**యువతకి ఉపాధి దూరం చేశారు.**
**-ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



గత సంవత్సరం లులూ తో ఒప్పందం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం బుధవారం రోజు ఘనంగా హైదరాబాద్‌లో ప్రారంభించుకున్నారు. మీరు ఏపీలో కొత్తగా పెట్టుబడులు సాధించలేరు...? అప్పటికే వచ్చిన ప్రాజెక్టులను కాపాడుకోలేరు...? అని మీరు అధికారంలోకి వచ్చీ రాగానే మీ రివర్స్ బాట పట్టించారు. ...చంద్రబాబు నాయుడు లులూగ్రూప్ నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి చాలా కృషి చేశారు. ఎనోన సంప్రదింపులు జరిపి నిరంతరం వెంటపడి లూలూ గ్రాప్ ను ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పించారు. 2018లో విశాఖ లో 2వేల కోట్ల పెట్టుబడితో షాపింగ్ మాల్ కన్వెన్షన్ సెంటర్ ఫైవ్ స్టార్ హోటల్ -మిగతా 11లో

## నేడు స్వచ్ఛ సర్వేక్షన్-2023 ఈకో వైజాగ్ అభినందన సభ

జగదాంబ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్వచ్ఛ సరేక్షన్-2023 ఈకోవైజాగ్ మన విశాఖ నగరం కార్యనిర్వాహక రాజధానిగా చేయడాన్ని స్వాగతిస్తు జివియంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనసభను ఈనెల 28వ తేదీ సాయంత్రం సిరిపురం జంక్షన్లో గల వియంఆర్‌డిఎ చిల్డ్రన్స్ఎరీనాలో ఏర్పాటు చేసినట్టు జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియషన్ విశాఖ అధ్యక్షుడు గొంపచంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంధి సాధూరావు తెలిపారు. ముఖ్యఅతిధిగా మాజీ ఎంపి వైవి.సుబ్బారెడ్డి హాజరౌతారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపి ఎంవివి సత్యనారాయణ,ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, గణేష్ కుమార్, అదీప్ రాజ్, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు, ఎపిఎం ఎఎస్ఎంఇడిసిచైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, డెప్యూటీ మేయర్‌లు జియ్యనీ శ్రీధర్,కట్టమూరి సతీష్, ఎగ్జిక్యూటివ్ కమిటి కార్యవర్గం, మెంబర్స్ పాల్గొంటారని తెలిపారు.

## పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

**-ఈనెల 30నుంచి క్యాంపులు ప్రారంభం - కలెక్టర్ డా. ఏ మల్లికార్జున**

**-అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు బుధవారం సాయంత్రం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై జిల్లా వైద్యాధికారులు జీవిఎంసీ జోనల్ కమిషనర్లు తహశీల్దార్లు ఎంపీడీవో లు తదితర అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసికోవాలని అధికారులను అదేశించారు ఈనెల 30నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని ఇందుకు సంబందించి వాలంటీర్లు ఇంటింటి సర్వే వంద శాతం తప్పక పూర్తి చేయాలన్నారు ప్రతి వాలంటీరు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరుగు రెండు రోజులు ముందుగా ప్రతి ఇంటికి క్యాంపు వివరాలు ఎక్కడ జరుగుతుందో తెలియజేయాలని అన్నారు. ఇంట ఇంటికి సర్వే సమయంలో ప్రతి సిటిజన్ నుంచి ఆరోగ్యశ్రీ - మిగతా 11లో

## యువగళాన్ని ఆపలేరు...

**-పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ప్రభుత్వం భయపడుతోంది**

**-టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి ఎం. శ్రీభరత్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అక్రమ కేసులు అరెస్టులతో యువగళం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎం శ్రీభరత్ ఆరోపించారు ఎన్ని కుట్రలు పన్నినా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు ఈనెల 29నుంచి యువగళం పాదయాత్ర పునఃప్రారంభం కానున్నదని ప్రకటించిన వెంటనే ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పేరుతో కొత్త నాటకానికి తెరదీసిందని విమర్శించారు దుర్మార్గాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగమే ఈ కక్ష సాధింపు చర్యలని మండిపడ్డారు. యువగళం కొనసాగితే తమ మనుగుడకే ముప్పు వాటిల్లే అవకాశం ఉందనే భయంతోనే అడ్డదారిలో అడ్డుకోవాలని చూస్తున్నారని ఎత్తి చూపారు వైసీపీ ప్రభుత్వం కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని వారే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## వాడవాడలా ఆరోగ్య మేళాలు...

**జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ**



విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఆయుష్మాన్ మేళా, ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ల స్థాయిలో వారానికోసారి హెల్త్ మేళాలు నిర్వహించడం సామాజిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో నిర్వహించే ఈ మేళాలను రొటేషన్ పద్ధతిలో వైద్య కళాశాలలు నిర్వహిస్తాయని జెడ్పీటసీ అనురాధ తెలిపి ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) లో ఆమె ఆయుష్ మేళా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సూపర్నెంట్ మాట్లాడుతూ వైద్య సేవలలో గౌనకాలజీ పెడియాటిక్స్ సర్జరీ, ఇఎణ్టఇ, కంటి వైద్యం, మానసిక వైద్యం వంటిస్పెషాలిటీ వైద్య సేవలను అందజేస్తారని ఈ ప్రారంభం కార్యక్రమాన్ని వైద్య కళాశాలల స్థాయిలో కూడా నిర్వహిస్తామని ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) స్థాయి వారానికోసారి వైద్య శిబిరాలను నిర్వహించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం వైద్య విద్యా విభాగం కార్యక్రమాన్ని రూపొందించుకుంటారని తెలిపారు. బ్లాక్ గ్రామ స్థాయిల్లో ఈ కార్యక్రమాన్ని అన్ని సిహెచ్‌సి, పిహెచ్‌సి, ఎబిహెచ్ డబ్ల్యుసిలలో గ్రామ ప్రధాన్ సర్పంచ్ పిహెచ్‌సి వైద్యాధికారి, సిహెచ్ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ సహ వైద్యాధికారులు శ్రీలక్ష్మి సునీల్, నందకిషోర్ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వినూత్నమైన టూర్ ఆపరేటర్‌గా ఏపీ

**- టూరిజం ఎక్సెలెన్స్ అవార్డు**



జగదాంబ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

పర్యాటకశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకునాన్రు. ఆర్‌కె. శ్రీరజత్ భార్గవ్, మిస్టర్‌కన్నబాబు సమక్షంలో రోజా ఈ ప్రతిష్టాత్మక ఎక్సెలెన్స్ అవార్డును జరుపుకోవడంలో మేము సాధించిన విజయాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాము. ఈ అవార్డును మమ్మల్ని విడిచిపెట్టిన నా స్నేహితుడు నగష్‌కి అంకితం చేయాలనుకుంటున్నాము. నా టీమ్‌కి, నా క్లయింట్లకు, స్నేహితులందరికి ధన్యవాదాలు తెలిపారు. మీరు లేకుండా ఇదంతా జరగదు.




# ఘనంగా కాయల జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం సీతమ్మధార ఎన్‌ఆర్ఐ హాస్పిటల్ ఎదురుగా కెవిఆర్ ఏస్టేట్స్ భవనం నందు అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. అభిమానులు కోలాహలంలో జనసంద్రంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో కెవిఆర్ తమ్ముడు అయిన కెవి ఆర్ ఏస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు 24వ వార్డు కార్పొరేటర్ సాడి పదాంరెడ్డి, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌రాజు ,25వ వార్డు కార్పొరేటర్ సరిపిల్లి గోవింద్ పెట్రోలియం చైర్మన్ చొక్కకుల లక్ష్మి, 14, 24, 25 వార్డుల ఇంచార్జి కర్రి మురళికృష్ణరెడ్డి, కెవిఆర్ కుటుంబ సభ్యులుచ పలువురు వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కెవిఆర్ అభిమానులు మధ్య కాయల వెంకటరెడ్డి కి పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ నా కోసం మీరందరూ ఎక్కడెక్కడి నుంచి వచ్చినా నా అభిమాలనులకు ప్రజలందరరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. అలాగే నాయకులకు కార్యకర్తలకు అందరికీ ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. నేను ప్రజల మనిషిని జగనన్న మనిషిని మీలో ఏ ఒక్కరికీ కష్టం వచ్చిన నేను మీకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.









## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**-కలెక్టర్ మల్లిఖార్జున**



విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వర పరిస్కారం నిర్ణీత కాలపరిమితిలోగా అందించడం జరుగునని జిల్లా కలెక్టర డా. ఏ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం పెదగంట్యాడ మండలం పివా కమ్యూనిటీ హాల్ నందు మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం -మిగతా 11లో

# న్యూకోలనీలో శ్రీవరసిద్ధి వినాయకునికి గరికపూజ



పాయకరావుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక రాజుగారిబీడు వెనుకవైపు ఉన్న న్యూకోలనీలో శ్రీవరసిద్ది వినాయకునికి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్దఎత్తున గరికపత్రిపూజ చేసారు. అర్చకులు శ్రీరామకృష్ణశర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈపూజాకార్యక్రమానికి అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ దోమాడ సుందర్రావు దంపతులు హాజరై పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసంధర్భంగా సుందర్రావు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా న్యూకోలనీలోని వరసిద్ది వినాయక ఆలయంలో 9రోజులపాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకోలనీలో ఏర్పాటుచేసిన వినాయకున్ని నమ్ముకుని పూజలు చేసిన వారికి మనసులో కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అని సుందర్రావు చెప్పారు. ఈకార్యక్రమంలో కమిటీనిర్వాహకులు వినూకరాజు, వైకామిరెడ్డి, టిరాజు, కెఅప్పారావు, బివాసు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజుపేటలో టిడిపి కరపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

టిడిపి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నిరశిస్తూ బుధవారం పాయకరావుపేట పట్టణ 67వ బూత్ కన్వీనర్ పల్లాశ్రీను ఉన్న నాగరాజుపేట ప్రాంతంలో రాష్ట్రతెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడిఅనిత ఆదేశాలమేరకు పేటమండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు సూచనలతో పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో కరపత్రాలను ఇంటింటికీ వెళ్ళి పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో అనకాపల్లిజిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి పల్లావిలి యంకేరి, పట్టణప్రధానకార్యదర్శి లెక్కలగోవిందు, జిల్లావాణిజ్య విభాగం కార్యదర్శి జూరెడ్డిప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు వీసంమహేష్, మలిపెద్దివెంకటరమణ, పిన్నింటిసూరిబాబు, శ్రీశైలపు మహానంది, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, భాస్కరచౌదరి, సిహెచ్ పేర్రాజు, గంపలచిన రాజు, బంగారిరాజు, కొంకిపూడి కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గెస్టు లెక్చరర్ పోస్టులు ఖాళీలు

## అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు రండి

నక్కపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీకళాశాల నక్కపల్లిలో గెస్టులెక్చరర్ పోస్టులు తెలుగు, ఇంగ్లీషు, కామర్సు, కెమిస్ట్రీ, ఫిజికల్ డైరెక్టర్ వీటన్నింటిలో ఒక్కొక్కటిగా ఖాళీలు ఉండగా కంప్యూటర్‌సైన్సు 2ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిఫాల్ డాక్టర్ మల్లిశివయ్య తెలిపారు. పిజిలో 55శాతం కలిగి ఉండి ఎస్ఇటి–ఎస్ఇటి– పిహెచ్‌డి అర్హతలుకలిగిన అభ్యర్థులు 10వనెల 3వతేదీన కళాశాలలో జరిగే ఇంటర్యూలకు హాజరుకావాలని తెలిపారు. అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

# పవిత్ర ఉత్సవాల ముగింపులో రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి

## గుడివాడ అమర్నాథ్ సతీమణి హిమగౌరి



నక్కపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అనకాపల్లిలో దేవుడి గమ్మంవేంచేసిన శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంనందు పవిత్రోత్సవములు ఘనంగా జరిగాయి. 1870లో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట జరిగింది. 100సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా వజ్జల నరసింహా చార్యులఆధ్వర్యంలో 1970లో పవిత్రోత్సవాలు ప్రారంభించబడ్డాయి. ఆనాటినుండి ప్రతి సంవత్సరం సప్తనిక పవిత్రోత్సవం పాంచరాత్రా ఆగమో క్రమంగా జరుగుతున్నాయి. బుధవారం పవిత్ర ఉత్సవాలు ముగింపులో రాష్ట్రపరిశ్రమలశాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి హిమగౌరి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయచైర్మన్ నకలాలజ్ఞలక్ష్మి గోవిందరావు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ నకలాలజ్ఞలక్ష్మిగోవిందరావు, ఆలయ ఈవో కీర్తిఆదినారాయణ, ఆలయధర్మకర్తలు అల్లాంనాగేశ్వరరావు, కేఎం నాయుడు, ధర్మకర్తలు శీధరాల కోమలి, సుంకరవెంకటేశ్వరరావు, ఉమ్మిడి పైడిరాజు, రాజానలక్ష్మి, సూరిశెట్టిచినసన్యాశిరావు, బెల్లాన అనూరాధ, ఆలయప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, ప్రసాద్‌బాబు, రాజేష్, భక్తులు పాల్గొన్నారు.

# బి.బి.పాలెంలో చోరీ.. 10 తులాలు బంగారం, వెండి.. లక్ష నగదు అపహరణ

మాకవరపాలెం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త



మండలంలో బీమబోయినపాలెంలో పట్టపగలే చోరీచేసి బంగారం వెండితోపాటు లక్షరూపాయిలు నగదు అపహరించారు. ఈకేసుకు బుధవారం బి.బి.పాలెం గ్రామంలో లాలం లక్ష్మి, పైడితల్లి చెందిన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉదయం 11-12 గంటల మధ్యలో చోరీజరిగినట్లు తెలుస్తుంది. భార్య, భర్తలు వ్యవ సాయ పనులకు వెళ్లిపోయిన సమయంలో గుర్తితెలియని వ్యక్తులు చోరీకి చొరబడ్డారని ఇంటిలో ఉన్న 10 తులాలు బంగారం 30తులాలు వెండి లక్షరూపాయలు నగదు అపహరించినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో సంఘటన స్థలానికి నర్సీపట్నం రూరల్ సి.ఐ రమణయ్య ఆధ్వర్యంలో క్లూస్‌టీంతో చోరీ జరిగిన ఇంటిలో చూట్టూరా పరిశీలిస్తున్నారు. నర్సీపట్నం–తాళ్లపాలెం ప్రధాన రహదారిలో బీమబోయి నపాలెం గ్రామంలో రోడ్డు ప్రక్కనే పట్టపగలు ఇంటిలో చోరీజరిగిందంటే గ్రామస్తులు నమ్మలేకపోతున్నారు. వ్యవసాయం చేసుకొని బ్రతికే సాధారణ కుటుంబానికి చెందిన లాలం లక్ష్మి పైడితల్లి దంపతులు ఇంటిలో భారీస్థాయిలో దొంగతనం జరిగి సర్వం దోచుకుపోయారంటూ అకుటుంబం లదోదిబో అంటున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి వైసిపి ప్రభుత్వానికి రెండుకళ్లు

## కె.కొత్తవీధి-మంగళవారం వంతెన శంఖుస్థాపనలో ఎంపిపి రమేష్



కొయ్యూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

వైసిపిప్రభుత్వానికి సంక్షేమం. అభివృద్ధి రెండుకళ్లు వంటివని, రెండింటినీ సమపాళ్లలో అమలుచేసేందుకు సిఎంజగన్ కృషిచేస్తున్నారని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని నల్లగొండపంచాయితీ, కొప్పుకొండకొత్తవీధి నుండి మంగళపాలెం మధ్యలో రూ.50లక్షలతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి శంఖుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ ఇలా అన్నారు. రాష్ట్రంలోటు బడ్జెట్‌లో ఉండటానికితోడు కరోనా కష్టం ఎదురైనప్పటికీ సిఎంజగన్ వెనకడుగు వేయకుండా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. నల్లగొండసర్పంచ్ జంపారాజకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ గోకిరిభవాని, వార్డుమెంబరు మర్రిరాజేశ్వరి, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపిసీనియర్‌నేత గాడిసత్యానారాయణ, సర్పంచులఫోరం అధ్యక్షుడు రేగటిముసిలి నాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబరు నీలాపుసూరిబాబు, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్న దొర, ఎం,మాకవరం సూపర్‌సర్పంచ్ కోడా రాజుబాబు, బకులూరుసర్పంచ్ పొట్టికశ్రీను, నల్లగొండ పార్టీకార్యకర్తలు కొండబాబు, గాంధీ, పి.తాతా రావు, గ్రామస్థులు మర్రిశివ, జంపాలోవరాజు, నూకరాజు, పల్లిశివ, లాలంనాయుడు, రెడ్డినాయుడు, కొండబాబు, చిన్నమ్ములు, పిఆర్‌జెఇ రామకృష్ణ, ఇంజనీరింగుఅసిస్టెంటు సోమరాజు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి పనుల్లో పారదర్శకత పాటించాలి

## ఎన్ఆర్ఇజిఎస్‌పై ఎంపిడిఒ లాలంసీతయ్య రివ్యూ



కొయ్యూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న, అలాగే జరగనున్న జాతీయగ్రామీణ ఉపాధిహామీపనుల్లో పారదర్శకత పాటించాలని, పనులు ప్రయోజనకరంగా ఉండాలని ఎంపిడిఒ లాలంసీతయ్య సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని కార్యాలయంలో ఎన్ఆర్ఇజిఎస్ పనులపై రివ్యూ నిర్వహించారు. ఆధార్‌సీడింగ్, ఆధార్ ఆంథెంటికేషన్, ఎన్‌పిసిఐ మ్యాపింగ్, జాబ్‌కార్డులు తొలగింపబడటానికిగల కారణాలు, అక్టోబర్1నుండి పనుల ప్రారంభంపై, పేమెంట్లు తిరస్కరించబడుటపై, వ్యక్తిగతపనులు మరియు అంచనా జనరేషన్, అంగనవాడికేంద్రాల్లో ప్లాంటేషన్ తదితర అంశాలపై ఎన్ఆర్ఇజిఎస్‌కు చెందిన ఫీల్డుఅసిస్టెంట్లు, టెక్నికల్‌అసిస్టెంట్లు, ఇసిలు,ఎపిఒతో రివ్యూ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ–అర్హులైన ప్రతీఒక్కరు జాబ్ కార్డు కలిగిఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### వాలంటీర్ల భర్తీకై కార్యాలయంలో ఇంటర్వ్యూలు ...

కాగా మండలంలోని బకులూరు సచివాలయం పరిధిలోని ఒక వాలంటీరు, యు.చీడిపాలెం పరిధిలోని ఇద్దరు వాలంటీరుపోస్టుల భర్తీకిగాను బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ లాలం సీతయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలించారు. ఈ మూడుపోస్టులకు ముగ్గురు అభ్యర్థులుమాత్రమే ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యాలయం ఎఒ పాల్గొన్నారు.

# చెంగల పేరుకు పాయకరావుపేటలో ఒక బ్రాండ్!!

**మాజీ ఎమ్మెల్యే చెంగల బ్రాండ్ ఎన్నికలలో టికెట్‌కు ఉపయోగపడుతుందా!! లేక చెంగలను కేవలం ప్రచారానికే పరిమితం చేస్తారా!! పేట ఇన్‌చార్జ్‌గా చెంగలను ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం!!**

పాయకరావుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

చెంగల అంటే పాయకరావుపేటలో ఒకబ్రాండ్,, ఆయన 10సంవత్సరాలు పాయకరావుపేటలో టిడిపి ఎమ్మెల్యేగా పనిచేసారు. చెంగల పనిచేసిన కాలంలో ఇప్పటివరకూ పనిచేసిన ఏఎమ్మెల్యేలకు రానిపేరు ప్రతిష్టలు చెంగల సంపాదించుకున్నారు. ప్రజాసమస్యలపై పోరాటమే కాకుండా అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసెంబ్లీలో సైతం టిడిపికి మద్దతుగా చెంగల వ్యవహరించిన తీరు ఒక ప్రత్యేకత సంతరించుకుంది. టిడిపి అధికారం ఉన్నప్పుడు మంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు సైతం ఏర్పాటుచేయని విధంగా అతిపెద్దపార్టీ కార్యాలయం ఏర్పాటుచేసి చంద్రబాబు దృష్టిలో చెరగని ముద్రవేసుకున్నారు. అదేవిధంగా ఆసమయంలో ఏర్పాటుచేసిన హెట్రో డ్రగ్స్, బిఎంసి కంపెనీల వల్ల ఆయాప్రాంతాలలో ప్రజలకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు చెంగల దృష్టికి తీసుకురావడంతో ఆప్రాంత ప్రజలకు మద్దతుగా ఉద్యమాలు చేసిన నాయకుడుగా ఇటు టిడిపి అధిష్టానంలోనూ అటు ప్రజలలోనూ చెరగని ముద్రవేసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీకి సంభందం లేకుండా తనకంటూ కొంతమంది అభిమానులు తయారయ్యారు. అప్పట్లో హెట్రో, బిఎంసి కంపెనీల దగ్గర కొంత డబ్బులు డిమాండ్‌చేసి ఆడబ్బులు ఇవ్వకపోవడం వల్లే చెంగల ఉద్యమాలు చేపట్టారని ప్రతిపక్షాలు ఆనాడు చెంగలపై విమర్శలు చేసాయి. అయితే గ్రౌండ్ లెవెల్‌లో ఆయనపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం అవాస్థవమని అధికసంఖ్యలో ప్రజలు నమ్మారు. ఆరోజు ప్రజల పక్షాన పోరాడుతున్న చెంగలకు ఎదురుదెబ్బ తగిలింది. బీఎంసి ఫ్యాక్టరీ దగ్గర ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆప్రాంతవాసులు ఏర్పాటుచేసిన మీటింగ్‌లో చెంగల పాల్గొని మాట్లాడుతుండగా ఒక్కసారిగా మత్సకారులకు బిఎంసి వాళ్ళకు మధ్య ఘర్షణ జరిగింది. ఒక మత్సకారుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈకేసు అటు ఇటు తిరిగి చెంగల వెంకట్రావు ఆయన వర్గీయులపై పడటంతో అప్పట్లో టిడిపి అధిష్టానం చెంగలకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వనట్లు తెలిసింది. ఈనేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చెంగలకు అండగా నిలబడినట్లు ప్రచారం జరిగింది. దీంతో చెంగల తెలుగుదేశం పార్టీకోసం ఎన్నిపోరాటాలు చేసినా టిడిపి పార్టీ తనకు సఫోర్టింగ్‌గా నిలవలేదన్న అసహనంతో టిడిపిని విడిచే ఆలోచన పెట్టుకుని వైసిపిలో చేరారు. వైసిపిలో చెంగలకు ఆపార్టీ పెద్దపీట వేసింది. అప్పట్లో ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఉన్నప్పుడు ఎమ్మెల్యేతో పాటు ఇన్‌చార్జుగా చెంగలవెంకట్రావును నియమించింది. ఇది పార్టీచేసిన సాహసోపేతమైన నిర్ణయం. ఒక ఎమ్మెల్యే ఉండగా మరోవ్యక్తిని నియమించడం ఎవరూ సహించరు. దాన్ని అంతా వ్యతిరేకిస్తారు. అయితే పాయకరావుపేట నియోజకవర్గంలో చెంగలకు ఉన్నపేరు ప్రతిష్టలను బట్టి అప్పట్లో వైసిపి నేతలు కూడా సఫోర్టుగా నిలిచారు.



2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్లబాబూరావును కాదని చెంగలవెంకట్రావుకు అసెంబ్లీ టికెట్ వైసిపి అధిష్టానం ఇచ్చింది. అయితే చెంగల తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. తరువాత ఈయన మీద కేసులు రావడం, శిక్షపడటం అలా కొంతకాలం పార్టీకి దూరంగా ఉన్నారు. మళ్ళీ 2024 ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీచేసేందుకు సిద్ధం అవుతున్నారు. పాయకరావుపేటలో ఒకమంచి బ్రాండ్ ఇమేజ్ ఉన్న చెంగల వెంకట్రావుకు పార్టీలకు అతీతంగా తనకంటూ కొంతమంది ప్రత్యేక అభిమానులను సంపాదించుకున్నారు. చెంగలతో పాటు చాలామంది పాయకరావుపేట టికెట్‌కోసం ప్రయత్నిస్తున్నారు. గొల్లబాబూరావును కాదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వేరే వ్యక్తులకు టికెట్ ఇస్తారా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఒకవేళ ఇవ్వడం అంటూ జరిగితే ఒకటి రెండు నెలల్లో చెంగలకు ఇన్‌చార్జు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. మరి అధిష్టానం ఎమ్మెల్యే గొల్లబాబూరావునే 2024 ఎన్నికల రంగంలో ఉంచుతుందా,, లేక వేరే వారికి అవకాశం కల్పిస్తుందా అన్న విషయపై వేచిచూద్దాం.

# జెడ్పీటిసి గారూ.. బాగున్నారా మీరు..!

## దాడిలో గాయాలపాలైన వారా నూకరాజును పరామర్శించిన నేతలు



కొయ్యూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

జెడ్పీటిసి వారానూకరాజుగారూ, బాగున్నారా మీరు..అంటూ పలువురునేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఇటీవల దాడిఘటనలో తీవ్రంగాగాయపడి కోలుకుంటున్న జెడ్పీటిసిని పరామర్శిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం ఎంపిపి బడుగురమేష్, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, సచివాలయ మండలకన్వీనర్ బండిసుధాకర్, వైసిపి సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, సర్పంచులఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబరు నీలాపుసూరిబాబు, సర్పంచులు నత్తూరు సోమన్న దొర, కోడారాజుబాబు, పొట్టికశ్రీను, జంపా రాజ కుమారి, కార్యకర్తలు పెట్లగాంధీ, పి. తాతారావు తదితరులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటిసి వారానూకరాజు గాయాలనుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఎంతో అభినందనీయం..హెచ్‌డబ్ల్యుఓ ఉదారతాభావం!

## విద్యార్థులకు రూ.10వేల సొంత ఖర్చుతో క్రీడా సామాగ్రి అందజేత



కొయ్యూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

తమ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని భావించిన ఓ హాస్టల్‌వెల్ఫేర్‌ఆఫీసర్ తన సొంతసొమ్ముతో విద్యార్థులకు క్రీడాసామాగ్రి ఏర్పాటు చేసిన అరుదైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలకేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల బాలురు–2 కుచెందిన హెచ్‌డబ్ల్యుఓ దుమంతి వేణుగోపాల్ తన సొంతసొమ్ము రూ.10వేలు వెచ్చించి క్రీడాసామాగ్రి కొనుగోలుచేసారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దట్టెంబాలమురళీకృష్ణ చేతులమీదుగా విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్‌కిట్లను అందింపజేసారు. హెచ్ డబ్ల్యుఓ వేణుగోపాల్‌కు విద్యార్థులు ధన్యవాదాలు తెలపగా, హెచ్‌ఎం మురళితో పాటు పలువురు సిబ్బంది హెచ్‌డబ్ల్యుఓ దుమంతి వేణుగోపాల్ ఉదారతాభావాన్ని అభినందిస్తున్నారు.

# పిహెచ్‌సిల అభివృద్ధి కమిటీ సమావేశం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి, లాగరాయి పిహెచ్‌సిల అభివృద్ధి కమిటీ సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన బుధవారం రాజవొమ్మంగి పిహెచ్‌సిలో జరిగింది. పిహెచ్‌సిల ప్రగతి, వైద్యసేవలుపై డా.సుజి, డా.రవీంద్రలు వెల్లడించారు. జెడ్డంగి ఆసుపత్రి ఆవరణలో చేతిపంపు, ల్యాబ్‌ఏజెంట్, ఇన్వయిటరు, మందుల సమస్యలను డా.సుజి కమిటీ దృష్టికి తెచ్చారు. లాగరాయి పిహెచ్‌సిలో సమస్యలను డా.రవీంద్ర వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ విజయవంతానికి అందరూ కృషి చేద్దామని యంపిపి వెంకటలక్ష్మి అన్నారు. మందులు సమస్య పరిష్కారానికి హెచ్‌డియస్ నిధులు నుండి కొనుగోలు చేయాలన్నారు.ఆసుపత్రుల్లో సమస్యలు వస్తే కమిటీ దృష్టికి తీసుకుని రావాలని జెడ్‌పిటిసి జ్యోతి అన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి ముందు వచ్చి వైద్యసేవలు పొందితే అందిస్తున్న సౌకర్యాలు, వైద్యసదుపాయాలు, ప్రోత్సాహం, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా సురక్షితంగా ఇంటికి చేర్చడం వంటి కార్యక్రమాలపై గ్రామాల్లో వైద్యసిబ్బంది ద్వారా మరింత అవగాహన పెంపొందించాలని జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. గర్భవతులు అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా ఇంటికే అందిస్తున్న పోషక విలువల వస్తువుల కిట్లు, వారి సేవలను వైద్యసిబ్బంది పరిశీలన చేయాలని లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, సవిరాల చంద్రుడు, వైసిపి నాయకులు కనిగిరి వీరబాబు, డా.సుజి, డా.రవీంద్ర, డా.ఉషశ్రీ, సిహెచ్‌ఓలు దైవకృపాచార్యులు, పద్మావతి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్లు మణిదీప్, సుకుమార్, హెచ్‌వి భూముల రమణ, హెల్త్ అసిస్టెంట్లు సాగిన లక్ష్మయ్య, కంచెం శ్యామూల్ పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తుల అమ్మకాలను పెంచాలి : జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం మేనేజర్ విజయలక్ష్మి అద్యక్షతన సేల్స్‌మెన్లు, సేల్స్‌ఉమెన్లు, డీలర్లుతో సమావేశం జరిగింది. ఈసందర్బంగా మేనేజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జిసిసి ఉత్పత్తులు అయిన సబ్బులు, షాంపూలు, కారం, కొండచీపుర్లు ఇలా ప్రతీ ఉత్పత్తుల అమ్మాకాలను పెంచి జిసిసి అభివృద్ధికి కృషి చేయాలని మేనేజర్ విజయలక్ష్మి సూచించారు. డిపోలు ద్వారా గృహ అవసరాల వినియోగసామాగ్రి అమ్మకాల లక్ష్యంపూర్తి చేయాలని మేనేజర్ వెల్లడించారు. ప్రతీ డిపోవద్ద అటవీ ఫలసాయం కొనుగోలు చేసేలా సిద్ధం కావాలన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌండెంట్ గౌరమ్మ, గోడౌన్ సూపరిండెంట్ ఆర్ .శ్రీనివాసరావు, సేల్స్‌ఉమెన్లు దళే మాతయ్యమ్మ, ప్రమీలారాణి, లోసుల లక్ష్మి, చిన్నయ్య, గౌడౌను డిఇఓ అపర్ణ, టైపిస్ట్ వీరభద్రరావు, డీలర్లు గోము గంగ, కోసూరి శివ, బచ్చలి సౌజన్య, గుమ్మడి రాజకుమారి, అమ్ములు సీత, పొత్తూరి దేవయ్య, ముర్లం మంగారావు, జి.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఆదుకోవడమే వైఎస్సార్ బీమా పథక లక్ష్యం

## సర్పంచుల సమైఖ్య అధ్యక్షులు కె.మురళీకృష్ణ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

కుటుంబ యజమాని మరణిస్తే వారి కుటుంబాన్ని బాసటగా ఆదుకోవడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పధకమే వైయస్ఆర్ భీమా అని రాజవొమ్మంగి మండల సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన దుక్కరి గుర్రాజు అనే వ్యక్తి మరణించడం జరిగింది. బుధవారం చిన్నయ్యపాలెంలో మరణించిన గుర్రాజు భార్య అప్పలకొండకు భీమా తక్షణ సహాయంలో రూ.10 వేలు నగదుని సర్పంచ్ మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ అందించారు. మిగతా రూ.90 వేలు కూడా అందించడం జరుగుతుందని జెడ్డంగి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మాడెం ఆనంద్‌కుమార్ అన్నారు. భీమా ప్రీమియం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని యంపిటిసి అచ్చియ్యమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, కానెం బాబ్జీ, మోహిని, వలంటీరు లోవకుమార్, వెలుగు విఓఏ కోపూరి శ్రీను పాల్గొన్నారు. రాజవొమ్మంగి రవీంద్రనగర్‌కు చెందిన వెచ్చెం శ్రీనివాస్ ఈనెల 22 తేదీన మరణించడం జరిగిందని వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్ అన్నారు. మరణించిన శ్రీనివాస్ భార్య నాగలక్ష్మికి బుధవారం వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్ రూ.10వేలుని అందించారు.

## తొలగించబడిన 13వేల ఉపాధి హామీ జాబ్‌కార్డులపై

# ఇంటింటా సర్వే చేయండి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో ఉపాధిహామీ పధకంలో 2007సం. నుండి నేటి వరకూ పనుల కోసం జాబ్‌కార్డులను పొందిన పిదప తొలగించబడిన 13,500 జాబ్‌కార్డులపై ఇంటింటా సర్వే చేసి నివేదికను ఇవ్వాలని ఫీల్డ్‌అసిస్టెంట్లుకు రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో ఫీల్డ్‌అసిస్టెంట్లు, టిఏలకు సమావేశం ఏపిఓ సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ఇంటింటా సర్వేలో జాబ్‌కార్డు తొలగించబడినవారు తిరిగి పనులకు వస్తారా లేదా వివరాలపై నివేదికను ఇవ్వాలన్నారు.ఉపాధిహామీ వేతనదారుల సంఖ్య 2,700 పూర్తి కావాలన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానంలో ఇంకా 210 మందికి చేయాల్సి ఉందన్నారు. బ్యాంక్ ఎన్‌పిసిఐ లింక్ చేయాల్సిన 678 మందిని బ్యాంక్‌లకు తీసుకుని వెళ్ళి ఆన్‌లైన్ పని పూర్తి చేయించాలని యంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు దుర్గశ్రీను, పెంటన్నదొర, లక్ష్మమ్మ, లోవకుమారి, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నలుగురు వాలంటీర్లకు ఎంపిక ధృవపత్రాల పంపిణీ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో కింద్ర, గడుఒకుర్తి పంచాయితీల్లో ఎంపికయిన కింద్ర పంచాయతీకి చెందిన కాకర సింహాచలం, కె.గంగా భవాని, గడుఒకుర్తి పంచాయితీకి చెందిన మైలబోయిన శివకుమార్, గోరా బాలరాజులకు ఎంపిక ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. ప్రభుత్వ పధకాలను ప్రతీ ఇంటా అందించడంలో వలంటీర్లు కీలకమని యంపిపి వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు సవిరాల చంద్రుడు, కొంగర మురళీకృష్ణ, మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, ఆగూరి శుభలక్ష్మి, వైసిపి నాయకులు కనిగిరి వీరబాబు పాల్గొన్నారు.

# బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మణుగుల శివదుర్గ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు బొంకు ఎర్రాశాస్త్రి తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హెచ్.ఎం ఎర్రాశాస్త్రి మాట్లాడుతూ ఈనెల 26 తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల అనపర్తిలో స్కూల్ గేమ్స్ పేడరేషన్ ఆఫ్ ఇండియా వారు అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారన్నారు. ఆపోటీల్లో ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు శివకృష్ణ ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు విద్యార్థితో బాటు శిక్షణ ఇచ్చిన పిడి ధర్మరాజు, పిఇటి కె.రాంబాబులను అభినందించారు. వచ్చే నెలలో జరిగే పోటీల్లో శివదుర్గ ప్రతిభ చాటాలని ఆశాభావాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేసారు. హెచ్‌ఎం ఎర్రాశాస్త్రి, ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, దుంపా వరప్రసాద్, కోటేశ్వరరావు, విజయబాబు, సతీష్, పాండురంగస్వామి, పాపారావు, విశ్వనాథరెడ్డి, వార్డెన్ రాజుబాబు, పిడి ధర్మరాజు, పిఇటి రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలకేంద్ర వినాయక గర్భగుడిలో అన్నసంతర్పణ

## పెద్దఎత్తున అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు



కొయ్యూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

బుధవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలోని వినాయకగర్భగుడిలో వినాయకచవితి సంధర్భంగా ఉత్సవ కమిటిసభ్యులు భారీఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి గ్రామంనుండేకాక చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెత్తఎత్తున భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ, ఉత్సవకమిటి సభ్యులు అనిశెట్టి రమణ, అరుణఫోటోస్టూడియో బుజ్జి, కరాచి రామకృష్ణ,గూడెపుశేషు, కొంకుపూడికిరణ్, జెరాక్స్ ఆనంద్, కారుకొండచంటి, కాశిపుగోవిందు, గల్లా హరీష్,రాజా, కారుకొండలీల,బాచి, బగ్గుచంద్రరావు తదితరులు, మహిళలు సహాయసహకారాలు అందించారు. కాగా గురువారం భారీఎత్తున నిమజ్జనూరేగింపు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జగన్నన ఆరోగ్య సురక్ష మండలస్థాయి సమావేశం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్షపై వైద్యులు, వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులుతో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్బంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారధులు కూడా జగన్నన సురక్ష సర్వేలో పనిచేయడం జరుగుతుందన్నారు. జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ విజయవంతానికి కలిసికట్టుగా పనిచేద్ధామన్నారు. యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఇంటింటా సర్వే పూర్తి అవుతుందన్నారు. సిడిపిఓ యల్.దేవమణి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షపై అంగన్‌వాడీ కేంద్రాలు పోషకాహారం పొందుతున్న వారందరికీ తెలుపుతామన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ఐదు దశల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. వలంటీర్లు, గృహసారధులు సర్వే, జియోటేకింగ్ జరుగుతుం దన్నారు. ఎఎన్‌ఎమ్‌లు, యంపిహెచ్ఇఓ, ఆశవర్కర్లు బిపి, సుగర్, ఇతర రక్త పరీక్షలను చేసి జ్వరపీడితులు ఉంటే పిహెచ్‌సిలకు తరలిస్తారన్నారు. మెడికల్ క్యాంపు, సమయం తెలుపుతుందన్నారు. వైద్యశిబిరాలకు వచ్చే దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని మెరుగైన వైద్యానికి తరలించి వారికి వ్యాధి పూర్తిగా తగ్గే వరకూ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుం దన్నారు. లాగరాయి పిహెచ్‌సి డా.రవీంద్ర జగనన్న ఆరోగ్య సురక్షపై వివరించారు. అక్టోబరు 3తేదీన శరబవరంలో మొట్టమొదటిగా వైద్యశిబిరంతో ప్రారంభమవుతుందని యంపిడిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సిడిపిఓ యల్. దేవమణి, డా.సుజి, డా.రవీంద్ర, డా.ఉషశ్రీ, మండల విద్యాధికారి.2 టి.సూరయ్యరెడ్డి, మండల వైస్‌యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, వైసిపి నేతలు దాట్ల వెంకటేష్‌రాజు, కనిగిరి వీరబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, సిహెచ్‌ఓలు దైవకృపాచార్యులు, పద్మావతి, హెచ్‌విలు రమణ, లక్ష్మమ్మ, చిన్నయ్యమ్మ పాల్గొన్నారు.

## సంజ్ఞభాషపై అవగాహనతో కేఎఫ్‌సి తన ఐకానిక్ బకెట్

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు మనకు ప్రతీసారి పదాలు అవసరమని ఎవరు చెప్పారు? కొన్ని సార్లు దీనికి ఒకసంజ్ఞ మాత్రమే సరిపోతుంది త్వరలో ఆచరించుకోనున్న అంతర్జాతీయ సంజ్ఞ భాషల దినోత్స వాన్ని పురస్కరించుకుని కెఎఫ్‌సి ఇండియా భారతీయ సంజ్ఞల భాషపై అవగాహన పెంచేందుకు తన అత్యంత విలక్షణమైన బ్రాండ్ ఆస్తి ఐకానిక్ బకెట్ ను ఉపయోగిస్తోంది. ప్రత్యేకంగా రూపొందించినసైన్ లాంగ్వేజ్ బకెట్ సాధారణంగా ఉపయోగించే పదాలు, పదబంధాల దశల వారీ విజువల్ ట్యుటోరియల్‌లను అందిస్తోంది. కెఎఫ్‌సి ఇండియా పార్ట్ నర్ కంట్రీస్ సీఎంఒ అపర్ణా భావల్ మాట్లాడుతూ మా వ్యవస్థాపకుడు కల్నల్ సాండర్స ప్రతి ఒక్కరికీ తన టేబుల్‌పై సీటు ఉందని చెప్పిన మాటలు అనుసరించిన విలువలు నమ్మకాలు నేటికీ మాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. సంజ్ఞా భాషల దినోతసవాన్ని ఆచరించేందుకు ముందస్తుగా మేము నిజంగా మమ్మల్ని మేము నిజంగా సవాలు చేసుకోవాలననుకుంటూ వినియోగదారుల కోసం సైన్ లాంగ్వేజ్ అందుబాటులోకి తీసుకురావాలని కోరుకున్నాము. మేము సైన్ లాంగ్వేజ్ మా అతిపెద్ద అత్యంత విలక్షణమైన బ్రాండ్ అసెట్ బకెట్‌ని తీసుకువచ్చాము అన్నారు.

## టీచర్‌గా మారిన ఎంపీపీ సూరిబాబు



అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు బుధవారం మాథ్స్ టీచర్ గా మారారు కాసేపు రాజకీయ నాయకుడి అనే విషయాన్ని పక్కన పెట్టి పిల్లలకు లెక్కల్లో ఉన్న సామర్థ్యాలను అంచనా వేసే ప్రయత్నం చేశారు. కూడికలు బాగాహారాలు ఇస్తునే రీజనింగ్‌కు సంబందించి పలు ప్రశ్నలు కూడా విద్యార్థులకు సంధించారు. ఇదంతా....అనకాపల్లి మండలం కోడూరు సచివాలయం పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ బుధవారం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాసరావు, వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెదమడక సంపత్ వినాయకుని దర్శించుకున్న జోనల్ జడ్జ్ పొందూరు సింహాచలం

అగనంపూడి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు పెదమడక శ్రీసంపద వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వినాయక నవరాత్రులు మహోత్స వాలు ముగింపు సందర్భంగా పొందూరు సింహాచలం శ్రీ వినాయకుని దర్శినం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వేదిక మీద పొందూరు సింహాచలం నీ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంత భక్తి శ్రద్ధలతో వనిఆయక పూజలు చేయడం గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. 79, 85వ వార్డుల అనుసంధానంగా ఉన్న అగనంపూడి అభివృద్ధికి ప్రతేయక చర్యలు తసీఉకుంటున్నామని వీధిలైట్ల సమస్యపై కొత్తగా కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని త్వరలో వీధిలైట్లసమస్య పరిష్కరం జరుగుతుందన్నారు. పక్కనున్న ట్రానా స్పరం కి జివిఎంసీ కళ్యాణమండపం పరిధిలో ఏర్పాటు కు అనుమతి ఇస్తానని దువ్వాడ రైల్వే స్టేషన్ నుంచి అగనంపూడి జాతీయ రహదారి వరకు లైటింగ్ ప్రతిపాదన చేశామని ఇచ్చట అపస్కృతిగా ఉన్న రోడ్ల డ్రైనేజీలు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని అన్నారు. స్వచ్ఛ పర్వేక్షణకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మహాఅన్నసమారాధన ప్రారంభించడం జరిగింది. సుమారు 5వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈసంపత్ వినాయక ఆలయ కమిటీ అధ్యక్షులు మోటూరు వెంకటరమణ, సభా అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆలయ కమిటీ ప్రతనిధులు మడుగుల నర్సింగరావు విందుల నారాయణరావు మజ్జి శ్రీను వంకర రాము ఎల్వి రమణ దుల్ల రామానాయుడు పట్టా రామ అప్పారావు, కొలిపాక అప్పారావు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. సాయంకాలం శ్రీ వినాయకుని గ్రామ పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేయడం జరిగింది.

## విస్తరణ దిశగా ఎస్ఎంఎఫ్ జీ గృహ శక్తి ప్రణాళికలు

అల్లిపురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అందుబాటు ధరల గృహ ఋణ కంపెనీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి ఏలూరులో తమ మొదటి శాఖతో ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించింది రాష్ట్రంలో సంస్థకు 9వ శాఖ ఏపీ రాష్ట్రమంతటా ఈ విస్తరణ రాష్ట్ర మంతటా వీలైనంత ఎక్కువ మంది కి సరసమైన ధరల్లో గృహాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంస్థ దృఢమైన లక్ష్యం ను ప్రదర్శిస్తుందని ఎస్ఎంఎఫ్ జీ గృహశక్తి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాట్కర్ చెప్పారు. తమ విస్తృతమైన అనుభవం బలమైన పేరెంటేజ్, దేశవా ్యప్తంగా డిస్ట్రిబ్యూషన్ బలమైన రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌తో గృహాభివృద్ధి , విస్తరణ తోపాటు తనఖా రుణాలు మధ్యస్థాయి డెవలపర్‌లకు కొత్త లేదా పున: విక్రయం నిర్మాణ ఫైనాన్స్ కోసం రుణాలు సమా విస్తృతమైన రుణాల పోర్ట్ ఫోలియోను కలిగి వుందని తెలిపారు.

## ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారుల దృష్టి

**-జిల్లా రెవెన్యూ అధికారి కె . మోహన్ కుమార్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన చాంబర్ లో వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తేదీ జనవరి 6, 2023, నుంచి అక్టోబర్ 26 2023 నాటికి చేర్పులు 1,43,468 తొలగింపులు 1,23,829 మార్పులు 1,02,471 జరిగాయని తెలిపారు. ఎన్నికల కమిషన్ తేదీ 2023అక్టోబర్ 17 ప్రచురించవలసిన ముసాయిదా వాటర్ జాబితాను అక్టోబర్ 27 2023కు మార్చబడినదని తెలిపారు. ప్రతివారం ఓటర్ జాబితాలో చేర్పులు తొలగింపులు, మార్పులు సమాచారాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయడం తోపాటు బిఎల్ వో యాప్ నందు నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన అర్హులైనవారికి ఓటరు జాబితాలో చేర్చుటకు అన్ని రాజకీయ పార్టీ లు సహకరించాలని కోరారు. అనంతరం రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు తలెత్తిన సందేమాలను జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌రావు నివృత్తి చేశారు. కృష్ణకాంత్ ఎస్ సుధాకర్, కె ఎం. రాజు, ఏ దాలిరాజు, కె గోపాల్‌రెడ్డి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ పాల్ కిరణ్, మూర్తి పాల్గొన్నారు.

## హనుమంతువాకలో వ్యక్తి అదృశ్యం

ఆరిలోవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

ఆరిలోవ హనుమంతవాకలో నివాస ముంటున్న గౌరంగ్ పొలమ్(52) అనే వ్యక్తి ఈ నెల 15వ తేది నుండి కనబడుటలేదని తన కొడుకు సంతోష్ పొలమ్ ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశాడు. ఇంట్లో తగదాలు కారణంగా కుటుంబసభ్యులతో గొడవ పడి ఇంటి నుండి వెళ్ళిపోయిన వ్యక్తి ఇప్పటి వరకు తిరిగిరాకపోవడంతో బంధువులకు, స్నేహితుల ఇళ్ళలకు వేతికిన ఆచూకీ లభించలేదని, దీంతో ఈ నెల 25వ తేదిన కొడుకు సంతోష్ పొలమ్ పిర్యాధి మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎవరికైనా పొలమ్ ఆచూకీ తెలిస్తే ఆరిలోవ పోలీసులకు సమా చారం అందించగలరని పోలీసులు తెలిపారు.



## జర్నలిస్ట్‌లకు ఇళ్ళ స్థలాల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**-వినతిపత్రం అందజేసిన వీఏడబ్ల్యూజేహెచ్ సొసైటీ ప్రతినిధులు**

**-ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు కె రాఘవేంద్రరెడ్డి , అధ్యక్షులు బి. రవికాంత్ కోరారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఈమేరకు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2006 నుంచి 2023వరకు అక్రెడిటేషన్ కలిగిన త్రి ఒక్కరికి ఇళ్ల స్థలాలివ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తామంతా ఒక సొసైటీగా ఏర్పాటయ్యామని తెలిపారు. 18ఏళ్లుగా విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదన్నారు. సుదీర్ఘ కాలంగా ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్న తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సొసైటీ ప్రతినిధులు వినతిపై కలెక్టర్ సానుకాలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ సలహాదారు పి సత్యనారాయణ, ఉపాద్యక్షులు కె పరశురాం డి మురళీకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు ఎస్ అనురాధ, ఎం చిట్టిబాబు, బందరు శివప్రసాద్, పి శ్రీనివాసరావు, యు వి భాస్కర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ ఏ రావు, బొప్పన రమేష్, కోశాధికారి ఆలపాటి శరత్‌కుమార్, సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అధ్యక్షత వహించారు. కళాశాలలో తెలుగు విభాగం ఈకార్యక్రమం నిర్వహించింది. జాషువా కలం పదునైనదని జాషువా పద్యాలు ప్రజలు నాలుకలపై నిరంతరం నాట్యం చేస్తాయని అస్పృశ్యత నివారణకు జాషువా కవిత ్వం ఆయుధంగా చేసుకనొ సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. తెలుగు విభాగాధిపతి డా. ఆర్ కుసుమ కుమారి మాట్లాడుతూ జాషువా బహుముఖ ప్రజ్ఞావంతుడైన కవి అని దేశాభిమానం రాష్ట్రాభిమానం స్వాతంత్రోద్యమం మొదలగు విభిన్నమైన అంశాలపై ప్రతిభావంతమైన పద్యరచన చేశారని పేర్కొన్నారు. తెలుగు అధ్యాపకుడు డా. పి గోపాల నాయుడు మాట్లాడుతూ కష్టజీవి కి జరిగిన అన్యాయాన్ని కుల వర్గీకరణ వల్ల కొంత మంది నష్టపోయిన విధానాన్ని జాషువా పద్యాలలో ఆవిష్కరించారు. సంస్కృత విభాగాధిపతి డా. పోలా ఉమా మహే శ్వరరావు ఐ క్యూ యే సి కోఆర్డినేటర్ డా. కె రవిబాబు, అధా ్యపకులు, డా. పి పద్మప్రియ, డా. రామకృష్ణ, డా ఎస్ వి రామారావు, డా. జి విజయప్రతాప్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రబాబుపై అక్రమ కేసులు నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**-పాల్గొన్న బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా పెందుర్తి నియోజకవర్గం సాలాపువానిపాలెం గ్రామం 84వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సాలాపు మోహన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులుతో సైకో ముఖ్యమంత్రి పోవాలి సైకిల్ రావాలి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు ఎత్తివేయాలని నినాదాలు చేస్తూ గ్రామంలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలన హిట్లర్ పరిపాలన తలపిస్తుందని అక్రమ కేసులుతో చంద్రబాబు ని అరెస్టు చేయడం దేశప్రజలే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ సైకో పాలన ఖండిస్తున్నారని చంద్రబాబు వెంటే ఉంటుందని త్వరలోనే బాబు స్వచ్ఛమైన నాయకునిగా వస్తారని అన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో రాష్ట్ర ఎంతో అభివృద్ధి చెందిందని ఈ జగన్‌రెడ్డి పాలనలో చట్టాలను సీఎం చుట్టాలుగా మార్చి వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయడం రాక్షస పాలనకు నిదర్శమని అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, బొలిశెట్టి శ్రీనివాసరావు, సలాపు మోహన్, తలారి లక్ష్మీప్రసాద్, గొర్లి గోవింద, సాలాపు చినవెంకటరమణ, సాలాపు శ్రీనివాసరావు, శివదానబోయిన నీలకంఠరావు, మదంశెట్టి సూరిబాబు గొల్లవిల్లి రాజు, గుమ్మాల రాము సాలాపు సత్యనారాయణ, కోన సన్యాసిరావు, తాతారావు, ముదపాక లక్ష్మణరావు, సాలాపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు

**-జిల్లా పర్యాటక అధికారి అశోక్**

అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా పర్యాటక అధికారి అశోక్ తెలిపారు బుధవారం ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా పట్టణంలోని హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో స్వదేశ్‌దర్శన్ పథకం ఏపీలోని బౌద్ధ సర్క్యూట్‌ల అభివృద్ధి కింద అనకాపల్లి జిల్లా బొజ్జన్న కొండ శంకరం వద్ద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాక సవరించిన ప్రాజెక్ట్ వ్యయం రూ. 732.49 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు.

కొండకర్ల ఆవ, బొజ్జన్న కొండ, ఏటికొప్పాక ఉప్మాక వెంకటేశ్వర ఆలయం పంచదార్ల అనకాపల్లి నూకాలమ్మ, మాడుగుల మెదకొండమ్మ, చోడవరం ఆలయాలు సముద్రతీర బీచ్ లు మొదలైన ఆధ్యాత్మిక ఆహ్లాదకరమైన ప్రదేశాలు ఉన్నాయని చెప్పారు పర్యాటక రంగ అభివృద్ధికి ఈవెంట్‌లు పండుగలను నిర్వహించడం టూరిజం పాలసీ 2020-25ని పునర్నిర్మించడం పెట్టుబడి అవకాశాలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో టూరిజం ప్రగతికి ఏపీ టూరిజం ట్రేడ్ ఫశ్రీసిలిటేషన్ పోర్టల్ 2020ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

## ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు

జగదాంబ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



రైల్వే న్యూకాలనీ పరిధిలో గల సుబ్బలక్ష్మి నగర్లో వేంచేసియున్న శ్రీచింతామణి గణపతి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా వేడుకగా ౦రపదాయరీతిలో నిర్వహించిన వినాయక చవితి మహోత్స వాలు బుధవారం ఉదయం ప్రత్యేక అర్చనలతో ఘనంగా ముగిసాయి. మంగళధ్వని వేదమంత్రాలతో ఆలయ అర్చకులు ప్రసాద్‌శర్మ శ్రీచింతామణి గణపతికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు ప్రము ఖన్యాయవాది సివిఎస్ఎల్ రాజు, ఆధ్యాత్మికవేత్త ఎంవి. రాజశేఖర్, స్థానిక భక్తులు హాజరయ్యారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## ఈటెస్వామిదాసు వ్యాఖ్యలను ఖండించిన వైఎస్సార్సీపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ

జగదాంబ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



కర్నూలులో తెలుగుదేశం క్రిస్టియన్ మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామిదాసు ముఖ్యంత్రి వైయస్ జగన్మోహనరెడ్డిక వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర క్రిస్టియన్‌మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపుజాన్‌వెస్లీ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం లలితానగర్‌లో గల ఆయన క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు క్రైస్తవులకుచేసేందేమి లేదని, నంద్యాలలో ఉప ఎన్ని సందర్భంగా ముస్లింల ఓట్లకోసం మనారీట శాఖమంత్రనిఓడిపోఒవడానికి ఆరునెలల ముదు నియమించడం జరిగిందన్నారు. అధేవిధంగా ఎపి క్రిస్టియన్ మైనారీట ఫైనాన్స కారొపరేషన్‌చైర్మన్‌ను నాలుగుసంవత్సరా తొమ్మిది నెలల కాలంలో నియమించలేక 2019 జనరల్ ఎలక్షన్స్ కుమూడు నెలల ముందు డైరెక్టర్లతో, బోర్డునునియమించకుడా చైర్మన్‌ను మాత్రం నియమించి చేతులు దులుపుకున్న అసమర్ధ ప్రభుత్వంచంద్రబాబునాయుడుదన్నారు. 2019లో జగన్మోహన్‌రెడ్డ ముఖ ్యమంత్రి అయిన తర్వాత భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మైనార్టీకి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి, అధికాంలోకి వచ్చిన వెంటనే క్రిస్టియన్‌మైనార్టీ ఫైనాన్స్ కార్పరేషన్‌చైర్మన్, డైరెక్టర్లనునియమించి క్రైస్తవులకు మైనార్టీలక న్యాయం చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని మీరు తెల్సు కోవాలన్నారు. తననాలుగు సంవత్స రాల కాలంలోనేక్రస్తవులకు ఎన్నో రకాలుగా మేలు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నంతకాలంలో 150 కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేదని, అలాంటిది జగన్మోహనరెడ్డి ఈ నాలుగుసంవత్స రాల కాలంలోనే 400 కోట్ల రూపాయలు క్రైస్తవుల సంక్షేమనికి వెచ్చించారన్నారు. కులాలు, మతాలకు అతీతంగా, ప్రాంతాలకతీతంగా జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వా మ్యానికి నిలువెత్త నిదర్శనంగా తనపరిపాలనను అందిస్తునా న్నరన్నారు. హిందూ దేవాయాల్లో పూజారులు, మసీదులలో ఇమాములు, మౌజములతోపాటు క్రైస్తవ సంఘ కాపరులకు కూడా 5000 రూపాలుగౌరవ వేతనాన్ని ఈ భారతదేశంలో ఎవరూ అందించే విధంగా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇవ్వలేదని, అది ఇక్కడ జరుగుతుందని గుర్తు చేసారు. స్కిల్‌డెవలప్‌మెటంట్ స్కాంలో రిమాండ్‌ఖైదీగా ఉన్నచంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులు , తెలుగుదేశం నాయకుఉ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టే విధంగా హింసను ప్రేరేపించి సంఘ విద్రోహశక్లుఉగా తయారయ్యారనిచట్టం ముందు అందరూ సమానమేనని తెల్సుకుని చట్బద్ధంగాతమ నిజాయితీని నిరూపించుకుని ప్రజల ముందుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మరల రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని డా.జాన్‌వెస్లీ పేర్కొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I,PERICHERLA BHASKAR RAJU S/o LATE P V G K RAJU R/o 1-2/1 Reddy Street,Near Ramalayam, Baji Junction, Gopalapatnam (Rural), Vishakhapatnam, Andhra Pradesh, have Changed my minor daughter's name about 13 years, from PERICHERLA SRI SAHASRA KEERTHANA DEVI TO PERICHERLA SAHASRA.

(Ro.No.28464)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**విశాలాక్షినగర్ బ్రాంచ్ - 15461**

బివిఆర్ కాంప్లెక్స్, రామాలయం ఎదురుగా, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530043, ఫోన్: 0891- 2546820. ఇ-మెయిల్ ఐడి: ubin0815462@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1). శ్రీ బెహరా కృష్ణ ప్రసాద్, డి.నెం. 39-11-76/2/1, ఫ్లాట్ నెం. 903, 9వ అంతస్తు, మెలోడిక, కప్పరాడ, మురళీనగర్, విశాఖపట్నం. (2) శ్రీమతి బెహరా ధనలక్ష్మి (సహ-ఋణగ్రహీత) మరణించినారు, ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు: 2.1. శ్రీ బెహరా కృష్ణ ప్రసాద్ (భర్త), డి.నెం. 39-11-76/2/1, ఫ్లాట్ నెం. 903, 9వ అంతస్తు, మెలోడిక, కప్పరాడ, మురళీనగర్, విశాఖపట్నం, 2.2. బెహరా రిషి కుమార్ (కుమారుడు), డి.నెం. 39-11-76/2/1, ఫ్లాట్ నెం. 903, 9వ అంతస్తు, మెలోడిక, కప్పరాడ, మురళీనగర్, విశాఖపట్నం.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాలాక్షి నగర్ బ్రాంచ్ నందలి శ్రీ బెహరా కృష్ణ ప్రసాద్ అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది 30.08.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 30.08.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 37,68,245.11 (అక్షరాల ముప్పై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మరియు పదకొండు పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 35,00,000/- | రూ. 37,68,245.11 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 37,68,245.11 (అక్షరాల ముప్పై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మరియు పదకొండు పైసలు) మరియు తేది. 31.08.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

(రిజిస్టర్డు సేల్ డీడ్ నెం. 1632/2018 ప్రకారం బెహరా కృష్ణ ప్రసాద్ పేరున గల ఆస్తి). విశాఖపట్నం, ద్వారకానగర్ జాయింట్ ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కప్పరాడ గ్రామం, సర్వే నెం. 3/4 భాగం, మొత్తం 4452.11 చ॥గ॥లు లేదా 3722.54 చ॥మీ॥ విస్తీర్ణంలో 1973 చ॥గ॥లు లేదా 1649.68 చ॥మీ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 24 చ॥గ॥ లేదా 20.06 చ॥మీ॥ వాటాతో సెమీ కమర్షియల్ & సెమీ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, "మెలోడిక" 9వ అంతస్తులో ప్లింత్ ఏరియా 1200 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలు కలుపుకొని), సెల్లార్‌లో కారు పార్కింగ్ 100 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 903. మొత్తం స్థలం విస్తీర్ణం 4452.11 చ॥గ॥ హద్దులు: తూర్పు: బొత్స స్క్వేర్, దక్షిణం: ఎన్‌హెచ్-16 హైవే (మునుపు ఎన్‌హెచ్-5), పడమర: డ్రెయిన్‌తో రోడ్డు, ఉత్తరం: దిలేశ్వరరావు మరియు కృష్ణారావు స్థలం. మొత్తం విస్తీర్ణం 1973 చ॥గ॥ లోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ "మెలోడికా" కు హద్దులు: తూర్పు: బొత్స స్క్వేర్ కాంప్లెక్స్, దక్షిణం: కమర్షియల్ టవర్ "ఎగ్జోటికా", పడమర: డ్రెయిన్‌తో రోడ్డు, ఉత్తరం: దిలేశ్వరరావు మరియు కృష్ణారావు స్థలం. 9వ అంతస్తులోని ఫ్లాట్ 903కు చ॥గ॥ హద్దులు : తూర్పు: శూన్యాకాశం తరువాత ఫ్లాట్ నెం.902, దక్షిణం: కమర్షియల్ టవర్ "ఎగ్జోటికా", పడమర: శూన్యాకాశం తరువాత ఫ్లాట్ నెం.904, ఉత్తరం: ఉమ్మడి వరండా.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 30.08.2023, స్థలం: విశాఖపట్నం | సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## టిడిపి రాష్ట్ర మహిళా నేత అనితను అభినందించిన టీడీపీ నాయకులు....



నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర రాజకీయ పరివేక్షణ కమిటీ సభ్యురాలుగా టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నియామకాన్ని హర్షించిన టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం శ్రేణులు ఆమెను బుధవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర టీడీపీ యాక్షన్ కమిటీ సభ్యురాలుగా నియమించిన చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వంగలపూడి అనిత గతంలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా రాష్ట్ర టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలుగా అనేక పదవులు కల్పించి ఇప్పుడు మళ్ళీ టీడీపీ యాక్షన్ చోటు కల్పించి నియోజకవర్గానికి ఉన్నత స్థానం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని నియోజకవర్గంలో పై ఆయనకున్న నమ్మకాన్ని 2024 సంవత్సరంలో నిరూపించుకుంటామని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, టిడిపి జిల్లా మండల నాయకులు కురం దాసు నూకరాజు కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు, వైబోయన రమణ, నేనేపల్లి రాఘవ, అయినంపూడి అప్పలరాజు, కొప్పిశెట్టి బుజ్జి, జానకి శ్రీను, అమలకంటి అబద్ధం, నల్లపరాజు వెంకటరాజు, అల్లు నర్సింహామూర్తి, గోసల శ్రీకాంత్ గుర్రం రామకృష్ణ, లింగం నాయుడు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో బాబుతో నేను...



నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మేము అంటూ నక్కపల్లి పట్టణంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజుల ఆధ్వర్యంలో బుధవారం నక్కపల్లి పట్టణంలోని వినాయక మండపాల వద్ద చంద్రబాబు త్వరగా జైలు నుంచి బయటికి రావాలని, సంపూర్ణ ఆరోగ్యం దేవుడు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు సన్యాసిరావు, సీనియర్ కార్యకర్త అల్లాడ రాము, పెదకాపు, నగిరెడ్డి వెంకట రమణ, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి జగదీష్, గెట్టం గణేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## 30వ తేదీ లోగా అక్రిడేషన్ దరఖాస్తులు సమర్పించాలి : డిఐపిఆర్ఓ కె.ఇంద్రావతి

నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

జిల్లాలో అర్హులైన టీవీ పత్రిక విలేకరులు ఈనెల 30వ తేదీలోగా అక్రిడేషన్ పొందుటకు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.ఇంద్రావతి ఒక ప్రకటనలో తెలిపారు. జీవో ఎంఎస్ నెం.38 ప్రకారం అవసరమైన అన్ని డాక్యుమెంట్లను సమాచార శాఖ వెబ్ సైట్‌లో ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని చెప్పారు.



## టైప్ మాస్టర్‌కు ఘన సన్మానం...

నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా పట్నంలోని శెట్టి బలిజిపేటలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వాములై సేవలు అందించిన నవర నూకరాజు శర్మ(టైపు మాస్టర్)కు ఆ కాలనీవాసులు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు (రాజు) అవార్డు సభ్యులు చేతుల మీదుగా కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవాల ముగింపులో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## మీగడ సత్యనారాయణమూర్తిని పరామర్శించిన పలువురు నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన టిడిపి యువ నాయకుడు మీగడ సత్యనారాయణ మూర్తిని బుధవారం పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఏ.లక్ష్మి శివకుమారి, వీసం రామకృష్ణ, కళ్ళేపల్లి బాబ్జిరాజు, కొప్పిశెట్టి వెంకటేష్‌లతోపాటు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఇదిలా ఉండగా ఫోన్లో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కండి: ఎండిఓ శ్రీనివాసరావు

నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అనే లక్ష్యంతో ప్రారంభం అవుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు సంయుక్తంగా బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 30న వేంపాడు సచివాలయం పరిధిలో మొదటిగా ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అడవిపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జెడ్పీటీసీ గోసలకాసులమ్మ సారధ్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతాయని చెప్పారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 3వ తేదీన డివిల్ పురం, నాలుగో తేదీన పెద్ద తీనార్ల, ఐదో తేదీన గుల్లిపాడు, 6న ఉపమాక, ఏడో తేదీన బంగారమ్మపేట, 9వ తేదీన జానకయ్య పేట (1), 10వ తేదీన చేవరం, 11వ తేదీన పెద్ద బోదిగల్లం, 12వ తేదీన దొంకాడ, 16న చిన్న దొడ్డిగల్లు (2), 17వ తాళ్ళూరు నక్కపల్లి (2), 18వ తేదీన ఉద్దండపురం, 19వ తేదీన నక్కపల్లి (1), 20వ తేదీన అమలాపురం, 21వ తేదీన చందనాడ, 24వ తేదీన రాజయ్యపేట, 25వ తేదీన చిన్న దొడ్డిగల్లు (2), 26న కాగిత, 27వ తేదీన జానకయ్యపేట బి(2) 28వ తేదీన దోసలపాడు గ్రామాల్లో ఉన్న సచివాలయం వద్ద ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. సచివాలయం వారిగా బాధ్యతలు తీసుకున్న అధికారులు మండల ప్రత్యేక అధికారి త్రినాధరావు ఆధ్వర్యంలో ప్రతిరోజు సమీక్ష నిర్వహించనున్నట్లు కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

## బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానం ఆమోదాన్ని
## తక్షణమే రద్దు చేయాలి : ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఆదివాసులకు ద్రోహం చేస్తూ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చేసిన తీర్మానం ఆమోదాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఆదివాసి గిరిజన సంఘం అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు ద్రోహం చేస్తూ బీసీ (ఎ) లో ఉన్న గిరిజనేతరులైన 40 లక్షల మంది బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం ఆమోదించడం, ద్రోహం చేయడమేనని ఆయన అన్నారు. పైగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నన్ను నమ్మండి ఆదివాసులకు అన్యాయం జరగదని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, జీవో నెం -3 రద్దుచేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం పట్టించుకోలేదని చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి నమ్మించి ఆదివాసులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. తక్షణమే 28 లక్షల మంది ఆదివాసులకు ద్రోహం చేసే ఆమోదం చేసిన తీర్మానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆదివాసులకు ద్రోహం చేసే బోయవాల్మీకుల తీర్మానం ఆమోదం చేస్తుంటే కనీసం గిరిజన ఎమ్మెల్యేలు నోరు విప్పకపోవడం అత్యంత దుర్మార్గమని, గిరిజన సమాజాన్ని కాపాడని గిరిజన ఎమ్మెల్యేలు గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. జీవో నెంబర్-3 రద్దు చేసినా, హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పేరుతో చింతపల్లి, అనంతగిరి కొండలను ప్రైవేటు సంస్థలకు అప్పగించినా, గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు కనీసం మాట్లాడకపోవడం చాలా బాధాకరమని, గిరిజన ప్రజాప్రతినిధులు ఆదివాసుల పక్షాన ఉంటారా... లేదా ఆదివాసి ద్రోహులుగా మిగిలిపోతారా... తేల్చుకోవాలని ఆయన హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అడుగడుగునా ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని, తక్షణమే అసెంబ్లీ తీర్మానం ఆమోదాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి గిరిజన సంఘం ఆదివాసులతో కలిసి మరో ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ గిరిజనులకు మద్దతు పలికే ప్రతిపక్ష రాజకీయాలు చేస్తూ, బోయ వాల్మీకులు కోసం వత్తాసు పలకడం ఎస్టీ జాబితాలో కలిపే తీర్మానాన్ని ఆమోదించడం వంటి పనులు చేస్తే గిరిజన సమాజం క్షమించదని ఆయన హెచ్చరించారు. ఆమోద తీర్మానం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు మండల నాయకులు టి.హరి, కె.రామారావు, నాని బాబు, కోనేశ్వరరావు, కుమార్, శ్రీను, రాము, కృష్ణ, దేముడు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. ఆయనతోపాటు సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు పోడగట్ల పాపారావు, తల్లా భార్గవ్‌లు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతకు అభినందనలు



అరకులోయ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థి కిల్లో ధనలక్ష్మి గుంటూరులో ఈ నెల 19 నుండి 23 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో రెండవ స్థానం దక్కించుకుంది. అలాగే త్వరలో వరంగల్లో జరగబోయే జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటుంది. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామ కృష్ణ, కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, పి.డి అప్పారావు విజేతను అభినందించారు.

## ఘనంగా అన్న సమారాధన



మాడుగుల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల జాగానీ వీధిలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో బుధవారం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుద్ధి వినాయక సేవ సంఘం సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈనెల 30వ తేదీతో ఇక్కడ నవరాత్రి ఉత్సవాలు ముగించుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు తదితరులతోపాటు ప్రజాప్రతినిధులు కూడా ఈ సమాధాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన శిక్షణ తరగతులు



అరకులోయ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన శిక్షణ తరగతులు జరిగాయి. దీనిలో భాగంగా మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే సచివాలయం-1, 2లో శిక్షణ అధికారులు సంతోష్, రవికుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పెట్టేలి సుస్మిత, ఎంఎల్ఓ రేగం శివ, లోకికుమార్, సత్యనారాయణ, వాలంటీర్స్, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం



అరకులోయ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మరికులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల చరిత్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన పర్యాటక ప్రాంతాలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయన్నారు. అయితే వాటిని పరిరక్షించుకొని అభివృద్ధి చేసే బాధ్యత మనపైనే ఉందని వారు తెలిపారు. చరిత్ర అధ్యాపకురాలు వై విజయలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ఊటీగా పేరుందిన అరకులోయలో మనందరం ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ప్లాస్టిక్ రహిత పర్యావరణ పర్యాటకాన్ని తయారు చేసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఆర్ట్స్ విభాగ అధిపతి, ఎన్ఎస్ఎస్ పిఓ పి నాగబాబు మాట్లాడుతూ పర్యాటక రంగం వలన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ పిఓలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు



మాడుగుల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీన ప్రారంభమైన గణపతి నవరాత్రి మహోత్సవాలు బుధవారం సాయంత్రం ముగిసాయి. పద్ధతి ప్రకారం 9 రాత్రులు స్వామివారిని పూజించిన తర్వాత పదవరోజు స్వామివారిని నిమజ్జనం చేస్తారు. ఆ విధంగానే మాడుగులలో బాల వినాయక సర్వసిద్ధి వినాయకతో పాటు పలు వినాయక సంఘాల వారు సాంప్రదాయబద్ధంగా నవరాత్రులు ముగిసిన తర్వాత బుధవారం సాయంత్రం గ్రామపుర వీధులలో ఊరేగించి గణపతి రేవు పాలగడ్డ పాండవ చెరువు తదితర ప్రాంతాల్లో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఇప్పటికే మూడు విడుతలగా స్వామివారి నిమజ్జనం జరగగా మరో ఒకటి రెండు విడతలులో పుట్టి స్థాయిలో నిమజ్జన ఉత్సవాలు ముగిస్తారు. మొత్తం మీద ఈ ఏడాది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వినాయక ఉత్సవాలు ముగిసాయి.



## చోడవరంలో ఘనంగా అన్న సమారాధన

చోడవరం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా చోడవర ఎడ్లవీధ కోనేరు గట్టు వద్ద సిద్ది వినాయక యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నెహ్రూ బాబు, ఓ. త్రిమూర్తులు, సారా శివ, రావిశెట్టి పరమేష్, బస్సా శంకర్, గవర గంగరాజు, వేణు, సిరిసపల్లి వెంకట పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన తీగెల అప్పారావు సత్య సాయిబాబా వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు.

## జలదీక్ష ద్వారా నిరసన తెలిపిన దేశం శ్రేణులు



మాడుగుల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు నిరసనగా గత రెండు వారాలుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా 15వ రోజు బుధవారం జల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలిపారు. నియోజవర్గం ఇంచార్జి పివిజి కుమార్, సీనియర్ నాయకులు పైలప్రసాదరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యానికి, నారా చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ రిమాండ్‌కు నిరసనగా పాలగెడ్డ డ్యాంలో దిగి జల దీక్ష చేసి నిరసన తెలిపామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, క్లస్టర్ ఇంఛార్జి పుప్పాల రమేష్, నియో జకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జురెడ్డి రాము, రాష్ట్ర పార్టీ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పైలా నారా యణమూర్తి, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా సాంబమూర్తి, యూనిట్ ఇంఛార్జిలు లెక్కల కాసు బాబు, రంజిత్ వర్మ, అప్పన రమణ, రాళ్ళపల్లి శ్రీ రామ మూర్తి, జంపెన రాజు అనకాపల్లి పార్లమెంట్ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పూడి శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు యువత అధ్య క్షుడు యడ్ల రమేష్, పెరపు అప్పారావు, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పలనాయుడు, పివిఎస్ఎన్ రాజు, ఆమ్మతల్లి నాయుడు, కోటేశ్వరరావు నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీలు పెదగాడి శివ కుమార్, కుంద్రపు రామకృష్ణ, కొన నాగేశ్వరరావు, దళిత నాయుకులు మరువాడ ఈశ్వరరావు, రయపురెడ్డి ఈశ్వరరావు, డోకల అప్పల నాయుడు, మతాల కన్నమనాయుడు, పోతురాజు, నాయకులు పాల్గొన్నారు.

## చోడవరం ముగిసిన గణపతి నవరాత్రి మహోత్సవాలు.. ఘనంగా పండిత సత్కారం



చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చోడవరంలో గల శ్రీ స్వయంభు విగ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. గత నెల 18వ తేదీ నుంచి ఈ ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారు రోజుకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు హెూమాలు నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 26వ తేదీ రాత్రి ఆలయం మండలంలో పండుగ సత్కారం ప్రముకుల సత్కారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు పి జయదేవ్, కమిటీ చైర్మన్ పి సతీష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి శ్రీనివాసరావు తదితరులు చేతుల మీదుగా పండితులను పుర ప్రముఖులను పత్రిక విలేకరులను ఘనంగా సత్కరించారు. వారందరికీ ఆశీర్వచనం, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## వాడవాడలా అరోగ్య మేళాలు.. జెడ్పీటీసీ అనురాధ



మాడుగుల,సెప్టెంబర్ 27ప్రభాతవార్త

ఆయుష్మాన్ మేళా, ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ల స్థాయిలో వారానికోసారి హెల్త్ మేళాలు నిర్వహించటం సామాజిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో నిర్వహించే ఈ మేళా లను రొటేషన్ పద్ధతిలో వైద్య కళాశాలలు నిర్వహిస్తాయని జెడ్పీటసీ అనురాధ తెలిపి ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కే కోటపాడు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో అమె ఆయుష్ మేళా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆనంతరం సూపరింటెండెంట్ మాట్లాడుతూ వైద్య సేవలలో గైనకాలజీ, పెడియాట్రిక్స్, సర్జరీ, ఇఎన్‌టి, కంటి వైద్యం, మానసిక వైద్యం వంటి స్పెషాలిటీ వైద్య సేవలను అందచేస్తారని, ఈ ప్రారంభ కార్యక్రమాన్ని వైద్య కళాశాలల స్థాయిలో కూడా నిర్వహిస్తామని, ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో వారానికో సారి వైద్య శిబిరాలను నిర్వహించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం, వైద్య విద్యా విభాగం కార్యక్రమాన్ని రూపొందించుకుంటారని తెలిపారు. బ్లాక్, గ్రామస్థాయిల్లో ఈ కార్యక్రమాన్ని అన్ని సిహెచ్‌సి, పిహెచ్‌సి, ఎబిహెచ్‌డబ్ల్యుసిలలో గ్రామ ప్రధాన్, సర్పంచ్ పిహెచ్‌సి వైద్యాధికారి, సిహెచ్, ప్రజల సమక్షంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ సహా వైద్యాధికారులు శ్రీలక్ష్మి, సునీల్, నందకిషోర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.


## నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రోలుగుంట మండల ప్రధాన కేంద్రంలోని మండల పరిషత్ హాలులో బుధవారం ఉదయం నిర్వహించిన రోలుగుంట మండలానికి సంబంధించిన జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఆర్డీవో జయరామ్, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ అధికారి మంజులవాని, మండల స్పెషల్ అధికారి ప్రసాద్ రావు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని సకాలంలో పరిశీలించి ధృవీకరించాలని అధికారులందరినీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలను చేసి నివేదికను సమర్పించాలి అని ఆయన అన్నారు. ఈరోజు స్పందన ప్రోగ్రాంలో 383 అర్జీలు వచ్చాయి. డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ పేటలో ముగిసిన లక్ష్మీ గణపతి ఉత్సవాలు



చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చోడవరం శివారు పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో వెంచేసిన శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో నవరాత్రులు ముగింపు సందర్భంగా బుదవారం పూర్ణహుతీ, పండిత సత్కారం, స్వస్తి వాచకం నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్, శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలిపారు. అనంతరం సాయంత్రం తీరువీధి ఉత్సవం, స్వామి వారికి చక్ర స్నానం నిర్వహిస్తామని తెలియజేశారు. వేకువ జాము నుండి స్వామి వారికి పంచామృత అభిషేకములు, గంధం. విభూతి, తేనె, పళ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకములు జరిపినట్లు ఆలయ అర్చకులు ఆరవిల్లి శేష సూర్య గోపాలాచార్యులు గోవిందాచార్యులు తెలియజేశారు. లక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో నవరాత్రుల్లో ప్రతీ రోజూ భారీ అన్న సమారాధన జరిపామన్నారు. ప్రతీ ఏడాది జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి, విశాఖ, హైదరాబాద్ వంటి పట్టణాల నుండి భక్తులు తరలి వస్తారని, శ్రీ లక్ష్మి గణపతి స్వామిని దర్శనం చేసుకుంటే, భక్తులు తలచిన కోర్కెలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని పలు ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చెడి భక్తులు చెబుతుంటారు. స్వామి అనుగ్రహం పొంది సుఖ సంతోషంతో వుండాలి అని కోరుతూ, ఆలయ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ శ్యాం ప్రసాద్ కోరుతున్నారు.

## స్వయంభూ లడ్డు కైవసం చేసుకున్న సిమ్ము నాయుడు



చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా చోడవరం స్వయంభూ విగ్నేశ్వర ఆలయంలో నిర్వహించే ముగింపు ఉత్సవాల్లో చివరి ఘట్టమైన లడ్డు ప్రసాదం అందజేసే కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. ఈసారి రూ.20 వేలు విరాళం చేసిన సరగడం సింహనాయుడుకు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు పి జయదేవ్, అధ్యక్షులు పి సతీష్,ట్రస్ట్ గనిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, న్యాయవాది డేవిడ్, మాజీ చైర్మన్ బి శ్రీరామ్ మూర్తి, కె.వి భాస్కర్ రావు, ప్రధానార్చకుడు కొడమంచిలి చలపతి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు జయప్రదం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.

## వెంకన్న పాలెంలో దేశం, జనసేన నిరసన



చోడవరం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా దేశం, జనసేన ఆధ్వర్యంలో బుదవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా బాబు నీ అరెస్ట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భత్తుల తాతయ్య బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ రాజు, మాజీ జడ్పిటిసి కనీశెట్టి సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సెక్రెటరీ గునూర్ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు గూ నోరు నాయుడు జడ్పిటిసి కే రూపా దేవి తెలుగుదేశం పార్టీ వెంకన్నపాలెం బి రమణ మాజీ సర్పంచులు కర్రీ కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలియ నిరాహార దీక్షలు పాల్గొన్నారు.

## పెదబయలు స్పందనకు విశేష స్పందన

### రికార్డ్ స్థాయిలో 207 విజ్ఞప్తులు -త్వరగా సమస్యలు పరిష్కరించటానికే మండల స్థాయి స్పందన -ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ యంత్రాంగం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు/పెదబయలు, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

బుధవారం పెదబయలు మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్‌కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 207 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం రెవిన్యూ, పంచాయతి రాజ్, రహదారులు, గృహ మంజూరు కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉంటుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిశ్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

### పెదబయలు స్పందనలో అందిన కొన్ని ముఖ్య సమస్యలు...

గొమ్మంగి పంచాయతీ కోరుగొండ గ్రామానికి చెందిన గడతూరి దమయంతి తన కుమారునికి ఉద్యోగము ఉన్నందున వృద్ధాప్య పెన్షన్ ఆగిపోయిందని, కాని తన కుమారుడు ఆమెతో కలిసి ఉండడం లేదని, హౌస్ హెూల్డ్ మాపింగ్‌లో కూడా తన పేరు తొలగించినందున తనకు మళ్ళీ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ అర్జీ సమర్పించారు. రాగోలుపేట గ్రామమునకు చెందిన జి.పార్వతమ్మ తను 2015 నుండి 2021 వరకు వెలుగు కార్యాలయంలో పనిచేశానని, తను గర్భవతిగా ఉన్న సమయంలో ఎటువంటి నోటీసు లేకుండా విధుల నుండి తొలగించారని, తనకు మరల యదావిధిగా ఉద్యోగం కల్పించాలని అర్జీ సమర్పించారు. సీకరి గ్రామస్తులు తమ గ్రామంలో చెక్ డాం నిర్మాణం కోరుతూ విజ్ఞప్తి చేశారు. వై.పేరుపల్లి గ్రామం నుండి ఉక్కుర్భ గ్రామం వరకు 10 కిమీ మధ్యలో 4 గ్రామాల ప్రజలు వినియోగిస్తున్న రోడ్డు వర్షానికి కొట్టుకుపోయినందున తారు రోడ్డు నిర్మాణం కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు దరఖాస్తు చేసారు. పాడేరు నుండి కుమడ వరకు నడుస్తున్న బస్సును జామగూడ వరకు పెంచాలని ఆ గ్రామా ప్రజలు కోరారు. పెదబయలులో ఉన్న బస్ స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు. సీతగుంట పంచాయతీ లకాయిపుట్టు, చెందిన కిముడు సత్తిబాబు, కొండా రాజారావు తమకు చేపలవేటకు బోటు ఇప్పించవలసినదిగా అర్జీ సమర్పించినారు. బొంగరం పంచాయతి బిట్రకాయపుట్టు, కొండమామిడి, రాల్లగొంది, పోతులగరువు గ్రామస్తులు తమ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా వస్తున్నందున గర్భిణీలకు కనీస వైద్యం సదుపాయం కొరకు కమ్యునిటీ హెల్త్ వర్కర్ ను నియమించవలసినదిగా విజ్ఞప్తి చేసారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ జే.శివశ్రీనివాసు, జిల్లా స్థాయి అధికారులు, పెదబయలు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా అంగన్వాడి పోస్ట్‌ల ఇంటర్వ్యూలు



పాడేరు సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుచున్న మౌఖిక పరీక్షలు అత్యంత పారదర్శకంగా జరుగుతు న్నాయి. పాడేరు ఐటిడిఎ ఫరిధిలోని పది మండలాలలో ఖాళీగా ఉన్న 30 అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు 106 దరఖాస్తులు రాగా అనివార్య కారణములతో ఏడు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. కాగా 99 దరఖాస్తులు పరిశీలించి పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ తెలిపారు. ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా, ఎటువంటి సిఫార్సులకు తావు లేకుండా, అత్యంత పారదర్శకంగా ప్రతిభకే ప్రాధాన్యతనిస్తూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని పిఒ వివరించారు. రాత్రి ఏ సమయానికైనా పోస్టుల భర్తీని పూర్తి చేసి అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీ చేస్తామని పిఒ స్పష్టం చేసారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సి.జమాల్ బాషా, ఐసిడిఎస్. సిడిపిఒ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత సమస్యలు సిఎం దృష్టికి...



పాడేరు,సెప్టెంబర్27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పి.రాజన్నదొర ఆధ్యర్యంలో అమరావతిలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి, పాలకొన ఎమ్మెల్యే కళావతి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్‌తో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జగనన్న ఇళ్లు నిర్మాణాలకు అలాగే రహదారులు, బ్రిడ్జిలు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని సిఎం జగన్ కోరినట్టు భాగ్యలక్ష్మి తెలిపారు.

# స్కాంలలో చంద్రబాబు, లోకేష్ దొందూ దొందే

7వ పేజీ తరువాయి..

చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లా, నంద్యాల ఇతర ప్రాంతాల విద్యార్థులు లబ్ధి పొందనున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి , కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరే ్మంద్ర ప్రధాన్‌లకు ఆయన కృతజఞతలు తెలిపారు.

# శ్రీసంపత్ వినాయగర్‌కి వెయ్యిలడ్డులతో సహస్రనామార్చన

7వ పేజీ తరువాయి..

విశేషాలంకారంలో శ్రీసంపత్ వినాయకస్వామి శివపార్వతి కుటుంబ గణపతిగా దర్శనమిచ్చారు. ఆయిదు గంలకు నృత్యకార్యక్రమం,సంపత్వినాయక స్వామికి వెయ్యిలడ్డులతో సహస్రనామార్చన తదుపరి మంగళహారితి ప్రసాదస్వీకరం సర్వదర్శనము రాత్రి పదిగంటలు వరకు కలదు. ఆలయ ధర్మకర్త టిఎస్ చోళన్ నవరాత్రులు కష్టపడి పనిచేసిన వారిని అభినందిస్తూ ఉద్యోగాలు అందరికి సత్కారం చేశారు. అలాగే వేద పండితులకు సంభావనము ధో సత్కారీసత్కరీం చారుసత్కరిచారు. తొమ్మిదిరోజుల నృత్యకార్యక్రమాలో పాల్గొన్నవారందరికీ సర్టిఫికేట్‌లు ఇచ్చి సత్కరించారు. అలాగే నవరాత్రులు విద్యుత్ అలంకారం పువ్వులు అలంకారం పెండెల్పండపెండపెండాలు అలంకారాలు ధళన సహకారం చేసిన మావూరి వెంకటరమణని ఘనంగా సత్కరించారు. దేవాలయ సిబ్బంది వేదపండి తులు, వ్యవస్థాపక ధర్మకర్త వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు టి ఎస్ చోళన్ వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే చంద్రబాబు అరెస్టు

7వ పేజీ తరువాయి..

పరిశీలకులు యమ్ వి వి ప్రసాద్ 30వ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి దానేష్ క్లస్టర్ ఇంచార్జి సి సెల్ అధ్యక్షుడు మైపల్లి శ్రీనివాస్ వార్డు మహిళ అధ్యక్షురాలు మలిరెడ్డి గోవిందమ్మ, వార్డు కార్యదర్శి అబ్దుల్ అనిఫ్ క్లస్టర్ ఇంచార్జి దోకర వెంకటేష్ వార్డు మహిళ అధ్యక్షురాలు మలిరెడ్డి గోవిందమ్మ, వార్డు కార్యదర్శి అబ్దుల్ అనిఫ్, క్లస్టర్ ఇంచార్జి దోకర వెంకటేష్ వార్డు మహిళ అధ్యక్షురాలు దాడి రామలక్ష్మి పోలింగ్ బూత్ అధ్యక్షురాలు పెంట ఆదిలక్ష్మి బొట్ట సరోజినీ తాడి వేణుకుమారి కట్ట రాజిని తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో లులూను తరిమేశారు..

7వ పేజీ తరువాయి..

నిర్మించేలా ఎంవోయూ చేసుకొని...శంకుస్థాపన కూడా చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్‌మోహన్‌రెడ్డి స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం తో విసిగిపోయిన లులూ అసలు ఏపీలో పెట్టుబడులే పెట్టమని చెప్పడంతో పొరుగు రాష్ట్ర ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరిచి లులూ కు స్వాగతం పలికాయి. మన రాష్ట్రంలో బాధ్యత లేని ఇలాంటి చర్యల వలన వ్యాపార అనుకూల వాతావరణాలన్ని దెబ్బతిన్నాయి. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల బాట పట్టారు... రాష్ట్ర ప్రజలారా ఆలోచించండి విజన్ కు ఉన్న విలువను.,.విధ్వంసం తెచ్చే వినాశనాన్ని తెలుసుకోండి...2024లో మన రాష్ట్ర భవిష్యత్ ను మీ ఓటు అనే ఆయుధంతో రక్షించడండి.

# పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

7వ పేజీ తరువాయి..

యాప్‌ను డౌన్లోడ్ చేయించాలని తెలిపారు. సచివాలయం ఆరోగ్యకార్యకర్తలు ఎమ్ఎల్‌హెచ్‌సిలు, ఆశా కార్యకర్తలు వాలంటీర్ల సహకారంతో ఇంటి ఇంటి సర్వే నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్‌లు తప్పనిసరిగా పంపిణీ చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వైద్య శిబిరానికి తరలించే విధంగా చర్యలు తీసికోవాలన్నారు సర్వే వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్లోడ్ చేయాలని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కా ్యంపుల ద్వారా అందించే వైద్య సేవలపై ప్రజల్లో విస్తృ_త ప్రచారం కలి ్పంచాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళే విధంగా అధికారులు సమన్వయం తో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనానరు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది డాక్టర్లు వారికి కేటాయించిన తేదీల్లో కా ్యంపులో పాల్గొనాలని పేర్కొన్నారు. కంటి వెలుగు కార ్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న శాస్త్ర చికితసలను ఉపకారణాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పటిష్ట నిర్వహణకు కృషి చేయాలన్నారు. ఈ వెబ్ ఎక్స్ సమీక్షా సమావేశంలో డిఎంహెచ ఓ జగదీశ్వరరావు, ఏ ఎం సి ప్రిన్సి పల్ బుచ్చిరాజు, డిసిహెచ్ ఎస్ డా. రమేష్, కిషోర్, జివిఎంసీ జోనల్ కమిషనర్లు తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

7వ పేజీ తరువాయి..

నిర్వహించారు. పెదగంట్యాడ మండల పరిధిలో గ్రామ ప్రజల నుంచి వచ్చి అర్జీలను కలెక ్టర స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రతి సోమవారం ప్రధానకేంద్రంలో రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఏర్పాటు చేసిందని చెప్పారు దీనిలో భాగంగా సెప్టెంబర్ 8వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు బుధవారం శుక్రవారంలో రెండు రోజులలో మండల కేంద్రాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో గల ప్రతి మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం లో విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని ఫిర్యాదులు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసికోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పూర్తిగా పరిశీలించి సరైన సమాధానం ఇవ్వాలని అన్నారు. నిర్ధేశించిన సమయంలో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లో లేకుండా చూడాలని అన్నారు. వినతల పరిష్కారం కొరకు సయయం అవసరమైనట్లుయితే అర్జీదారులకు కారణాలు తెలిపాలని పేర్కొన్నారు. హెచ్వోడీ అందరూ ఈకార్యక్రమంపై పూర్తి శ్రద్ధ వహించాలని కోరారు. మండల స్థాయిలో జరిగిన ఈకార్యక్రమానికి పెదగంట్యాడ నలుమూలల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చితమ విజ్ఞప్తులను కలెక్టర్ కి అందించారు. బుధవారం నిర్వహించిన పెదగంట్యాడ మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 68విజ్ఞాప్తులు అందాయి. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్, గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ప్రజాప్రతినిధులు,పోలీస్ అధికారులు వివిధ శాఖల జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా 175వ రోజు

# అమృత ఆహార్ పంపిణీ




జగదాంబ, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో విజయవంతంగా 175 రోజులుగా పేషెంట్ల సహాయకులకు శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు 10 రూపాయలకేదాతల సహకారంతో నాణ్య మైన భోజనాన్ని పంపిణి చేసుతన్నారు. బుధవారం 175వ రోజు సందర్భంగా అన్నం, కూర, చారులతోపాటు పండ్లను కూడా పంపిణిచేసారు. ఈ భోజనాల పంపిణీ కార్యక్రమంలో వైఎస్సా ర్సీ పి యువజన నాయకులు ద్రోణంరాజు శ్రీవత్స వ, మాజీకార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, ద్రోణంరాజుగారి అభిమానులు, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు బండారు గజపతి స్వామిపాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవత్స వ మాట్లాడుతూ ఘోషాఆసుపత్రిలో దూరప్రాంతా నుండివచ్చన పేషెంట్లకు నాణ్యమైన భోజనాలు అందించడం చాలా అబినందనీయమన్నారు.ఈ భోజనాలకుతమ వంతుసహాసహకారం కూడా అందచేస్తామని తెలిపారు.

# షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యులుగా కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నియామకం

పాడేరు,సెప్టెంబర్27, ప్రభాతవార్త



పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఇటీవలే అసెంబ్లీ అసోరెన్సిస్ కమిటీ సభ్యులు గానూ, ప్రజా పద్దుల కమిటీ, సీసీఎల్ ఏ సభ్యులు గానూ, గతంలో వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ పాలకమండల సభ్యులుగానూ నియమితులైన భాగ్యలక్ష్మికి షెడ్యూల్ ట్రైబ్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా తాజాగా పునర్నియమితులయ్యారు. రెండోసారి ఈ కమిటీలో తనకు అవకాశం కల్పించినందుకు గాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన యువతకు ఉపాధి - ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ట్రైబ్స్ వెల్ఫేర్ కమిటీ తొలి సమావేశం చర్చించిందని ఆ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రైమరీ సమావేశం బుధవారం అమరావతి సెక్రెటరీలో జరిగింది. కమిటీ అధ్యక్షులు తెల్లం బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ తొలి సమావేశంలో సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి రెడ్డి శాంతి, చెట్టి పాల్గుణ, ఎమ్మెల్సీ రఘురాజు, రాపాక వరప్రసాద్, తలారి వెంకటరమణ పాల్గొన్నారు. గిరిజనలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఈ తొలి సమావేశంలో చర్చకు వచ్చాయి. విద్యను అభ్యసించిన ఉద్యోగాలు రాక గిరిజన యువత ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్న విషయం పై ఈ కమిటీ విస్తృతంగా చర్చించడం జరిగిందని భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రత్యేకంగా గిరిజన యువతకు ఉపాధి కల్పించి విధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, వారికి ఉపాధి కల్పించే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లుగా ఆమె తెలిపారు. గతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అండమాన్ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలపై అధ్యయనం చేసేందుకు కూడా గత ఏడాది అక్కడికి వెళ్లినట్లుగా చెప్పారు. ఇవన్నీ పరిశీలించిన అనంతరం ఈ తొలి సమావేశంలో గిరిజన సమస్యల పరిష్కారానికి ఏం చేస్తే బాగుంటుందని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గిరిజన సమస్య పరిష్కారంలో ఈ కమిటీ చాలా చురుకుగా పనిచేస్తుందని చెప్పారు. గిరిజనులు ఆర్థిక, సామాజిక, రాజకీయ తదితర అంశాల్లో ఎదిగే విధంగా ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు చేస్తుందన్నారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈరోజు సమావేశం జరిగినట్లు ఆమె పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని స్మార్ మీటర్లు నిలిపివేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్



పాడేరు,సెప్టెంబర్27, ప్రభాతవార్త

విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని స్మార్ మీటర్లు నిలిపివేయా లని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అల్లూరి సీతా రామ జిల్లా డి.ఆర్.ఓ.కి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి గడిచిన విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయి. ప్రతినెల చార్జీలు పెరుగుతూ పోతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని అన్నారు. ఎన్నికల ముందు చార్జీలు తగ్గిస్తామని 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందని అన్నారు. వివిధ రూపాలలో విద్యుత్ బారాలు మోపిందని చార్జీలు పెంపు ట్రూ అఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, అదనపు డిపాజిట్లు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నదని అన్నారు. ప్రతినెల విద్యుత్ చార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుతకు ఎసరు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కొత్త పెడుతున్నారని వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో రాయితీలు ఎత్తేయాలని ఆలోచిస్తుందని అన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని ఆదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని అన్నారు. రైతులు, వినియోగదారుల పాలిట ఉరితాలుగా మారనున్నాయని ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటరులు కయ్యే వేలాది రూపాయలు వినియోగదారులే భరించాలని రాత్రి పూట వినియోగించుకునే కరెంటుకు అదన బిల్లులు వేసే ప్రమాదకర విధానం తెస్తున్నారని అన్నారు. కేంద్ర విద్యుత్ చట్టాన్ని సవరణలు పార్లమెంట్ ముందున్నాయి విద్యుత్ రంగాన్ని అదాని కార్పొరేట్లకు కట్టబెడు తున్నారని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కార్పొరేట్లకు పూర్తిగా లొంగిపోయిందని గతంలోనీ ప్రభుత్వాలు అడ్డగోలుగా బడా కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందనలను సమీక్ష స్తామని మాట ఇచ్చి నేడు వైసిపి అదే బాటలో ప్రయాణిస్తున్నదని 30 సంవత్సరాల పాటు వ్యవసాయ విద్యుత్ అందించే కాంట్రా క్లును అదానికి కట్ట పెట్టారని అన్నారు. 2000 సంవత్సరంలో వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజా విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడారని ముగ్గురు కార్యకర్తలు ప్రాణాలర్పించారని అన్నారు. ప్రజలు తిరస్కరించిన ప్రపంచ బ్యాంక్ అంతే సంస్కరణలను నేడు కేంద్ర ప్రభుత్వం పేరుతో రాష్ట్ర సర్కార్ అమలు చేస్తుందని భవిష్యత్తులో విద్యుత్ రంగం పూర్తిగా కార్పొరేట్ల కబంధహస్తాలలోకి వెళ్తున్నదని చార్జీలు మరింతగా భారం కానున్నాయని అన్నారు.తక్షణమే స్మార్ట్ మీటర్లు ఆపాలని ప్రమాదకర మైన విద్యుత్ సంస్కారమైన రద్దు చేయాలని ప్రైవేట్ కరణ ఆపాలనీ విద్యుత్ సంస్కరణలు ఉపసంహ రించుకోవాలని అన్నారు. ప్రజలందరూ చార్జీల భారం తగ్గింపు కొరకు ప్రమాదకరమైన కార్పొరేటీకారణ విధానాలు రద్దుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ బేట్ల పోతురాజు, పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు పేరిట నిరుద్యోగులకు మోసం

## ఏడాదిగా జీతాలు ఇవ్వని వైనం -నిరుద్యోగులకు న్యాయం జగకపోతే కోర్టును ఆశ్రయిస్తాం -జనసేనపార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య



పాడేరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నిరుద్యోగయువతను ఆసరాగా చేసుకుని అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉద్యోగాలు పేరిట లక్షలాది రూపా యలు వసూలు చేసి ఉపాధ్యాయ విధుల్లో జాయిన్ అయిన అభ్యర్థులకు జీతాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా. వంపూరు గంగులయ్య ఆరోపించారు. బుధవారం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో బాధితులతో కలిసి విలేఖరుల సమావేశంలో గంగుల య్య మాట్లాడారు.నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని ఈ మాసానికి పాల్పడినట్టు స్పష్టం అవు తోందన్నారు. వందలాది నిరుద్యోగ ఆశావాహ ఉపాధ్యాయ అభ్యర్థులను ఏడాదిగా పని చేయించుకుని జీతాలు ఇవ్వని పరిస్థితి నెల కొనడం బాధాకరమన్నారు. ఆదాని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ పేరుతో మధ్యవర్తుల ద్వారా ఉపాధ్యాయ అశావహ అభ్యర్థుల నియామకం జరిగాయని సుమారు మూడువందల వరకు ఉంటారని వారి నుంచి లక్షాయాభై వేల రూపాయలు వరకూ ఒక్కొక్క అభ్యర్థి నుంచి వసూలు చేశారని గంగులయ్య ఆరోపించారు. విద్యాంజలి 2.0 డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, అదాని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ 2022-2025 పేరిట అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారనీ ఇందులో భాగంగా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రతి జిల్లాకి ఒక కోఆర్డినేటర్ ని నియమించి వారికి జీతాలు చెల్లించే ప్రక్రియను ఈ అదాని సంస్థే ప్రారంభించిందన్నారు. ఈ నియామకాలన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్ పేరు మీద జరగడం విశేషం గంగులయ్య అన్నారు. ప్రవీణ్ ప్రకాష్ పేరు మీదే ప్రత్యేకంగా దేనికి సంబంధించిన గైడ్ లైన్స్ కూడా ఆ రిక్రూట్మెంట్ సమయంలో 2/1 / 2023 రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ నియామకాలు జరిగినట్టు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ నియామకాలు జరిగి గురువారంతో సంవత్సరం పూర్తవుతుందన్నారు. 2022 నవంబర్ 25వ తేదీన అనిత అగర్వాల్ మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ పేరుతో విద్యాంజలి 2.0 ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రోగ్రాంకి ప్రత్యేకంగా ఒక ఆర్డర్‌ని కూడా ఇష్యూ జారీచేశారనీ అందులో కెరీర్ గైడెన్స్, చిన్నారులకు విద్య, సబ్జెక్టుల్లో సహాయం అందించడం, వృత్తి విద్యలు నేర్పించడం, యోగ ఆసనాలు చేపించడం, క్రీడలు, డిజిల్ ఎడ్యుకేషన్ కల్పించడమే లక్ష్యంగా అదాని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 పేరిట నియామకాలు జరిగాయన్నారు. దేశవ్యాప్తంగా అదాని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఎక్కడైతే ఉపాధ్యాయుల కొరత ఉందో అక్కడ ఈ సంస్థ ఆధ్వర్యంలో కొంత మొత్తంలో జీతాలు చెల్లించి ఎడ్యుకేషన్ పరంగా సహాయం అందించాలనే ఉద్దేశంతో ఆ స్వచ్ఛంద సంస్థతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకొని ప్రధానమంత్రి స్వయంగా విద్యాంజలి 2.0 ఎన్జీవోను లాంచ్ చేయడం జరిగిందనీ ఇది దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని అమలు జరుగుతా ఉందన్నారు. ప్రతి చోట పరిస్థితి ఎలా ఉందని తెలియదు కానీ ఇక్కడ మాత్రం ఆ పేరిట నియామకాలు చేసిన వారికి ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదనీ ఇందులో ప్రధానంగా డిజిటల్ ఎక్విప్మెంట్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆల్ గవర్నమెంట్ స్కూల్స్‌లో ప్రొవైడ్ చేయాలని ప్రధానమైనటువంటి లక్ష్యం ప్రైవేటు - ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ బడుల్లో విద్య బలోపేతం చేసే లక్ష్యంతో దీని ఏర్పాటు చేశారన్నారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఈ విద్యాంజలి 2.0 నియామకాల సక్రమంగానే జరిగాయి కానీ దానికి సంబంధించినటువంటి ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా నియామకాల జరిపినటువంటి వ్యక్తులు వారి డబ్బుల్ని తినేశారనీ గంగులయ్య ఆరోపించారు. సాధారణంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాలంటీర్‌గా విద్యా వ్యవస్థ బలోపేతానికి తమ కృషి చేస్తామని ఎవరైనా వస్తే కచ్చితంగా నియామకాలు చేసుకునేందుకు విద్యాశాఖ ముందుకు వస్తుంది. దానిలో భాగంగానే హెచ్ఎం లందరూ కూడా యూపీ స్కూల్, హైస్కూల్స్‌లో ఈ విద్యాంజలి 2.0 పేరట వచ్చినటువంటి వాలంటీర్లు అందరిని కూడా విధుల్లోకి తీసుకోవడం జరిగింది. స్కూల్స్ విలీనం అయిన తర్వాత ఉపాధ్యాయులకు తీవ్రమైనటువంటి పని ఒత్తిడి ఉంది. దాన్ని అధిగమించే క్రమంలోనే ఇబ్బందులు పడతా ఉంటే పోలీసులు ప్రత్యేకంగా వీటికి సంబంధించిన కేసుల బలాయించాలని ప్రయత్నం చేయడం సరికాదన్నారు. దీంట్లో అదాని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సంస్థలో నియామకాలు జరిగినటువంటి రాష్ట్ర కేంద్ర స్థాయిలో ప్రధాన సూత్రధారులు ఎవరన్నారు. ముందు వారిని బయటకు తీయాలనీ వీరందరికీ జీతాలు వచ్చేలా ఏర్పాటు చేయాలి? లేదనుకుంటే దీనిపై న్యాయపోరాటానికి వెళ్లడానికి జనసేన సిద్ధంగా ఉందన్నారు. జనసేన పార్టీ వీరమహిళలు కిటలంగి పద్మ,బొంకుల దివ్యలత,లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాల్ భూపాల్,కార్యనిర్వహన కమిటీ సభ్యులు సురేష్, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్ కుమార్,మాదేల నాగేశ్వరరావు, కించేయి ప్రసాద్, సత్తిబాబు తదితరులు బాధితులు పాల్గొన్నారు.

# ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల సేవలు భేష్

## ఆటోలో బంగారం, హ్యాండ్ బ్యాగ్, కొత్త బట్టలు మరచిపోయిన మహిళ -ఆటో లొకేషన్ తెలుసుకొని వస్తువులను మహిళకు అప్పగించిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాదు బాధితులను ఆదుకోవడంలో ట్రాఫిక్ పోలీసులు శభాష్ అనిపించుకొంటున్నారు. విశాఖ నగరంలో ఆటోలో ఓ మహిళా బంగారం, కొత్త బట్టలు, హ్యాండ్ బ్యాగ్ మరచిపోయింది. దీంతో ట్రఫాయ్క్ పోలీసులకు విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులు ఆటో లొకేషన్‌ను ట్రేస్ చేసి బాధితురాలు ఆటోలో మరచిపోయిన వస్తువులను అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. చినవాల్తేర్‌కు చెందిన దాసరి అషిక మంగళవారం ఉదయం 10:40గం.కు షాపింగ్ వెళ్లేందుకు ఏయూ ఔట్ గేట్ వద్ద రెపిడో ద్వారా ఏపీ 31 టిఈ 7537 ఆటోలో సర్క్యూట్ హౌస్ ఎదురుగా ఉన్న ఎంఎస్ షాపింగ్ మాల్‌లో షాపింగ్ చేసిన అనంతరం ఆటో వెళ్ళిపోయింది. అయితే ఆటోలో కొత్త బట్టలు, కొంత బంగారం మర్చిపోవడంతో వెంటేనే పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందుకొన్న ఈస్ట్ 2 ట్రాఫిక్ సీఐ షణ్ముఖ రావు, ఎస్ఐ బీ నర్సింగ్ రావులు రాపిడో ద్వారా ఆటో లొకేషన్ తెలుసుకొన్నారు. వెంటనే ట్రాఫిక్ సీఐ షణ్ముఖ రావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్‌ని స్టేషన్ కి పిలిపించి హ్యాండ్ బ్యాగ్, బట్టలు, బంగారంను బాధితురాలికి ట్రాఫిక్ హెడ్ కానస్టేబుల్‌లు రాజ్ కుమార్, వీర్రరాజు, కానిస్టేబుల్ శివ, హెూం గార్డ్ నాగూర్‌లు అప్పగించారు. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసుల స్పందన తీరుపై బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు


## -పర్యాటకంగా జిల్లా ఎంతో అభివృద్ధి -జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున

జగదాంబ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త




పర్యాటకపరంగా జిల్లాఎంతో అభివృద్ధి చెందిందని విశాఖజిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున అన్నారు. ప్రపంచపరాయటక దినోత్స వం సందర్భంగా బుధవారం సాయంత్రంస్తానిక విఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ థియేటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి తర్వాత జిల్లాలో పర్యాటకపరంగా అభివృద్ధి పథకంలో ముందు ఉందన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 30 వేలకుపైగా విదేశీ పర్యలకలు విశాఖ జిల్లాలో పర్యటిం చారన్నారు. జిల్లాలో హొటల్ మేనేజ్‌మెట్‌రంగం, రవాణారంగం, పర్యాట అభివృద్ధిచెందడానికి కీలకపాత్ర పోషిస్తున్నాయ న్నారు. జిల్లాలో కిత్తగాపరిరశమల శంఖుస్థాపనలు, ఒబెరాఇ వంటిహోటల్ ్ర క ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేసాని, వీటి వల్ల పరా ్యటకపరంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. విఎంఆర్‌డిఎ పర్యా టకపరంగాకైలాసగిరి పార్కును 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు. అదేశిథంగా సీహరియర్ మ్యూజియం ఏర్పాటు, విఎంఆర్‌డిఎ పార్కుఅభివృద్ధి, తెన్నేటి పాఉ్క వెనుకబర్మాకుచెందిన నౌకను నాఉగునెల్లో రెనోవేషన్‌చేసిపర్యాటక పరగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.జివిఎంసి పరంగాపార్కు అభివృద్ధి, రోడ్ల సుందరీకరణతోపాటుఅనేక ప్రాజెక్టులను నెలకొల్పడం జరిగిందన్నారు. జి-20 సదస్సు ల నిర్వహణ,ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ తదిర నిర్వహణల వల్ల జిల్లాఖ్యాతి మరింత పెరిగిందన్నారు. బీచ్‌లు పరిశుభ్రంగా ఉంటే పార్యాకలను ఆకర్షించవచ్చున్నారు. ఇందులో భాగంగా 5బీచ్ క్లీనింగ్ మిషన్లను తెప్పించడ జరుగుతుందన్నారు. ముందుగాజ్యోతి ప్రజల్వలన గావించి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ప్రారంభించారు.ఈ సందర్భంగా అరకు ట్రైబల్ డాన్స, నృత్యభారతి నికేతన్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన వారికి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున చేతుల మీదుగా బహుమతులు, మెమెంటోలు అందచేసారు. టూరిజం శఖ రీజినల్ డైరెక్టర్, ఈడిఎపిటిడిసి శ్రీనివాస్, సమాచారశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్,గాదిరాజు పాయెస్ జనరల్‌మేనేజర్ భరత్‌వర్మ సన్‌కాలేజీ విద్యార్థులుసంబంధిత అధికారులు, వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పాడేరు అంబేద్కర్ జంక్షన్‌లోని భారీ వినాయకుని విగ్రహం నిమజ్జనం



పాడేరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:

పాడేరు అంబేద్కర్ జంక్షన్ కొలువుదీరి ఉన్న శ్రీ వినాయక విగ్రహం నిమజ్జనం కార్యక్రమం శ్రీమోదమాంబ ఆటో యూనియన్ శ్రీసిద్దివినాయక కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న పటిష్టంప బడిన 15 అడుగుల వినాయకుని విగ్రహానికి బుధవారం సాయంత్రం నిర్వాహకులు ప్రత్యేకపూజలు నిర్వహించి భారీ విగ్రహాన్ని పెద్ద లారీపై క్రేన్ సహకారంతో పెట్టి భక్తుల ఊరేగింపుతో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.వినాయకుని నిమజ్జనం సందర్భంగా భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చుతూ తీన్‌మార్ మ్యూజిక్‌లతో యువత కేరింతలతో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.వినాయకుని ఊరేగింపు అంబేద్కర్ జంక్షన్‌నుంచి ప్రారంభమై పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వరకూ అక్కడ నుంచి మెయిన్ రోడ్డు,సినిమాహాలు సెంటర్,మీదుగా చిలకలమామిడి గెడ్డలో రాత్రి ఈ భారీ విగ్రహాన్ని నిమజ్జనం చేసారు.నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్‌శాఖ గట్టి బందోబస్తును ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వినాయకునికి నైవేద్యంగా పెట్టిన 50 కేజీల లడ్డుకు నిర్వాహకులు వేలం పాట వేసారు.ఈ లడ్డును చేజిక్కించుకోవడానికి పలువురు పోటీ పడ్డారు.అయితే ఈ వేలం పాటలో అంబేద్కర్ జంక్షన్‌లో ఉన్న టీటైె యజమాని అరుణ్ రూ.17,500 రూపాయలకు లడ్డును పాట పాడుకొని లడ్డును చేజిక్కించుకున్నారు.భారీ వినాయకుని నిమజ్జన ఊరేగింపును తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# కిండంగిలో ఘనంగా వినాయకుని నిమజ్జనం




పాడేరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:

పాడేరు మండలం కిండంగి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన ఊరేగింపు బుధవారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు,వినాయకుని నిమజ్జనం సందర్భంగా కిండంగి నుంచి నక్కలపుట్టు,సేరిబయిలు మీదుగా ఊరేగింపుగా వెళ్లి చిలకలమామిడి గెడ్డలో వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేసారు. బొర్రా నాగరాజు నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైదాన ప్రాంతాలకు తరలి పోతున్న అటవీ సంపద : ఆదివాసి జేఏసీ



దేవీపట్నం, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవటం వలనే అటవీ సంపద మైదాన ప్రాంతాలకు తరలి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నం మండల పరిధిలోని దేవారం, శరభవరం, ఉప్పాయపాలెం గ్రామాల మీదుగా ప్రతి రోజు మధ్యా హ్నం లేదా సాయంత్రం 6గం.లు తరువాత అక్రమంగా అటవీ సంపద తరలి పోతుందన్నారు. అటవీ శాఖ అధికారుల పర్య వేక్షణ లోపభూయిష్టంగా ఉండటంతో అటవీ సంపద కనుమరుగు అవుతున్న పట్టించుకునే నాధుడే కరు వాయేనన్నారు. ఇప్పటికైనా సంబంధిత అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అటవీని కాపాడేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.


## సీతం కళాశాలలో ప్రాంగణ నియామకాలు



మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 29న డబ్ల్యూ.ఎన్.ఎస్ వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించ బడతాయి. ఈ ప్రాంగణ నియామకాలలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో డిగ్రీ చదివిన విద్యార్థులు అర్హులని ఇందులో రెండు రకాల నియామకాలు ఉంటాయని డబ్ల్యూ.ఎన్.ఎస్ సంస్థ వారు తెలిపారు. ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఏదైనా డిగ్రీ విద్యార్థులు, మెడికల్ కోడింగ్‌కు బి.ఎస్సి (బి.జెడ్.సి), బి.ఫార్మసీ, ఎమ్.ఫార్మసీ విద్యార్థులు అర్హులని సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఈ అవకాశం వినియోగించుకోవాలని విద్యార్థులకి పిలుపునిచ్చారు.

## సీతంలో మూడవరోజు ఇండక్షన్ ప్రోగ్రాం డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు



మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విశాఖపట్నంకి చెందిన ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ సీఈవో ఎస్.కె.వెంకట సతీష్ విచ్చేశారు. ఆయన ఎడీప్ డైవ్ ఇన్ టు డ్రోన్ టెక్నా లజీ అనే అంశంపై ప్రసంగించారు. వివిధ రంగాల్లో డ్రోన్ల ప్రాముఖ్యతను వివరించారు. డ్రోన్ టెక్నాలజీ రైల్వే లైన్ల అధ్యయనంలో, ప్రముఖ దేవాలయాల 3డి చిత్రాలు, 2డి మ్యాపులు తయారు చేయుటకు, 3డి మోడలింగ్‌లో లిడార్ సెన్సార్లు ఉపయోగించి అతి చిన్న వస్తువులు గుర్తించడానికి, దూర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ లైన్లలో లోపాలను గుర్తించుటకు ఉపయోగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లతో విజయ్ గణపతి



మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

బాలభాను విద్యాలయంలో కరెన్సీ నోట్లతో విజయ్ గణపతికు అలంకరణ చేసి ఉన్నారు. ప్రతిరోజు వచ్చిన భక్తులకు ఈరోజు గంధపు గిన్నెను బహు మతిగా ఇవ్వడం జరిగినది. ఎప్పుడు లాగే ప్రతి ఏటా బాలభాను విద్యాల యంలో ఉన్న విద్యార్థులకు మురళి నగర్ సెక్రటరీ ఉన్నటువంటి భక్తులకు మహా ప్రసాదంగా మధ్యాహ్న భోజన కార్యక్రమం జరుపబడినది. ఈ కార్యక్రమానికి బాలభాను విద్యాలయం కమిటీ మెంబర్స్ సిహెచ్ సత్తిబాబు బిఆర్‌కే రాజు ఎస్వి సత్యనారాయణ ప్రిన్సిపాల్ ఎస్వి శుభశ్రీ టి.మనోరమణి వైస్ ప్రిన్సిపాల్ వ్యాయామ ఉపాధ్యాయుల సిహెచ్ రమణారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అంగన్వాడీ సేవలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 52వ వార్డు పరిధి అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో పలు దస్త్రాలని పరిశీలించిన ఆయన గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. ఆయన వెంట జోన్-5 కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, ఐసిడిఎస్ అర్బన్ మర్రిపాలెం ప్రాజెక్ట్ సీడీపీఓ రమణకుమారి తదితరులు ఉన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం



పెదబయలు, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్నకు చెబుదాం స్పం దన కార్యక్రమం పెదబయలు మండల నూతన కార్యాలయం లో ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు నిర్వహించారు. ఈకార్యక్రమం సుమారు 207 వినతులు స్వీకరించారు. వాటి వినతులు పరిష్కారించడానికి సర్వత్రా ఎంపీడీఓ ఎల్. పూర్ణయ్య పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతు గ్రామంలో నెలకొన్న సమస్యలు జగనన్న ప్రోగ్రాం ద్వారా వీలైనని పరిష్కరించుకోవచ్చును ఫిర్యాదులో అధికాశాతం రహదారులు మంచినీటి ఏర్పాటు కొరకు ఫిర్యాదులు స్వీకరించాడం జరిగిందన్నారు. ఫిర్యాదుల హెల్ప్ డెస్క్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటుచేసి ఫిర్యాదుదారులకు సహకరించడడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసు ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ది కొండలరావు మండల రెవెన్యూ తహశీల్దార్ కృష్ణారావు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పెదబయలు గిరిజన గురుకుల వసతి గృహాన్ని పరిశీలించిన సర్పంచ్



పెదబయలు సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పెదబయలు గిరిజన గురుకుల వసతి గృహంలో మెనూ సర్పంచ్ పాలసీ మాధవరావు పరిశీలించారు. ఎంపీటీసీ కె బొంజుబాబు స్థానిక గురుకులం వసతి గృహంలో బుధ వారం ఉదయం 9గం.కు సీతాగుంట్ట పంచాయతీ సర్పంచ్ పి మాధవరావు వసతి గృహంలో సందర్శించారు. ఉదయం పిల్లలకు అందించే అల్పాహారం పరిశీలించారు. రుచికరంగా వండిపెడుతున్నారా లేదా అని మెనూ సక్రమంగా అమలావుతున్నాయా లేదా అన్ని పిల్లలను ఆరా తీశారు. అదేవిధంగా పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ డి ఎస్ శంకర్రావుకు సూచించారు. విద్యార్థులు బయటకు తిరగకుండా తరగతి గదులోనే ఉండేటట్లు చూడాలన్నారు. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. కావున జాగ్రత్తగా ఉండాలన్నారు.సర్పంచ్ వెంట ఎంపీటీసీ కె.బొంజుబాబు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం



చింతూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యం లో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగాదిపతి పి.ఏడుకొండలు విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యాటక రంగం గురించి వాటి అభివృద్ధి గురించి ఆంధ్రప్రదేశ్ జిల్లాలో తదితర వారసత్వ కట్టడాల వాటి విశిష్టత గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ జి.హారతి మాట్లాడుతూ కల్చరల్ టూరిజం ఫుడ్ టూరిజం హరిత పెట్టుబడి, ప్రత్యా మ్నాయ టూరిజం గురించి తెలియజేసారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల గురించి, దాని అభివృద్ధి గురించి అక్కడ దొరుకుతున్న ఆహార సదుపాయాలు గురించి హొటల్ నిర్మాణం గురించి అక్కడ కల్పించే ఉద్యోగ అవకాశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.శైలజ కె.శ్రీదేవి సి.హెచ్.రాజబాబు ఆర్.మౌనిక, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన యువతలో అమోఘమైన శక్తి దాగి ఉంది : జెసిసి రిటైర్డ్ డిఎం కురసా పార్వతమ్మ



హుకుంపేట, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

గిరిజన యువతలో అమోఘమైన శక్తి దాగి ఉందని జెసిసి రిటైర్డ్ డిఎం కురసా పార్వతమ్మ అన్నారు. మండలంలోని గన్నేరు పుట్టులో ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలు పొందిన విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గిరిజన యువ కులలో అమోఘమైన క్రీడా శక్తి దాగుందని వారిని ప్రోత్సహిస్తే గొప్ప ప్రతిభను కనబరిచి, రాష్ట్రానికే కాకుండా దేశానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకొస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. హుకుంపేట మండలానికి చెందిన యువ మహిళ క్రికెటర్ వలసనైని రవణి ఇంగ్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళ అంధుల క్రికెట్‌లోబంగారు పతాకం సాధించి, ఆల్ రౌండర్‌గా నిలవటమే ఇందుకు నిదర్శనం అన్నారు. చిన్న నంది పుట్టు యువకులు మొదటి స్థానం, పెద్ద నంది పుట్టు యువకులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన యువ క్రీడాకారులకు ప్రోత్సాహక నగదుతో పాటు వాలీ బాల్ కిట్లను అందజేశారు. ప్రభుత్వం గిరిజన క్రీడాకారుల పట్ల వివక్ష ప్రదర్శిస్తోందని, సరైన ప్రోత్సాహకం ఇస్తే... గిరిజన యువకులు ఉద్యోగాలు, ఉపాధి పొందే వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడుపల్లి కొండలరావు, చీకుమద్దుల సర్పంచ్ ఎస్ బొంజన్న, దొర, గన్నేరు పుట్టు సర్పంచ్ ఎస్ కృష్ణా రావు, ఎస్‌బీఐ రాష్ట్ర స్థాయి మేనేజర్ కొండలరావు, పాడేరు ఎస్‌బీఐ మేనేజర్ కిషోర్, ఏకలవ్య ఎఫ్ సీసీ హెడ్ సతీష్, రమేష్, జిల్లా హెడ్ శ్రీనివాస్, వాటర్ షెడ్ హెడ్ గంధం శంకర్, ఏఎఫ్ సీసీ జిల్లా కొనుగోలు కేంద్రం హెడ్ నాని, ఎఫ్‌సీసీ చైర్మన్ దూసూరు నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మర్రి సుబ్బారావు, వాటర్ షెడ్ చైర్మన్ మర్రి వెంకట రావు, వైస్ చైర్మన్ గెమ్మేలి బుల్లిబాబు, యువకులు, మహిళలు, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ అన్న సంతర్పణ కార్యక్రమం



హుకుంపేట, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల ప్రధాన కూడలి వద్ద ప్రతిష్టించిన వరసిద్ధి వినాయకుని వద్ద నిర్వహించిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ అన్న సంతర్పణలో భక్తులు పాల్గొని ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొని ప్రధాన రహదారి వెంబడి వెళ్లే భక్తులం దరికీ వినాయకుని ప్రసాదం స్వీకరించమని అడుగుతూ అందరికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవుళ్ళు, వాసు, సన్యాసిరావు, నాగరాజు, నాని, రమేష్, రామరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని ప్రత్యేక ప్రార్థనలు

### టిడిపి మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు అబ్రహం

హుకుంపేట, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త



టిడిపి పార్టీఅధినేత జాతీయ నాయకుడు నారా చంద్రబాబుకు వైసిపి ప్రభుత్వం కుట్రాతో అక్రమంగా అరెస్టు చేయటం సరికా దని మాజీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. బుధవారం గూడ గ్రామంలో ఉన్న ఒక చర్చిలో తమ పార్టీ నేతల తో కలిసి చంద్రబాబు నాయుడు త్వరగా బెయిల్ పై విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పార్టీ నేతలతో గ్రామానికి సందరించి చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంపైన ప్రజలకు వివరించి గ్రామలో ఉన్న చర్చిసేవకులతో కలిసి చంద్రబాబు నిర్దోషిగా త్వరగా బయటికి రావాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడ సర్పంచ్ కంబిడి సరోజిని, టిడిపి నాయకులు జ్ఞాన్ ప్రకాష్, కామేశ్వరరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ కిషోర స్వస్త్యా కార్యక్రమం



పీఎం పాలెం, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య యూనిసెఫ్ ఆరోగ్య శాఖ, యూనిసెఫ్ (రాష్ట్రీయ కిషోర స్వస్త్యా కార్యక్రమం) కలిసి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రీజనల్ కన్సల్టేషన్ వర్క్ షాప్ అఫ్ పీర్ ఎడ్యుకేటర్స్, ఎడోలెసెంట్ యూత్ వర్క్‌షాప్ ఫోర్ పాయింట్స్ హొటల్, విశాఖపట్నం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూనిసెఫ్ వైద్య శాఖాధికారులు పాల్గొన్నారు. డా.వెంకట రవికిరణ్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్, డా.పి.రాజేంద్రప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్, డా.పి.జగదీశ్వర రావు, విశాఖపట్నం, డా.నిర్మల గ్లోరీ, స్టేట్ నోడల్ అధికారి, డా.మునిరాజ్, నేషనల్ కన్సల్టెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డా.ఎన్.వి.సమత, ప్రోగ్రాం అధికారి, విశాఖపట్నం, డా.పి.రవికుమార్, ప్రోగ్రాం అధికారి, విజయనగరం, మిస్టర్ కిరణ్ దేశాయ్, స్టేట్ కన్సల్టెంట్, డా.హీనా దీక్షిత్, డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్, విశాఖపట్నం, మిస్ట్రెస్ ఎరా శాంతిప్రియ, మేనేజర్ మృదుల, డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్, విజయనగరం, మిస్టర్ వై.కిషోర్, మేనేజర్, అల్లూరి సీతారామ రాజు జిల్లా, డా.సాలిమ భాటియా, కన్సల్టెంట్ డా.శ్రీలత, కన్సల్టెంట్, డా.విక్రమ్ రెడ్డి, కన్సల్టెంట్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ పీర్ ఎడ్యుకేటర్స్, అడోల్సెంట్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. కౌమారదశ బాలుర, బాలికల జ్ఞానం, వివేకం, నైపుణ్యాలతో జీవిత లక్ష్యాలను సాధించుకొనుటకు కృషి చేయాలని ప్రోత్సహించడం జరిగింది. డా.పి.వెంకట రవి కిరణ్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ కౌమారదశలోని ఆరోగ్య సేవలు (పోషకాహారం, ఋతుచక్రం పరిశుభ్రత అలవాట్లను) పెంపొందించుకోవాలని కౌమార బాల, బాలికలకు సలహాలు ఇవ్వడం జరిగింది.

## హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణలో రాష్ట్ర సేవలు భేష్ అన్న కేంద్ర బృందం

పీఎం పాలెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఎకలి జిమ్మోమి, అడిషనల్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్, జాతీయ ఎయిడ్స్ నియంత్రణా విభాగం, వైద్య, ఆరోగ్య మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, డా.చిన్మయిదాస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.రాజేంద్రకుమార్ లగిమ్ శెట్టి, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కోటేశ్వరి, బృందం, సూపరింటెండెంట్, జిల్లా ఎయిడ్స్, లేప్రోసి, టిబి అదికారి వారు ప్రభుత్వ ఛాతి, అంటు వ్యాధుల ఆసుపత్రి, విశాఖపట్నంలో సేఫ్ కేర్ సెంటర్ హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ఉచితంగా మందులు ఇచ్చే కేంద్రం), సమగ్ర కౌన్సిలింగ్, పరీక్ష కేంద్రమును సందర్శించి హెచ్ఐవి, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి అందుతున్న ట్రీట్మెంట్, ఇతర సేవలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఐసిటిసి కేంద్రంలో కౌన్సిలింగ్, పరీక్ష కేంద్రంలో జరుగు తున్న సేవలు అభినందించారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి, ఆంధ్ర మెడికల్ కాలేజీ నందు స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ, వైరల్ లోడ్ సెంటరును సందర్శించి హెచ్ఐవి, ఎయిడ్స్ యంత్రణలో భాగంగా అన్ని కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు. తరువాత ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి

నర్సీపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు డిపార్టుమెంట్ ఆధ్వర్యం లో ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజు అధ్యక్షతన గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి గుర్రం జాషువా ఎనలేని సేవలు అందించారన్నారు. సుమారు 200 ఖండ కావ్యాలు రచించారని చెప్పారు. తెలుగు డిపార్టుమెంట్ అధ్యాపకులు జె.ప్రసాద్ మాట్లాడుతూ గుర్రం జాషువా తన చిన్నతనం నుంచి తన తల్లిదండ్రుల కులాంతర వివాహం ద్వారా ఎన్నో అనుమా నాలకు గురయ్యారన్నారు. అయినను పట్టువదలక చదివి తెలుగు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతో మంది విద్యార్థుల జీవితాలు చక్కదిద్దారన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 22 ఎంఎస్సీ సీట్లు

నర్సీపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)లో మొదటి సంవత్సరం జాయిన్ అవుటకు 22 సీట్లు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పిజిసెట్లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ కింది షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్లు పొందాల్సి ఉంటుందన్నారు. 29న వెబ్ ఆప్షన్స్, 30న వెబ్ ఆప్షన్స్ మార్చుకొనుటకు, అక్టోబర్ 3న సీట్ అలాట్మెంట్, 5న కళాశాల రిపో ర్టింగ్ చేయడం జరుగుతుందన్నారు. కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్, బస్ పాస్, హాస్టల్ వసతితో పాటు లేబరేటరీ, ఆట స్థలం, గ్రంధాలయం, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యా సం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.



## నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కనకరావు బదిలీ

నర్సీపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కె.కనకారావును బదిలీ చేస్తూ పురపాలక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం సామర్లకోట మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబును నియమించారు. కనకారావును మంగళగిరి మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ కార్యాలయంలో రిపోర్టు చేయమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నిరుపేద గిరిజన మెడిసెన్ విద్యార్థికి ఆర్థిక సహాయం

నర్సీపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి విశాఖపట్నం ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థి కొర్ర ఇస్సా అడ్మిషన్ ఫీజ్ కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని విద్యార్థి గిరి మాస్టర్కి, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవ స్థాపకులు టి.మల్లేష్‌కు ఫోన్ ద్వారా తెలియజేయడంతో గిరి మాస్టర్, అతని సతీమణి భాగ్య మేడం తమ స్నేహితుల ద్వారా, తోటి ఉద్యోగులు నుండి రూ.64000 లను విరాళాలు సేకరించారు. ఈ విరాళాన్ని విద్యార్థికి అందజేసి గిరి మాస్టర్ దంపతులు కొండంత ధైర్యం ఇచ్చారు. అలాగే హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా రూ. 6వేల వరకు దాతలు విరాళాలు అందజేశారు. ఇవన్నీ కలిపి ఆ విద్యార్థికి అందించడం జరిగింది. అదే విధంగా నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థికి ఘనంగా సన్మానించారు. గిరిజన విద్యార్థి మెడికల్ సీటు పొందటంపై హర్షణీ యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గిరిజన ఉద్యోగులు సంఘం అధ్యక్షులు ఎస్. ధనార్జన్, లక్ష్మణరావు, ఫారెస్టర్, గిరి మాస్టర్ దంపతులు, నర్సీపట్నం రూరల్ హెడ్ కానిస్టేబుల్ కోడా బాబురావు, కొంటా బాలకృష్ణ, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి. మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టను వ్యతిరేకస్తూ కాగడాలతో నిరసన ప్రదర్శన

గాజువాక, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త




స్కిల్ డవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను వ్యతిరేకిస్తూ కాగడాలతో నిరసన ప్రదర్శన నిర్వ హించారు. విశాఖ పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షులునక్క లక్ష్మణరావు రావు, ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావుల ఆధ్వర్యంలో బుధవారం గాజువాక ఆర్టీసీ డిపో దగ్గర డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు, కొర్రయ్నాగార్జునలు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ రాజకీయంగా చంద్రబాబు నాయుడును దెబ్బతీయడానికేనని, ఇది అన్యాయం అని అన్నారు. వైకాపా ప్రభుత్వం కక్ష పూరీతమైన చర్యలు మానుకోవాలని, తక్షణమే చంద్రబాబును నిర్దోషిగా ప్రకటించి బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు బండారు అప్పారావు, నాగోతి శివాజీ, గుమ్మడి నరేంద్ర, దేవిడ్, వివిధ కంపెనీలలో పనిచేసే కార్మికులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధికారంలో ఉండి కూడా...ఇంకా ఆవేదనేనా

### సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు ఆందోళన

గొలుగొండ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు అవుతున్న... మండల పరిషత్‌లో అధికారం చేపట్టి రెండేళ్లు అవుతున్న... ఎంపీటీసీలు సర్పంచులుగా ఇంకా ఆవేదన చందాల్సిందేనా... అంటూ సర్వసభ్య సమావేశం లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు తీరుపై ఆవేదన చెందారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయని ఎప్పటికీ తమని అధికారులు గుర్తించకపోవడం గమనార్హం అంటూ సమావేశంలో వాపోయారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటిగా విద్యుత్ శాఖపై చర్చ జరగకగా పంచాయతీల అధికార పార్టీ సర్పంచు పలు సమస్యలను ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమావేశంలో తగిన చర్యలు లేవంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలకే ప్రాధాన్యత ఎక్కువగా ఉడపాల ని ప్రభుత్వం సూచనలు ఉన్నాయన్నారు. తదనంతరం ప్రజావణితలు, వ్యవసాయ అవసరాలు వాణిజ్య అవసరాలకు ప్రాధాన్తీస్తూ వస్తున్నామని తెలిపారు. అనంతరం హౌసింగ్ పై పలువురు ఎంపీటీసీలు సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు. ఇటీవలే జగనన్న ఇల్లు మంజూరులో తమకు సమాచారం ఇవ్వ కుండా సచివాలయం ఇంజనీర్ ద్వారానే లభ్యదారుల వివరాలు సేకరించడంపై ఆందోళన చెందారు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నది ప్రజా అవసరాలను తమ ద్వారా పరిష్కారం చేసేందుకేనని వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ తెలిపారు. ఇలా అయితే ప్రజలకు జవాబుగా ఎలా వ్యవహరించగలమంటూ హౌసింగ్ అధికారులను నిలదీశారు. దీంతో ఏఎల్ పురం ఎంపీటీసి రామకృష్ణ ప్రజా ప్రతినిధిగా తనకు గౌరవం లేకుండా చేస్తున్నారని హౌసింగ్ అధికారులు తీరు బాగోలేదని గత ప్రభుత్వంలో పార్టీ ఏదైనా స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. దీంతో అధికార పార్టీ సర్పంచులు, ఎంపీ టీసీలు రెబెల్ అభ్యర్థిగా ఉన్న నువ్వు టిడిపి కండువా వేసుకోగానే అయ్యన్నపాత్రుడు గొప్పైపోయాడా అంటూ ఎదురుదాడికి దిగారు. కొంతసేపు అనంతరం సమావేశం యధాతధిగా కొనసాగింది. చర్చిం చిన ప్రతి అంశం మినిట్స్ బుక్‌లో నమోదు చేయాలని ప్రతి సమావేశంలో సూచనలకే పరిమితం అవు తుందని అవి కార్యరూపం దాల్చకపోగా పరిష్కారం చూపలేకపోతున్నారని అధికారులు తీరు బాగోలేదు అంటూ నిలదీశారు. మండల పరిషత్‌కి వస్తే కనీసం గౌరవం లేకుండా సిబ్బంది వ్యవహరిస్తున్నారని వైస్ ఎంపీపీ ఆవేదన చెందారు. అధికారులు ఇప్పటికీ తమను పట్టించుకోకపోవడం బాధాకరమైన అని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించడమే తమ శాపంగా మారిందని అధికారులు భావిస్తున్నట్లు అర్థమవుతుందని రా అన్నారు. ప్రజా సంక్షేమం కోసమే అవినీతి లేని పాలన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, తహశీల్దార్ జి ఆనందరావు, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ, ఏవో వెంకట సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, ఏవో మధు అన్ని శాఖల సిబ్బంది సహాయక సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచులు, సూపర్ సర్పంచులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో ఘనంగా అన్న సమారాధన

గాజువాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



87వ వార్డులో వినాయకచవితి ఉత్సవాల సందర్భం గా గణేష్ నగర్, గవర వీధిలలో అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక వైస్సార్సీపీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గణనాధునికి నిర్వహిం చిన ప్రత్యేక పూజాకార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గం ప్రజలకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. గాజువాక మండల వైఎస్సార్సీపీ ప్రెసిడెంట్, 87వ వార్డు వైస్సార్సీపీ ప్రెసిడెంట్ బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ బొడ్డసన్యాసిరావు, ఆదారి శ్రీను, కాండ్రేగుల కనకలక్ష్మి, నాయుడు, ఆనంద్ కుమార్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే కేసులు......నిలదీస్తే నిర్భంధం



ములగాడ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వైకాపా పాలనంతా ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే నిర్భంధం అని, ప్రతిపక్షాల గొంతు నొక్కి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి గణబాబు వైకాపా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 61వ వార్డ్ మల్కాపురం ప్రధాన రహదారి వద్ద తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నేను సైతం-బాబు కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు పాల్గొని నారా చంద్రబాబునాయుడు మద్దతుగా ప్రజల చేత సంతకాలు సేకరణ నిర్వహించారు. ఆనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఈ అరెస్టు కేవలం రాజకీయ కక్ష సాధింపని, అరెస్ట్ చేశాక ఆధారాల గురించి వెతుకుతున్న పరిస్థితి బట్టి మనకి ఇది కక్ష సాధింపు చర్య అని అర్థమవుతుందని అన్నారు. నాయకులు కాకిపోలిరెడ్డి, మజ్జి సోమేశ్, మజ్జి, జోజిబాబు, చింతలపూడి సత్యన్నారాయణ, పంచదార్ల ఎల్లారావు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గాజువాక జంక్షన్లో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



గాజువాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గాజువాక జంక్షన్ నుండి 60 ఫీట్‌కు రోడ్డుకు వచ్చే నూతన డివైడర్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలంటూ అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ సెల్ నాయకులు జాగరపు శ్రీను పెదగంట్యాడ మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన జగన్ అన్నకి చెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు. జాగరపు శ్రీను మాట్లాడుతూ గాజువాక జంక్షన్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ గత 5ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, వినతి పత్రాలు అందజేస్తున్నామని అన్నారు. గాజువాక జంక్షన్ లో స్వతంత్ర సమర యోధులు విగ్రహం ఏర్పాటు కు అధికారులు ముందుకు రావాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇస్తే విగ్రహం ఏర్పాటుకు అయ్యే ఖర్చు అంత సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వతంత్రం పోరాట యోధుడు ఆర్మీ సిపాయి పాలం పెంటయ్య, జాగరపు జాజిబాబు, పాలెం గిరి, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు విజ్ఞాన కేంద్రాలు



ములగాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పుస్తకాలు విజ్ఞాన కేంద్రాలని, వీటిని చదవడం వల్ల ప్రపంచం పట్ల ఒక అవగాహన ఏర్పడుతుందని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ గ్రంథాలయ మేనేజర్ డా.ఎస్.పద్మశ్రీ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం జరిగిన విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ పుస్తకాలు ఆలోచనలను రేకెత్తిస్తాయని, ఆ ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు దారి తీస్తాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ రోజుకు రెండు పేజీలు అయిన చదవాలని అన్నారు. పుస్తక పఠనం వల్ల అనేకమంది సాధారణ వ్యక్తులు మేధావులు అయ్యారని, దేశ చరిత్రను మార్చారని అన్నారు. అనంతరం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ సౌజన్యంతో సెయింట్ ఆన్స్ కళాశాలకు కొన్ని ముఖ్య గ్రంథాలను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మశ్రీని సెయింట్ ఆన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల సుపీరియర్ సిస్టర్ జయశీల,జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, ప్రముఖ గ్రంథాలయాధికారి డాక్టర్ నరేంద్ర, సెయింట్ ఆన్స్ గ్రంధాలయాధికారి శిరీష, జాతీయ సేవా పథకం ఇంటర్మీడియట్ ప్రోగ్రాం అధికారి నదియా, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, స్థానిక యువకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను చట్టపరంగా శిక్షించాలి

### కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించిన గాజువాక జనసేన వీరమహిళలు

గాజువాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా వేణుగోపాల పురంలో బాలికపై అత్యాచారం చేసి చంపేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కొవ్వుత్తులతో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. గాజువాక నియోజక వర్గం జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో విశాఖ డైరీ నుంచి పాతగాజువాక కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం పాత గాజువాక కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వీర మహిళలు మాట్లాడుతూ వైకాపా పాలనలో మహిళలకు రక్షణ లేదని. ఇది కీచకుల పాలన అని మండిపడ్డారు. తక్షణమే నిందితులను కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో 70వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ లంకల మురళి దేవి, మాకా శాలిని, పత్తి రామలక్ష్మి, లంక లతా, అరుణ నాయుడు, మల్లిక, శంకరమ్మ, జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అమరావతిలోని అసెంబ్లీ ఆవరణలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాక నియోజకవర్గంలో దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించినం దుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో మరికొన్ని సమస్యలను సీఎం దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. పరిష్కరించాలని కోరారు. తమ కుటుంబం, గాజు వాక ప్రజలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని, తమ దీవెనలు గాజువాక ప్రజలపై ఉండాలని నాగిరెడ్డి కోరారు.

## జైల్లో పెట్టి బెదిరించడం కాదు బయటకు వస్తే తడాఖా చూపిస్తాం : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ



శృంగవరపుకోట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమంగా జైల్లో పెట్టి బెదిరించడం కాదు ఆయన బయటకు వస్తే తడాఖా చూపిస్తారని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌ను ఖండిస్తూ ఎస్.కోటలోని గాంధీ బొమ్మ జంక్షన్ సమీపంలో దారగంగమ్మ ఫంక్షన హాల్ వద్ద నిర్వహిస్తున్న నిరసనలు రిలేనిరాహారదీక్షలు కార్యక్రమం బుధవారంతో 15వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొని మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా విరక్తి చెంది ఉన్నారని సైకో సీఎం జగన్ అవినీతి ఆరాచక పాలనకు అంతమొందించే సమయం అసన్నమైందని ఆమె తెలిపారు. అతి త్వరలో మా నాయకుడు చంద్రబాబు నిజాయితీగా బయటకు వస్తారని ఆ తరువాత వైసిపి పార్టీ ఇక రోజులు లెక్క పెట్టుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్, మండల టీడీపీ అధ్యఓఉడు జీ.ఎస్ నాయుడు, నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## వినతులు వెల్లువ



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వినతులు అధిక సంఖ్యలో రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొత్తం వినతులు 76 వచ్చాయని తెలిపారు. వినతులపై స్పందిస్తూ ఆయా శాఖలకు వచ్చినటువంటి వినతులను తెలియజేసి వారి పరిష్కార మార్గంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని అందుకు రెవెన్యూ అధికారులు సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అలా కానిచో చర్యలు తప్పవని సూచించారు. అలాగే పింఛన్లపై ఫిర్యాదులు రావడంతో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని తెలిపారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందినటువంటి బీటీరోడ్డు నిర్మాణం నిమిత్తం ఎంపిపి కలెక్టర్‌కు వినతి రూపంలో తెలిపారు. మండల తెలుగుదేశంపార్టీ నాయకులు రోడ్ల మరమ్మతులు చేయించి, అభివృద్ధి చయాలని వినతి రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్డీఓ హేమలత, డిఆర్‌డిఎ పిడి కిరణ్‌కుమార్, డుమా పిడి రామచంద్రరావు, డిఎంఅండ్‌హెచ ఒ జగన్నాథరావు, ఎంపిడిఓ జి.పైడితల్లి, ఎమ్మార్వో గేదెల వెంకటర జనార్ధన్, ఇతరశాఖాధికారులు పాల్గొన్నారు.

## జగన్ నిరుంకుశ పాలనకు స్వస్తి పలకాలి



శృంగవరపుకోట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయనను వెంటనే జైల్లో నుంచి విడుదల చేయాలని సైకో సీఎం జగన్ నిరుంకశ పాలనకు స్వస్తి పలకాలంటూ రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు రిలే నిరాహారదీక్షల కార్యక్రమం నిర్వహించారు. 14వ రోజు నిర్వహిస్తున్న నిరసన రిలే నిరాహారదీక్షలు కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు మోకాళ్లపై కూర్చొని తప్పెడుగుళ్ల వాయిస్తూ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి మండల టీడీపీ అధ్యక్షుడు లగుడు రవికమార్, విశాఖపార్లమెంటు ఉపాధ్యఓఉడు ఆర్.చంద్రశేఖర్ నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ అలుపెరగని పోరాటం



గరివిడి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వ విదా య్రరంగం పరిరక్షణమే ధ్యేయంగా ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ సంఘం) నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గొర్లె పద్మావతి అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 49 ఏళ్ళు పూర్తయి 50వ యేట అడుగిడుతున్న పశువేళ అక్టోబర్ 1న విజయవాడలో జరిగే స్వర్ణత్సవ సంబరాలు పోస్టర్లను గరివిడిలో ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ప్రారంభమైన యుటిఎఫ్ ప్రస్థానం అధ్యయన, అద్యాపానం, సామాజిక స్పృహ లక్ష్యంగా ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమాలు, చేసిన ఘన చరిత్ర యుటిఎఫ్ సొంతం చేసుకుందన్నారు. ఉపాధ్యాయులు సంక్షేమానికి నిరంతరం పోరాటం చేసి హక్కులు సాధనలో విజయం సాధించిన యుటిఎఫ్ చరిత్ర అమోఘమన్నారు. స్వర్ణోత్సవ సంబరాలకు ఉపాధ్యాయ లోకం తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## రోడ్డు మంజూరు చేయాలి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన స్పందన క్యాక్రమంలో మండలంలోఆర్అండ్‌బి నుంచి ఆర్‌పేటరోడ్డు, గరగుబిల్లి నుంచి బురద వెంకటాపురం రోడ్డు, మరి పెంట నుంచి సాంబన్నవలస రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి సుంకి రోడ్డు, ఆర్అండ్‌బి నుంచి పిట్టలమెట్ట రోడ్డు, ఆర్అండ్‌బి నుంచి చికలం రోడ్డు ఆర్అండ్‌బి రోడ్డు నుంచి కారివలస రోడ్లను తక్షణమే మంజూరు చేసి వేయాల్సిందిగా అర్జీదారులు కోరారు. జంఝావతి కాలువను తక్షణమే గుర్రపు డెక్కను తొలగించి చివర పొలాల వరకు నీరు అందేటట్టు చూడాలని కలెక్టర్ వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్మంలో మండల టీడీపీ పార్టీ అధ్యఓఉడు అక్కెన మదుసూధనరావు, నాయకులు ఎం.పురుషోత్తంనాయుడు, ఎం.తవిటినాయుడు ఎం.బి విజయ అంకుశం అంబటి రాంబాబు, కోట సుమన్, యడ్ల శ్రీనివాసరావు, యామల శ్రీనివాసరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భవపై అవగాహన



కొత్తవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పిహెచ్‌సి బియ్యంపేట పరిధిలో గల తుమ్మికాపల్లి, ముసిరాం, దేవాడ, వీరభద్రపురం, ఉత్తరావల్లి, నిమ్మలపాలెం హెల్త్ అండ్ వెల్నస్ కేంద్రాలలో వైద్యాదికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎంఎల్‌హెచ్‌పిలు ఎ.ఎన్ఎం, ఆశ వర్కర్స్ ఆయుష్మాన్ హెల్త్ కార్యక్మంపై అవెర్నెస్ ప్రోగ్రాం చేసినట్లు హెచ .వి పద్మావతి తెలిపారు. హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలలో ఎన్‌సిడి, డిసి స్క్రీనింగ్, ప్రజలు ఆహార అలవాట్లు, జీవన శైలి, వ్యాయామం, యోగాపై అవగాహన, డ్రగ్ డిస్ట్రిబ్యూషన్, ఇంటింటికి ఆయుష్మాన్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అందరికీ బిపి, సుగర్, హెచ్.బి.టెస్ట్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎస్ జగదాంబ, ఈఓలు నరసింహారావు, తిరుపతిరావు, హెచ్.ఎస్ ఈశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పిలు కామేశ్వరి, గీతిక, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజాస్వామ్య ఉద్యమం దీనిని ఎవరు ఆపలేరు



రామభద్రపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ రామభద్రపురం తెలుగుదేశంపార్టీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అభిమానులు బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి బేబినాయన అధ్యక్షతన సామూహిక నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ సామహిక నిరాహారదీక్ష రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు ఆధ్వర్యంలో జరిగింది. బేబీనాయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై వైఎస్సార్‌సిపి ప్రభుత్వం అనాగరిక చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, మండలంలో గల సర్పంచ్, ఎంపిటిసిలు, అభిమానులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## భారీ అన్నదాన సమారాధన

కొత్తవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని చిన్నిపాలెం గ్రామంలోని శ్రీ సిద్ధివినాయక నవరాత్రి సందర్భంగా బుధవారం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలతో చిరుతలు, తప్పెటగుళళ, డ్యాన్స్‌లు, వినాయకునికి నిమజ్జనం జరిగింది. ఈ కార్యక్రమలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలు పంపిణీ



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని ఎల్విన్‌పేట పంచాయతీ పరిధిలో గల రేగులపాడు గిరిజన గ్రామంలో రీ సర్వే పూర్తి చేసిన భూములకు ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్ఎస్ చైతన్య స్రవంతి బుధవారం జగనన్న శాశ్వత భూహక్కు పథకం కింద పలువురు లబ్దిదారులకు భూ పట్టాలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద 15 మంది గిరిజన లబ్దిదారులకు ఆమె చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఇందులో భాగమే జగనన్న శాశ్వత భూ హక్కు పథకం జగన్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. గతంలో ఇలాంటి పథకాలు లేకపోవడం వల్ల గ్రామాల్లోని తగాదాలు సమస్యలు తలెత్తేవన్నారు. ఈ పథకాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ బాబూరావు, ఎల్విన్‌పేట గ్రామ సచివాలయ కార్యదర్శి కమార్, వాలంటీర్ జానకి లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల వయసు పైబడినా .....

### చంద్రబాబు కోసం పుణ్యక్షేత్రాలకు పాదయాత్రలు -పార్టీ నేతల నుంచి ప్రశంసలు అందుకున్న 'దంతులూరి'



నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త

ఆయనో 63 ఏళ్ల వృద్ధుడు....చంద్రబాబు అంటే వల్లమాలిన అభిమానం.తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతూ అటు పార్టీకి, ఇటు ప్రజలకు సేవ చేస్తున్నారు. ప్రజాభిమానం కూడా పెంచుకున్నారు.ఎంపీటీసీగా కూడా ఒక సారి ప్రజా ప్రతినిధి బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల చంద్రబాబునాయుడుపై కేసులు నమోదు, అరెస్టు, రిమాండ్ పరిణామాలకు ఆయన గుండె తరుక్కుపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు తన స్వగ్రామం నెల్లిమర్ల నియోజక వర్గం, పూసపాటిరేగ మండల పరిధిలోని కనిమెల్లకు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న కామవరం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తను ఒక్కరే రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఒక వైపు వయసు పైబడినప్పటికి నిరాహార దీక్షలకు తనంతట తానే నిర్ణయం తీసుకోవడం, అనుకున్నదే తడవుగా జాతీయ రహదారి పక్కనే దీక్ష ప్రారంబించడంతో పార్టీకి చెందిన ఇతర ప్రాంతాల ప్రతినిధులు ప్రతి రోజు అక్కడకు చేరుకుని ఆయనకు సంఫీభావం తెలిపి మద్దతునిచ్చారు. అదే ఉత్సాహంతో ఆయన ఐదు రోజుల దీక్ష పూర్తయిన తర్వాత చంద్రబాబుకు మంచి జరగాలని కోరుకుంటూ,కేసుల నుంచి విముక్తి కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం సుమారు 45 కిలో మీటర్ల దూరంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి సూర్యనారాయణమూర్తి ఆలయానికి వెళ్లి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లుగానే మూడు రోజుల కిందట అరసవిల్లి పుణ్యక్షేత్రానికి పాదయాత్రను సక్సెస్ చేసి పూజలు నిర్వహించారు. మళ్లీ తన స్వగ్రామానికి 22 కిలో మీటర్ల దూరంలో ఉన్న నెల్లిమర్ల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి సైతం బుధవారం ఉదయం తన అనుచరులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను కూడా సక్సెస్ చేసి పూజలు చేసి అర్చకులనుంచి ఆశీర్వాదం అందుకున్నారు. చంద్రబాబును కేసుల నుంచి బయటకు తీసుకురావాల్సిన బాధ్యత మీదే శ్రీరామచంద్రా అంటూ దేవుడిపై భారం వదిలేశారు. ఈ వయసులో కూడా కేవలం చంద్రబాబుపై అభిమానంతో పాదయాత్రలు చేసిన 'రాజు' గారిని పార్టీ నాయకులు అభినందించారు. విషయం తెలుసుకున్న నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖరరావు,కర్రోతు సత్యనారాయణ, కడగల ఆనంద్‌కుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, ఏఎంసి మాజీ ఛైర్మన్ దల్లి ముత్యాలరెడ్డి, రామతీర్ధం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, గేదెల మహేష్ తదితయలు రామతీర్ధం ఆలయానికి చేరుకుని సూర్యనారాయణ మూర్తి రాజును అభినందించారు. సూర్యనారాయణమూర్తి రాజు చేపట్టిన రామతీర్థం పాదయాత్రలో ఆయనతో పాటు కనిమెల్ల మాజీ సర్పంచ్ నడిపేన అప్పలస్వామినాయుడు, గ్రామ కమిటి అధ్యక్షుడు నడిపేన రమేష్, మాజీ ఎంపిటిసీ దురగాసి సూర్యారావు,వాల్లె రామునాయుడు,దంతులూరి శివాజీరాజు,కంది సురేష్, కంది తాతప్పడు,రాంబాబు, రామకృష్ణ తదితరులు ఆయనతో పాటు పాదయాత్రలో కలిసి నడిచారు.

## ఓటమి భయంతోనే జగన్ అప్రజాస్వామిక పద్దతులు

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ఓటమి చెందుతామనే భయంతోనే సిఎం జగన్‌మోహనరెడ్డి చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలులో పెట్టారని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో 15వ రోజు బుధవారం కూడా రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో బుధవారం పద్మశాలి సాధికారిత కమిటి సభ్యులు దీక్ష వహించారు. శిబిరంలో ఈ రోజు పద్మశాలి సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్,జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు,సభ్యులు నీలంశెట్టి భాస్కరరావు,పొన్నగంటి శంకరరావు, కర్రి రామారావు,యర్రా కృష్ణ , కాకర్ల లక్ష్మణరావు, దేవాంగుల సాధికార రాష్ట్ర సభ్యులు కొండపల్లి లక్ష్మణరావు తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించి బంగార్రాజు మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ అప్రజాస్వామిక పద్దతులను అనుసరిస్తున్నారని ఆరోపించారు.అయినప్పటికి అంతిమ విజయం చంద్రబాబే సాధిస్తారని అన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతు చంద్రబాబుకు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్,మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, సీనియర్ నాయకుడు దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు, దల్లి ముత్యాల రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పసుపులేటి గోపి, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,తెలుగు యువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ నారాయణరావు



నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త

విద్యార్ధులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు సూచించారు. స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ మేరకు బుధవారం విద్యార్ధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ జీవితంలో అభివృద్ధి చెందేందుకు విద్యార్ధి దశ అత్యంత కిలకమని అన్నారు. కళాశాల విద్య ప్రారంభమవుతున్న ఈ దశలో ప్రతి ఒక్కరు చదువుపైనే దృష్టి సారించాలని అన్నారు.మద్యం, గంజాయి, సిగరెట్ తదితర మత్తు పదార్ధాలవైపు ఆకర్షితులైతే జీవితం నాశనం అవుతుందని అన్నారు. నిషేదిత గంజాయి తదితర పదార్ధాలు అమ మ్మకం చేసినా, కొనుగోలు చేసిన, రవాణా చేసినా శిక్షార్హులేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సరంక్షణ కార్యదర్శి, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్ధులు పాల్గొన్నారు

## పర్యాటక అభివృద్ధిపై మంత్రి రోజాతో చర్చించా !

నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త



అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజాను విజయవాడలో బుధవారం కలిసి చర్చించినట్లు రాష్ట్ర టూరిజం డెవెలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం చర్చించినట్లు రేగాన తెలిపారు. గతంతో పోలిస్తే తమ వైసిపి ప్రభుత్వ హయాంలోనే పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని రేగాన వివరించారు.

## గడసాం వాలంటీర్‌గా సంతోషి నియామకం

దత్తిరాజేరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని గడసాం వార్డు వాలంటీర్‌గా నేతేటి సంతోషికి నియామక పత్రాన్ని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు చేతుల మీదుగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వలంటీరతో మాట్లాడుతూ నీకు ఇచ్చిన 50 కుటుంబాలకు ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా పని చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేసే మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలకు సేవలు చేసి గుర్తింపు తెచ్చుకోవాలని ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, ఎంపిడివో సుబ్రహ్మణ్యం సచివాలయ కన్వీనర్ నేతేటి వెంకటరమణ వైసిపి నాయకులు

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఎటి అగ్రహారంలో జనసేన నాయకుల ప్రచారం

నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త

మండలంలోని ఎటి అగ్రహారం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు బుధవారం పర్యటించారు. మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు మద్దతు నివ్వాలని, జనసేన సభ్యత్వం తీసుకవాలని వారు అభ్యర్ధించారు. రాష్ట్రాభివృద్ధి జనసేన తో నే సాధ్యమని ఆ పార్టీ నాయకులు కరుమజ్జి గోవింద, ఆల్తి రామచంద్ర, రెవ్వల రమణ తదితరులు అన్నారు.ఈ కార్యక్రమంలో సువ్వాడ రమణ, వాసు,, అనిల్‌కుమార్, స్వామి ,మహేష్, నాని, సత్యనారాయణ,షన్ముఖ్, సురేష్ పాల్గొన్నారు.

## 724 వినాయక మండపాలకు రూ.21.72 లక్షలు విరాళం

### టిడిపి నేత బంగార్రాజు ధాతృత్వం

నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు గణపతి ఉత్సవాల సందర్భంగా భక్తి భావంతో పాటు ధాతృత్వ గుణాన్ని కూడా చూపించారు. గత 15 ఏళ్ల కాలంగా గణపతి ఉత్సవాల సమయంలో తన వద్దకు వచ్చిన ఉత్సవ నిర్వాహకులకు తన ఆర్ధిక సాయాన్ని అందించడం పరిపాటిగా వస్తున్నది. ఈ ఏడాది తన ఆధ్యాత్మిక సేవ, ధాతృత్వ గుణం కలబోసి నేరుగా వినాయక మండపాలకే వెళ్లి చెరో మూడు వేల రూపాయిల వంతున మొత్తం నెల్లిమర్ల నియోజక వర్గంలో 724 వినాయక మండపాలకు 21 లక్షల 72 వేల రూపాయలు అందజేసి భక్తుల ప్రశంసలు అందుకున్నారు. నెల్లిమర్ల మండలంలో 115 వినాయక మండపాలకు 3,45,000 రూపాయిలు, నెల్లిమర్ల నగర పంచాయితీలో 45 మండపాలకు 1.35.000 రూపాయిలు, డెంకాడ మండలంలో 168 మండపాలకు 5,04,000, పూసపాటిరేగ మండలంలో 194 మండపాలకు 5,82,000 రూపాయిలు, భోగాపురం మండలంలో 162 మండపాలకు 4,86,000 రూపాయిలు, స్వగ్రామం పోలిపల్లిలో 40 మండపాలకు 1.20,000 రూపాయిలు విరాళాలుగా ఇచ్చినట్లు కర్రోతు బంగార్రాజు ఇక్కడి విలేకర్లకు వెల్లడించారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్

### టిడిపి రాష్ట్ర నాయకుడు శివరామకృష్ణ విమర్శ

గజపతినగరం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో అరాచక, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాభిమానం పొందలేక ప్రతిపక్ష నేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని శివరామకృష్ణ బుధవారం కూడా కొనసాగించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షలతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. జగన్ అరాచక పాలనను, వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో జరుగునున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటుతో బుద్ధి చెబుతారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, ఆర్.అరుణ, లెంక చిన్నమ్మ, సత్యనారాయణ, ఎన్నింటి అప్పలరాజు, అప్పారావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఉధృతమైన నిరసనలు



కురుపాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కురుపాం నియోజవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరేషచంద్రదేవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, కన్వీనర్స్ కలిశెట్టి కొండయ్య, కన్నా, కృష్ణబాబు, వెంకటరావు, రమేష్, మీసాల ప్రశాంత్, సాయి తాడంగి రామారావు, బుజ్జి , ఆకుల రమేష్, కర్రీ శ్రీను, వెంకటరావు, బలగ రామకృష్ణ, అజిత్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాచిపెంటలో జగనన్న కాలనీ వద్ద అక్రమ కట్టడాల భవనం

పాచిపెంట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పాచిపెంటలో జగనన్న కాలనీ వద్ద అక్రమ కట్టడాల భవనం యధావిధిగా కొనసాగిస్తున్నారు. ఇటీవల ఇక్కడ అక్రమ భవన నిర్మాణం చేపడుతున్నారని స్థానిక విలేకరులు మండల తహశీల్దార్ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపడుతున్న భవన వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమంగా నిర్మిస్తున్న భవన పునాదిలో నిర్మాణం చేపడుతున్న నిర్వాహకులు ఇసుక ఫిల్లింగ్ చేయడం గమనార్హం. అక్రమ కట్టడాలు నిలుపుదల చేయకపోతే కడుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రాజశేఖర్ హెచ్చరిస్తున్నారు.

## తెలుగుదేశం తమ్ముళ్ళు అర్ధనగ్న నిరసన : సంధ్యారాణి

సాలూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న రహదారిపై టీడీపీ అదినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం ఉదయం పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న మహానాయకుడు చంద్రబాబును అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేయడం వైకాపా కక్షపూరిత చర్యని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడుని జైల్లో పెట్టించిన ఏ సౌకర్యాలు కల్పించకుండా మానసిక క్షోభకు గురి చేస్తున్న ఈ దుర్మార్గపు వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం కుట్రను ప్రజలకు తెలియజేయాలని ఈ నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. చంద్రబాబు జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకి వచ్చే వరకు ఈ నిరసన కార్యక్రమాలు చేస్తామని అవసరమేతే జిల్లా రాష్ట్రస్థాయిలోని అంతేకాకుండా తాడేపల్లి గూడెం జగన్మోహన్‌రెడ్డి ఇంటి ముందు కూడా నిరసనలు కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, లక్ష్మో మ్మజి, హర్షవర్ధన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

గజపతినగరం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలు బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సహంగా జరిగాయి. అండర్ -14 అండర్ 17బాలుర, బాలికల వాలీబాల్ పోటీలకు సంబంధించి నియోజకవర్గంలోని గజపతినగరం బొండపల్లి, గంట్యాడ, దత్తిరాజేరు, మండలాలతోపాటు మెంటాడ మండలాల కూడా పోటీల్లో పాల్గొన్నారు. పోటీల అనంతరం నియోజకవర్గ అండర 14,17 బాలుర,బాలికలజ జట్లను విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేశారు. ఈ పోటీలను నియోజకవర్గ ఇన్‌చార్జి చింత సత్యనారాయణ ఆద్వర్యంలో జరిగాయి. అలాగే ఐదు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది..



పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో పర్యావరణహితం కోరుకుంటోంది నేటి యువత. ఈ ఆలోచనతోనే మట్టి గణపతులకు ప్రాధాన్య మివ్వడం పరిపాటిగా మారిపోయింది. అయితే ఈ మట్టిని కూడా వృథా చేయకూడదనుకున్నారు ముంబయికి చెందిన రింటూ రాథోడ్. అందుకే తినే పదార్థాలైన చాక్లెట్, చిరుధాన్యాలతో రెండడుగుల ఎడిబుల్ వినాయకుడిని తయారుచేశారామె. వృత్తిరీత్యా కేక్ ఆర్టిస్ట్ అయిన ఆమె. చాక్లెట్‌తో అందమైన కళాకృతుల్ని రూపొందించడంలోనూ దిట్ట. అయితే దీతూ ఇలా ఎడిబుల్ గణపతి ప్రతిమను తయారు చేయడం ఇది తొలిసారి కాదు. గత 13 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారామె. ఏటా 'రింటూస్ చాక్లెట్ గణేశా' పేరుతో వివిధ రకాల డిజైన్లలో గణపతి ప్రతిమల్ని తయారు చేస్తోన్న ఈ బేకర్.. ఈ ఏడాది తాను తయారుచేసిన చాక్లెట్ మిల్లెట్ గణపతి ప్రతిమ ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఎప్పటిలాగే ఈసారీ ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో రింటూ గురించి, ఆమె తయారు చేసిన మిల్లెట్ గణపతి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం...

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పుట్టి పెరిగిన రింటూ కల్యాణి రాథోడ్ ప్రస్తుతం ముంబయిలో స్థిరపడ్డారు. ఆమెకు చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే బరోడాలోని ఎంఎస్ యూనివర్సిటీలో 'ఫ్యాకల్టీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్'లో ఉన్నత విద్యనభ్యసించారు. కమర్షియల్ డిజైనింగ్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ పట్టా అందుకున్నారు. రింటూ పిజిలో గోల్డ్ మెడలిస్ట్ కూడా.

**టీ పెట్టడమే రాదు !...** చిన్నతనం నుంచి కళలపై మక్కువ ఉన్న రింటూ భరతనాట్యం డ్యాన్సర్‌గా, పెయింటర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే పాకశాస్త్రంలో ముక్కువ పెరిగింది మాత్రం పెళ్లి తర్వాతే అంటున్నారామె. పెళ్లికి ముందు వరకు నాకు టీ పెట్టడమే రాదు. పెళ్లయ్యాకే వంట నాకు పరిచయమైంది. క్రమంగా నాలో ఉన్న పాకశాస్త్ర ప్రావీణ్యం, కొత్త వంటకాలు చేయడంలో ఆసక్తి.. వంటివన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. అలా బేకింగ్‌పైనా మక్కువ పెరిగింది. చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేయడమూ నేర్చుకున్నా.. అంటోన్న రింటూ వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా కస్టమైజ్‌డ్ కేక్స్, సందర్భాన్ని బట్టి త్రీడీ కేక్స్, చాక్లెట్ స్కల్ప్‌చర్స్ తయారుచేస్తూ ప్రపంచవ్యాప్తి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ప్రతి వినాయక చవితికి చాక్లెట్, ఇతర పదార్థాలతో ఎడిబుల్ గణపతి ప్రతిమల్ని తయారుచేస్తూ మరింత పావులారిటీ సంపాదించుకున్నారామె. రింటూస్ చాక్లెట్ గణేశా పేరుతో గత 13 ఏళ్లుగా వివిధ ఆకృతుల్లో ఆమె తయారుచేస్తోన్న ఈ ప్రతిమలు, ఆమె కాన్సెప్ట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.



**చాక్లెట్-మిల్లెట్స్‌తో...** వైట్ చాక్లెట్, డార్క్ చాక్లెట్, రోజ్‌మిల్క్, ఖీర్.. ఇలా వివిధ రకాల పదార్థాలతో వేర్వేరు రూపాల్లో గణపతి ప్రతిమల్ని తయారుచేస్తోన్న రింటూ.. గతేడాది పంచముఖ గణపతి విగ్రహంతో ఆకట్టుకున్నారు. ఇక ఈసారి చాక్లెట్-మిల్లెట్స్ తో ఆరోగ్యకరమైన గణపతిని తయారుచేశారామె. 'నా ఆలోచనలన్నీ పర్యావరణహితం కోరుకుంటాయి. ఏటికేడు నేను తయారుచేసే గణపతి విగ్రహాల్లోనూ ఇదే సూత్రం పాటిస్తున్నా. పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇంట్లోనే సులభంగా నిమజ్జనం చేసుకునేలా ఈ ప్రతిమల్ని రూపొందిస్తున్నా. అలా ఈ ఏడాది తొమ్మిది రకాల చిరుధాన్యాలు, డార్క్, చాక్లెట్, డ్రైఫ్రూట్స్, నట్స్, గింజలు బెల్లం సత్తు, యాలకులు, మొదలైన పదార్థాలతో ఎడిబుల్ చాక్లెట్-మిల్లెట్ గణపతి విగ్రహాన్ని తయారుచేశా. ఇక ఈ విగ్రహం దృఢంగా ఉండడానికి గోంద్ (ఎడిబుల్ గమ్) వాడాను. భారత ప్రభుత్వం ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఈ సారి మిల్లెట్ కాన్సెప్ట్‌తో వినాయకుడిని తీర్చిదిద్దాను. ఇక ఇటీవలే న్యాచురోపతి కోర్సు పూర్తిచేసిన నేను.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించి.. వృశ్చికాసనం వేసినట్లుగా ఉన్న ఈ ప్రతిమను రూపొందించాను ఈ ఏడాది గణపతి విగ్రహ ఆర్డర్లన్నీ పూర్తయ్యాకే దీన్ని తయారుచేశా. రెండడుగుల ఎత్తు, 40 కిలోల బరువున్న ఈ విగ్రహాన్ని తయారు చేయడానికి నాకు 30 గంటల సమయం పట్టింది. ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితం.. వంటివన్నీ ఈ విగ్రహంలో ప్రతిబింబిస్తున్నాయి. అంటోన్న రింటూ ఈ గణపతి ప్రతి ఫొటోల్ని తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ప్రతి ఏడాదిలాగే ఈసారీ ఈ విగ్రహాన్ని 11వ రోజు ఈ రోజు పాలతో నిమజ్జనం చేసి.. ఆ మిశ్రమాన్ని పేద చిన్నారులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నట్లు చెబుతున్నారామె.

**సమాజ సేవలోనూ...** బేకింగ్, చాక్లెట్‌తో వివిధ కళాకృతులు తయారుచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రింటూ.. తనలో ఉన్న ఈ నైపుణ్యాల్ని నలుగురికీ పంచుతూ వారికీ బేకింగ్ మెలకువలు నేర్పుతున్నారు. ఈ క్రమంలో వర్క్‌షాప్స్ కూడా నిర్వహిస్తూ చాక్లెట్‌తో గణపతి విగ్రహాల తయారీపై ఔత్సాహికులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. రింటూకు సామాజిక స్పృహ కూడా ఎక్కువే. ఈ క్రమంలోనే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, నిర్వహించడం.. వంటివి చేస్తుంటారామె. 'ది ఫుడ్ ఆర్మీ' పేరుతో ఓ వేదికను ఏర్పాటుచేసిన ఆమె. పేదలు, ఆకలితో అలమటించే వారికి ఆహారం అందిస్తున్నారు. ఇక వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఆహార పొట్లాలు, తగు నీరు పంపిణీ చేస్తున్నారు. తన డిజైనింగ్ నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు రివార్డులు అందుకున్న రింటూ.. ఖాళీ సమయాల్లో ప్రయాణాలు చేయడానికి సాహసోపేతమైన క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతానంటున్నారు. ❑



# మధ్యాహ్నం నిద్ర ఆరోగ్యానికి మంచిది కాదా?

శరీరానికి నిద్ర చాలా అవసరం. సాధారణంగా మనిషికి కనీసం 7 గంటలు పాటు నిద్ర అవసరం. అయితే మనలో చాలామందికి మధ్యాహ్నం పూట నిద్రపోయే అలవాటు ఉంటుంది. మధ్యాహ్నం భోజనం చేశాక కాసేపయినా కునుకు తీయాలను కుంటారు. అయితే ఇదంత మంచిది కాదంటున్నారు నిపుణులు. 20 నిమిషాల నుంచి అరగంట వరకు నిద్రపోతే పర్వాలేదుగానీ. గంటల తరబడి నిద్రపోతే తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయట.

కునుకు తీస్తున్నారా? ఇక అంతే సంగతి...

- పగటిపూట తరచుగా నిద్రపోయే వారిలో అధిక బరువు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- మధ్యాహ్న ఎక్కువసేపు నిద్రపోయే వారిలో కార్డియోవాస్కులర్ వ్యాధి 34 శాతం పెరిగినట్లు నిపుణులు గుర్తించారు.
- గంటల తరబడి నిద్రపోవడం వల్ల రాత్రినిద్రకు భంగం కలుగుతుందని, దీనివల్ల ఉదయం పూట అలసటగా ఉంటుందట.
- తరచూ మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల నిద్రలేమి సమస్య తలెత్తుందని, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అధ్యయనంలో వెల్లడైంది.
- మరీ ముఖ్యంగా 20 ఏళ్ల పైబడిన వారు మధ్యాహ్నం అస్సలు నిద్రపోకూడదట. ఇది అనారోగ్య సమస్యలకు దారితీస్తుందట.
- మధ్యాహ్నం 90 నిమిషాల కంటే ఎక్కువసేపు నిద్రపోయే వారికి పక్షవాతం వచ్చే ప్రమాదం 25 శాతం ఉంటుందని మెడికల్ జర్నల్ ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ నిపుణులు తెలిపారు.
- మధ్యాహ్న నిద్ర వల్ల రాత్రి సమయాల్లో సరిగా నిద్రపోరు, దీనివల్ల రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, డిప్రెషన్ వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఏ సమయంలో నిద్రపోతే మంచిది.....**

మధ్యాహ్నం నిద్రపోయేవారిలో చాలామందికి ఏ సమయంలో ఎప్పటినుంచి నిద్రపోతే మంచిది అన్న సందేహం ఉంటుంది. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల మధ్యలోనే చిన్న కునుకు తీస్తే మంచిదట. అది కూడా 10 నుంచి గరిష్టంగా 30 నిమిషాల వరకు మధ్యాహ్నం నిద్రపోతే ఆరోగ్యానికి కూడా మంచిదే. ❑







# అందానికి లక్ష్మీ జుంకాలు..

ఆభరణాలంటే ఇష్టం లేని ఆడవారుండరు. ఒంటి మీద నగలెన్ని ఉన్నా ముఖంలో కళ ఉట్టిపడాలంటే ఈ లక్ష్మీ కమ్మలను పెట్టుకుని చూడండి. సాక్షాత్తు అమ్మవారి రూపం పీఠం వేసుకుని కూర్చున్నట్లే అనిపిస్తాయి. ఈ బుట్టలు. బాగున్నాయి కదూ! ఓసారి ప్రయత్నించేయండి.















# పాలకూరతో పొంగనాలు..



కావల్సినవి : పాలకూర-2 కప్పులు (పేస్ట్ చెయ్యాలి), అటుకులు-పావు కప్పు (ఒకసారి కడిగేసుకుని, 2 లేదా 3 నిమిషాల పాటు.. కొద్దిగా మంచినీటిలో నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి). ఉప్మారవ్వ-ముప్పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, మజ్జిగ-పావు కప్పుపైనే, శనగపప్పు-1 టేబుల్ స్పూన్, ఉప్పు, నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా...** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో..పాలకూర గుజ్జు, ఉప్మారవ్వ, బియ్యపిండి, ఉప్పు, నానబెట్టిన అటుకులు గుజ్జు వేసుకుని..కొద్ది కొద్దిగా మజ్జిగ వేసుకుంటూ బాగా కలిపి.. 10 నిమిషాల పాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో రవ్వ, తగినంత ఉప్పు వేసుకుని.. మజ్జిగతో కాస్త జారుగా చేసుకోవాలి. ఇప్పుడు పొంగనాల పాన్‌లో ప్రతి గుంత లోనూ కొద్ది కొద్దిగా నూనె వేసుకుని.. అందులో రవ్వ మిశ్రమాన్ని వేసుకుని ఇరువైపు లా దోరగా వేయించుకోవాలి. టమోటో సాస్‌తో తింటే ఇవి భలే రుచిగా ఉంటాయి. ❑

# శాపంకాదు, ప్రవర్తనాలోపం

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న : నాదొక విచిత్ర పరిస్థితి. తెలిసిన విషయాలు కొన్ని గంటలు కూడ దాచుకోలేనిది. ఎంత పెద్ద రహస్యమైనా ఎవరో ఒకరికి చెప్పక పోతే మానసు అల్లకల్లోలమై పోతుంది. శరీరంఅంతా చమటపడుతుంది .గుండె వేగంగా కొట్టుకుంటుంది.కడుపులో నొప్పి ప్రారంభం అవుతుంది. వాంతులు విరేచనాలను ఆపడం ఎంత కష్టమో రహస్యాలు దాచడం నాకు అంత కష్టంగా ఉంది. ఇది అలవాటో లేక ఏదైనా మానసిక రుగ్మతో తెలియడంలేదు.దీనికి నా స్నేహితులు కూడా ఒక కారణం అనిపిస్తుంది. నేను చెప్పకూడదు అని భావించినా వారు ఒత్తిడి చేయడంలేదా అలిగిపోవడం వల్ల చెప్పవలసి వస్తోంది. నేను చిన్న పిల్లలను కాదు. బాగాచదువుకుని మంచి ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు 26 సంవత్సరాలు. విద్య, వివేకం, జ్ఞానం, సంస్కారం ఉన్న నేను ఈ బలహీనతలను జయించలేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ సమస్య నుంచి బయటపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నాను. రోజు కొద్ది సేపు దేవుని ప్రార్థిస్తున్నాను. క్రమం తప్పకుండా ధ్యానసాధన చేస్తున్నాను. అయినా నన్ను నేను నియంత్రించు కోలేకపోతున్నాను. దీనివల్ల కొన్ని సమస్యలు, కొందరికి నష్టాలు తలెత్తాయి.

నా స్నేహితురాలు ఒక అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌తో పాటు మరొక అబ్బాయితో సన్నిహితంగా ఉంటుంది. ఇద్దరిని కొద్దిరోజుల పాటు పరిశీలించి ఒకరిని ఎంపిక చేసుకుంటానని చెప్పింది. ఆ విషయం దాచుకోలేక ఇద్దరికి చెప్పేసాను. ఇది పెద్ద గొడవకు దారితీసింది. నా స్నేహితులు అందరూ నన్ను తప్పు పట్టారు. అలాగే ఆఫీసులో ఒకరి విషయాలు ఒకరికి చెప్పడం వల్ల తరచు సమస్యలు వస్తున్నాయి. దీంతో నాతో మాట్లాడాలంటే కొందరు భయపడుతున్నారు. నేను చిన్నప్పుడు విన్నమాటలు నా విషయంలో జరుగుతున్నది అనిపిస్తోంది. కుంతీదేవి కురుక్షేత్ర యుద్ధంలో పాండవులను చంపవద్దని ప్రాధేయపడటానికి తన రహస్య పుత్రుడు అయిన కర్ణుని వద్దకు వెళ్లింది. ఆ సందర్భంలో ఆయన ఆడవారినోటిలో రహస్యాలు దాగవని శాపం పెట్టాడు.రామాయణంలో బట్టలు ఉతికే వారి మాటలు విన్న గూడచారి ఆ విషయం దాచుకోలేక రామునికి చెప్పాడు. దీంతో ప్రజలు అనుమానిస్తున్నందున శ్రీరాముడు సీతాదేవిని అడవులకు పంపారు. ఇలాగే నాకు కూడా ఏదైనా శాపాలు ఎదురయ్యాయో అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్య నుంచి బయట పడటానికి నాకు సరైన సలహా చెప్పండి.

**- ఒక సోదరి, నెట్లారు.**



**జవాబు :** అమ్మా మీది శాపంకాదు ప్రవర్తనా లోపం. పూర్వం విజ్ఞానలేమి వల్ల ప్రతివిషయాన్ని పాపం పుణ్యం, శాపం, వరం అనేవారు. అప్పటిల్లో కథలు చెప్పేవారు కూడ గత జన్మ శాపం లేదా పుణ్యం అంటూ వృత్తాంతాలు రాసేవారు. ప్రకృతి సహజంగా జరిగే అంశాలకు, మానసిక ధోరణులు, ప్రవర్తనలకు కర్మ సిద్ధాంతాలు ఆపాదించి చెప్పేవారు. అయితే ఇప్పుడు వివిధ కోణాలలో శాస్త్రీయత విస్తరించింది. మనిషి వ్యక్తిత్వ నిర్మాణం, అలవాట్లు ఆలోచనలు, ప్రవర్తన తదితర అంశాలపై లోతుగా అధ్యయనాలు, పరిశోధనలు జరిగాయి. అలవాట్లు, భయాలు, వ్యసనాలు, ఫోబియాలు మనిషినిఎలా ఆవహిస్తాయో అర్థం చేసుకుంటున్నాము. అలాగే మానసిక రుగ్మతలు తలెత్తడానికి కారణాలు, పరిష్కారమార్గాలు తెలుసుకుంటున్నాము. కొన్ని సందర్భాలలో మాటలకు తగ్గని సమస్యలను మందులతో తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కోణంలో చాలా వరకు సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు సఫలీకృతులు అవుతున్నారు. అత్యంత సంక్లిష్టమైన రుగ్మతలను పూర్తిగా తగ్గించలేక పోయినా నియంత్రించగలుగుతున్నారు. ఇవన్నీ చదివి మీరు భయపడవలసిన పనిలేదు. మీతోపాటు పాఠకులకు అవగాహనకోసం రాయవలసివచ్చింది. ఇక మీ విషయానికి వస్తే అలవాటుగా ఉన్న అంశం మీ ప్రవర్తనలో భాగమయ్యింది. సహజంగా ప్రతివారికి ఇతరుల విషయం తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది. దీంతో ఇతరుల విషయాలు, సమస్యలు శ్రద్ధగా వింటుంటారు. దానిని మరికొందరితో పంచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఇలా విషయాలు, తెలుసుకుని, సమాచారం అందించే వారికి ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. దీనితో తమకు తెలిసిన విషయం అందరికంటే ముందుగా చెప్పి, విలువ పెంచుకోవాలని కొందరికి అనిపిస్తుంది. నెమ్మదిగా అలవాటు చేసుకుంటారు. అది ప్రవర్తనలో భాగమవుతుంది. ఇప్పుడు సోషియల్ మీడియా, మీడియా వార్తా పత్రికలు కూడా సమాచారం సేకరించడం, అందించడంలో పోటీ పడుతున్న విషయం తెలిసిందే. రేటింగ్ కోసం విలువలు మరచి సంచనాలు సృష్టించేవారు ఉన్నారు. అలాగే రహస్యాలు లేదా ఇతరుల విషయాలు తెలుసుకుని అందరికి చెప్పడం కొందరికి అలవాటుగా మారుతుంది. రాజకీయాలలో కూడా ఇలాంటి వారు ఎక్కువగా ఉంటారు. మీలో ఈ అలవాటు తప్పన్న భావన కలగడంతో సంఘర్షణ ప్రారంభమయ్యింది. తప్పనితెలిసినా చెప్పకుండా ఉండలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళన, ఒత్తిడి తలెత్తి చెమట పట్టడం కడుపునొప్పి రావడం జరుగుతున్నది. కాబట్టి స్వీయనియంత్రణ కోసం ప్రయత్నించండి. ఆలోచన తలెత్తినప్పుడు మనసును మరొక దానిపై మళ్లించేందుకు కృషి చేయండి. ఖాళీగా లేకుండా అభిరుచులపై దృష్టి పెట్టండి. వీలుకాకపోతే కౌన్సెలింగ్

# కలయో! వైష్ణవ మాయయో !

ఆధ్యాత్మికం



ఒకరోజు షిరిడీ సంస్థానం అధికారి పాఠక్ గారికి ఉన్నట్లుండి 600 మంది భక్తులు వస్తున్నారని వర్తమానం అందింది. కనీసం రూ.1,200/- కావాలి. ఉన్న డబ్బును అప్పటికే ట్రెజరీలో కట్టేశారు. ఏం చేయాలా అని అంతా ఆలోచిస్తున్నారు. అంతలోనే ఇద్దరు వ్యక్తులు పాఠక్ దగ్గరకు వచ్చి, మాది షిరిడి, ఈ పైకం రేపు వినియోగించండి అని ఇచ్చి గబ గబా వెళ్లిపోయారు. విచారిస్తే, ఆ వ్యక్తులు షిరిడీ వాసులు కానేకారు. సొమ్ము సమయానికి అందింది. మూడవ రోజున ఒక భక్తుడు పాఠక్‌తో సాయి అబ్దుల్ వచ్చి మీకు డబ్బు ఇచ్చినట్లు మూడు రోజుల క్రితం కల వచ్చింది అన్నాడు. మల్కీగ్రామ నివాసి వెంకటరావు. ఒకసారి ఆయన కూతురు ఆపదలో ఉంటే షిరిడీ పోదాము అనుకున్నాడు. కానీ వెళ్లటం కుదరలేదు. సరిగ్గా అప్పుడే ఆయనకు సాయిబాబా ఫొటో, ఊది వచ్చాయి షిరిడీ నుంచి. ఊది పెట్టుకుని సాయిబాబా ఫొటోకు నమస్కారం చేసుకున్నాడు వెంటరావు. ఇక వెంటకరావు కుమార్తెకు అదే సమయంలో బలమైన ప్రేరణ కలిగి, ఫలానా రోజున. ఫలానా సమయంలో సాయిబాబాకు పూజ చేసి, ఆశీస్సులు కోరావా? అని ఉత్తరం రాసింది. సరి చూసుకున్నాడు. అదే సమయంలో ఊది, సాయిబాబా ఫొటో రావటం, తాను ప్రార్థించటం జరిగింది. ఇక వెంకటరావుకు సాయిబాబాపై నమ్మకం ఎక్కువ కాసాగింది. ఒకసారి ఆయనకు ఉండె నొప్పి వచ్చింది. స్పృహతప్పి పడిపోయాడు కూడా. ఆ సమయంలో ఆయనకు సాయినాథుని దర్శనమైంది. సాయిబాబాయే కాదు మరిద్దరు సాయి సేవకులు కూడా కనిపించారు. ఆ ఇద్దరు సాయి సేవకులు వెంకటరావు కాళ్ళు పట్టసాగారు. వెంకటరావు వద్దంటే వద్దని ఆ ఇరువుని వారించసాగాడు. కానీ వారు అంగీకరించలేదు. కొంత సమయం తరువాత ఆ ముగ్గురు అదృశ్యుల యారు. ఆయన 1918 ఈస్టర్ సెలవులకు (సుమారు ఇవి మార్చి చివరలో వస్తాయి) షిరిడీకి వెళ్లి సాయిబాబా దర్శనం చేసుకున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతులేదు. కారణం ఆయన కాళ్ళను పట్టిన ఇద్దరు సేవకులు అక్కడ ఉన్నారు. కలయో? వైష్ణమాయయో! అన్నట్లుంటాయి సాయీశనితో సంఘటనలు.



**- యం.పి.సాయినాథ్**

# 'జగనన్నకు చెబుదాం'లో 103 వినతులు

## పాల్గొన్న కలెక్టర్, ఎస్పి, ఇతర అధికారులు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్ర ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం మండలస్థాయిలో ఇచ్ఛాపురంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌బి లాఠకర్ ఆధ్వర్యంలో స్పందన అర్జీలు చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగినకార్యక్రమంలో 103 వినతులు అందాయి. జిల్లా ఎస్పి ఎ.ఆర్.రాధిక, జాయింట్ కలెక్టర్ నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీన, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్‌రావులు వినతులు స్వీకరించారు. మండపల్లి పంచాయతీలో భీమసాగరం గెడ్డ పనులు చేపట్టాలని సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య కోరారు. జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు వేయడం లేదని ఫిర్యాదు చేయడంతో ఎలక్ట్రికల్ ఎఈ గోవిందరావును పిలిచి సత్వరమే పనులు చేయాలని ఆదేశించారు. బెంతు ఒరియాలకు ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు మంజూరు చేసి రద్దు చేయడంపై బెంతు ఒరియాలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంజూరు చేశామని సర్టిఫికేట్లు జారీలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి జారీ అయ్యేలా చూస్తామని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయ పాల్గొని కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు తీసుకు వెళ్లారు. బాలకృష్ణాపురంగ్రామానికి చెందిన బదకల జ్యోతి అనే 6వ తరగతి విద్యార్థి సొరియాసిస్ వ్యాధితో బాధ పడుతుండడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే వైద్య పరీక్ష కోసం 50వేల రూపాయలు మంజూరు చేశారు. పింఛను కూడా ఇప్పించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి బెల్లుపడ కోటేరుబంద ఆక్రమణలు తొలగించి సర్వే చేయాలని కోరారు. ఎబిబి ప్రాజెక్ట్ ద్వారా చేపడుతున్న తాగునీటి పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జాతీయ రహదారి నుంచి బెల్లుపడ మీదుగా భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని కోరారు. ఎల్‌మ్యాక్స్ థియేటర్ వెనుక గల లేఅవుట్ వివాదంలో ఉన్న నేపథ్యంలో జగనన్న కాలనీ కోసం మరో స్థలం మంజూరు చేయాలని కోరారు. పురపాలక సంఘ పరిధిలో పురుషోత్తపురం బృందావన కాలనీలో విద్యుత్ సరఫరా సదుపాయం కల్పించాలని కోరారు. జనసేన నాయకులు దాసరి రాజు బెల్లుపడ కోటేరు బందను వైఎస్సార్ సీపీ నాయకులు ఆక్రమణలకు గురి చేశారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఆక్రమణలు తొలగించాలని కోరారు. బెల్లుపడ 12, 13 వార్డుల్లో తాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీధిలైట్లు సమస్య, రహదారి సమస్య ఉందని ఫిర్యాదు చేశారు. వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ప్రభుత్వ కార్యాలయాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎం.తోటూరు రైల్వే టన్నెల్‌లో మురుగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని టన్నెల్‌ను పునరుద్ధరించాలని కోరారు. 21, 22 వార్డుల్లో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపాలిటీలో సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని, సచివాలయంలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. 2016 మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డి.మీనాక్షి, డిఈఓ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీడీ గణపతిరావు, డ్వామా పీడీ చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, పలాస ఆర్‌డిఓ సీతారామమూర్తి, కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛావతి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు శుభరాట ఆవిష్కరణ

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల శుభరాటను శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. అక్టోబర్ 15 నుంచి 23 వరకు దసరా నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఉదయం వేకువజామున మర్దన కార్యక్రమం నిర్వహించింది. అనంతరం విశేషపూజలు నిర్వహించారు. గ్రామదేవత సంబరాల్లో సేవలందించిన కమిటీ సభ్యులను సన్మానించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రూరల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



స్థానిక రూరల్‌పోలీస్ స్టేషన్‌ను ఎస్పి జీఆర్ రాధిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు సత్వరమే తేల్చాలని ఆదేశించారు. అనంతరం పురుషోత్తపురం వద్ద చెక్‌పోస్టును పరిశీలించారు. మద్యం, నాటుసారా, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరెడ్డి, సిఐ ఈశ్వర్‌ప్రసాద్, రూరల్ ఎస్సై రమేష్, టౌన్ ఎస్సై గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మరో నాలుగు పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



నియోజకవర్గంలో మరో నాలుగు పోలింగ్ కే ంద్రాలు అదనంగా ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి సుమబాల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్‌కు వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 5 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బ్రాహ్మణ వీధి ఒరియా స్కూల్‌లో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మార్చినట్లు తెలియజేశారు. ప్రస్తుతం 295 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1400కు పైగా ఓటర్లు ఉన్న చోట నాలుగు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అనుమతులు లభిస్తే మొత్తం నియోజకవర్గం పోలింగ్ కేంద్రాల సంఖ్య 299కు చేరుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పలాస ఆర్‌డిఓ సీతారామ్మూర్తి, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీన, జాయింట్ కలెక్టర్ నవీన్, తహశీల్దార్ గురుప్రసాద్, ఎలక్షన్ డిటీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈదుపురంలో దసరా ఉత్సవాలకు ముస్తాబు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



ఈదుపురంలో దసరా నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా యువనాయకులు నర్తు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో శుభరాట ఆవిష్కరించారు. ప్రతి ఏటా గ్రామంలో 9 రోజుల పాటు దసరా నవరాత్రి ఉత్సవాలు విజయదశమి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా చేపడుతున్నట్లు ఉత్సవ కమిటీ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సంతోష్, రాము, రాజు, నరేష్, శ్రీను, ప్రశాంత్, జగదీష్, గిరి, రాజేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితునికి యువ భారత్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



రత్తకన్నకు చెందిన చిడిపోతు దిలీప్ అనే యువకుడు ఎల్‌మ్యాక్స్ థియేటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తేలుకుంచికి చెందిన యువ భారత్ సేవాఫౌండేషన్ కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేసింది. దాతలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న దిలీప్‌కు ఆర్థిక సాయం చేయాలని ఫౌండేషన్ సభ్యులు కోరారు.

# మోకాళ్లపై తెలుగుదేశం నాయకులు నిరసన

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మోకాళ్లపై తెలుగుదేశం నాయకులు నిరసన తెలియజేశారు. 15వ రోజు నిరాహారదీక్ష శిబిరంలో నందికి జాని, బోర శ్రీను, ఆశి ధర్మరాజురెడ్డి, నందికి కూర్మయ్యరెడ్డి, పైల మోహనరావు, చైతన్య ప్రధాన్, గుజ్జు మహేష్, బచ్చు లోహిదాసురెడ్డి, ఏదురు కుమార్‌రెడ్డిలు కూర్చున్నారు. వీరికి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, సదానంద రౌళో, బెందాళం రమేష్, సాడి సమదేవరెడ్డి, సీపాన వెంకటరమణ, కొండ శంకర్‌రెడ్డి, పాతిర్ల చంద్రశేఖర్‌రెడ్డి, బచ్చు మోహన్, బచ్చు శంకర్, సుభాష్ రౌళో సాలిన ఢిల్లీ, పత్రి తవిటయ్య తదితరులు సంఘీభావం తెలియజేశారు.

# చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ అమానుషం

## టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును సామాన్య ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపడుతున్న టీడీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. సైకో ముఖ్యమంత్రిని ఇంటికి ఎప్పుడు పంపించాలా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని రంగాల్లో ఇబ్బందులు పడుతుంటే జగన్ మాత్రం ఏ టీడీపీ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయాలో అని ఆలోచనలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అటు రైతాంగం ఇటు కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సమస్యలుపై ఆయా సంఘాలు రోడ్డు మీదకు వస్తుంటే పోలీసులతో అణచివేత చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వానికి ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అంతకు ముందు పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైకాపాను వీడి కూన రవికుమార్ సమక్షంలో తన నివాసంలో కలిశారు. వారిని కూన రవికుమార్ టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కింతలి ప్రసాదరావు, సిల్ల భాస్కరరావు, రాపాక బుజ్జి, కొంచాడ మనోహర్, సన్యాసిరావు, ఖండపు శ్రీనివాసరావు, రాపాక బుజ్జి, కొంచాడ మనోహర్, ఖండపు శ్రీనివాసరావు, తాడిపూడి మల్లేసు, ఆనందరావు, సూర్యనారాయణ, అప్పన్న, బి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస గ్రామంలో అన్నసంతర్పణ

ఆమదాలవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



వినాయక మహోత్సవం సందర్భంగా కొత్తవలస గ్రామంలో బుధవారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తవలస బాలల కమిటీ ఆధ్వర్యంలో అంజయ్య రోడ్‌లో గడచిన పది రోజులుగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామివారికి ప్రతిరోజు పూజలతో పాటు భజన కార్యక్రమం, ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. బుధవారం వినాయక మండపం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తవలస పరిసర గ్రామ ప్రజలతో పాటు జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, జనసైనికులుతో పాటు మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహనరావు, మాజీ ఉపసర్పంచ్ రోణంకి అప్పన్న, తులసీరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ రిలే నిరాహారదీక్షలో చేనేత కార్మికులు

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపులో భాగంగా ఇటీవల చంద్రబాబును ఎటువంటి సాక్ష్యాలు లేనప్పటికి జగన్మోహన్‌రెడ్డి పార్టీ కుట్రలో భాగంగా అన్యాయంగా అరెస్ట్ చేసిన తీరును వ్యతిరేకిస్తూ బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో 16వ రోజు నియోజకవర్గ చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, నియోజకవర్గ చేనేత కార్మికులు వచ్చి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# పర్లాకిమిడి మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎంజీఆర్

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



గజపతి జిల్లా పర్లాకిమిడి మాజీ ఎమ్మెల్యే కెంగం సూర్యారావు మాతృమూర్తి కెంగం తవిటమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. బుధవారం రాణిపేట గ్రామానికి పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు వెళ్లి పరామర్శించారు.

# పాతపట్నంలో లోతుగెడ్డ పాదయాత్రలో జన ప్రభంజనం

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పాతపట్నం నియోజకవర్గం మొత్తం పల్లెపల్లెకు జగనన్న సంక్షేమ యాత్ర, పాతపట్నంలో స్థానిక నాయకత్వం దిశగా తులసన్న యాత్ర అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టి పాదయాత్ర మొదలు పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భారీగాఅన్ని మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రతిపల్లెలో తులసన్నకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి తులసన్న వెంట నడిచారు. వృద్ధులు సైతం మళ్లీ జగనన్న రాజ్యం రావాలని ఈసారి పాతపట్నంలో స్థానికుల పాలన రావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. జగనన్న కోసం స్థానిక నాయకత్వం కోసం తులసన్న నేను సైతం అంటూ యువకులు, వృద్ధులు ఎండను సైతం లెక్క చేయకుండా తులసన్నతో కలిసి నడిచారు. కొత్తూరు నుంచి మార్తాపురం, కుంటిభద్ర, వసప, నివగాం, మాతల గ్రామంలో సైతం లోతుగెడ్డ తులసివరప్రసాదరావుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమం వేలాది సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ అప్పలరాజుతో మందస అభివృద్ధి జరిగింది

మందస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



పలాస, మందస మండలాల్లో ఉద్దాన ప్రాంతాలు మరియు గిరిజన గ్రామాలు మంత్రి అప్పలరాజు సారధ్యంలో అభివృద్ధి చెందాయని మండల పరిషత్ అధ్యక్షుడు డొక్కరి దానయ్య తెలిపారు. ఎంపీపీ దానయ్యతో పాటు డాక్టర్ వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ మందస మండలంలో వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మంఇనీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థలు దేశానికే వన్నె తెచ్చిన సచివాలయాలు దాదాపు పూర్తయ్యాయని దానయ్య, లక్ష్మణ్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని దానయ్య తెలిపారు.

# ఓంద్రుజోలలో డాక్టర్ వైఎస్సార్ 5వ వారం పొలంబడి

కొత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని ఓంద్రుజోల గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 5వ వారం పొలంబడి జరిగింది. పొలంబడి కార్యక్రమంలో రైతులకు పంట పరిసరాల విశ్లేషణ ఎలా చేయాలో తెలియజేయడం జరిగింది. గ్రూప్ డైనమిక్స్ కేటగిరిలో కలాన్ని సీసాలో ఇనుమడించే క్రీడ నిర్వహించడం జరిగింది. అలాగే చీడ పీడల నివారణకు వేపాకులు, ఆవుపేడ, ఆవు మూత్రంతో నీమాస్త్రం తయారీ విధానం వివరించడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, ప్రకృతి సేద్యం విభాగం నుంచి ఎస్.సూర్యనారాయణ, జగన్, గోవింద, విఎఎలు బూరెల్లి సౌజన్య, వసంత, పూర్ణిమ, షన్ముఖ, శశిధర్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# లోతుగెడ్డ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు జగనన్న సంక్షేమ యాత్ర

కొత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



స్థానిక వైకాపా నేత, మండల ఉపాధ్యక్షులు జిల్లా వైఎస్సార్ పార్టీ కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు ఆధ్వర్యంలో బుధవారం మండలంలో పల్లెపల్లెకు జగనన్న సంక్షేమ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మండల కేంద్రమైన కొత్తూరులో యాత్రను ప్రారంభించి మహార్తాపురం, కుంటిభద్ర వసప కాలనీ, వసప, నివగాం, మాతల, మాకవరం, కుద్దిగాం, పొన్నూటూరు తదితర గ్రామాల్లో వందలాది మంది వైఎస్సార్ కార్యకర్తలతో పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా స్థానిక నాయకత్వాన్ని బలపరచాలంటూ ఆయన ప్రజలను కోరారు. అలాగే వైకాపా ప్రభుత్వ హయాంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ పలు గ్రామాలను చుట్టిముట్టారు. అలాగే రానున్న ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాలంటూ ఆయన ప్రజలను కోరారు. అలాగే వైకాపా ప్రభుత్వ హయాంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ పలు గ్రామాలను చుట్టిముట్టారు. అలాగే రానున్న ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాలంటూ ప్రజలను కోరారు. పల్లెపల్లెకు జగనన్న సంక్షేమ యాత్ర కార్యక్రమంలో ప్రజలు చూపించిన ఆధారాభిమానాలు మరువరానివన్నారు. యాత్ర జరిపిన అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున ప్రజలు హాజరై లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు బ్రహ్మరథం పట్టడం విశేషం. కార్యక్రమంలో లోతుగెడ్డ వెంట మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# పివిఆర్‌పురంలో అభివృద్ధి అమోఘం

## సర్పంచ్ ఉదయాన జగన్మోహనరావు కృషి ఫలితమే

వీరఘట్టం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని పివిఆర్‌పురం (పాలమెట్ట) గ్రామంలో అభివృద్ధి రోజురోజుకు అంచలంచెలుగా ఎదిగి నేడు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండే విధంగా గ్రామ సర్పంచ్ ఉదయాన జగన్మోహనరావు పరిపాలన సాగించి ఈ అభివృద్ధికి నాందిగా నిలుస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. గ్రామంలో పంచాయతీ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి రహదారులకు ఇరువైపులా కాలువలు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో నిరంతరం రోడ్డుపైనే నీరు నిల్వ ఉండి బురదమయంగా మారిగ్రామ ప్రజలకు ఎంతగానో ఇబ్బందికరంగా ఉండే పరిస్థితులు లేకపోలేదు. అయితే యువకుడైన సర్పంచ్ జగన్ దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి,ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ల సహాయ సహకారాలతో నిధులను సమకూర్చి కాలువలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం నుంచి వచ్చిన 10లక్షల రూపాయల నిధులతో మెయిన్‌రోడ్డులోని ఇరువైపులా కాలువలను నిర్మించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో సిసి రోడ్లు, కాలువలు ఉన్నప్పటికి, ఎస్సీ, ఎస్టీ గూలవీధుల్లో రోడ్లుకు ఇరువైపులా కాలువలు నిర్మించాల్సి వుందన్నారు. వీటికి సుమారు 30లక్షల రూపాయల వరకు నిధులు ఖర్చు చేయాల్సి ఉందని సర్పంచ్ జగన్ చెబుతున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే గ్రామంలో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిధులు సమకూర్చి తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగా డ్రైనేజీలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ జగన్‌ను అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# నేడు బహుజన సమాజ్‌వాది పార్టీ సమావేశం

రాజాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గం పార్టీస్థాయిలో నేడు రాజాంలో గల సీతారామ థియేటర్ వెనుక గల బహుజన సమాజ్‌వాది పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ బోత్స బుద్ధుడు మరియు రిటైర్డ్ ఎమ్మార్వో డి.రామప్పుడు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు తప్పకుండా హాజరు కావాలని ఈ సమావేశంలో తెలిపారు. అలాగే నేడు గుర్రం జాషువా జయంతి పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఆయనకు నివాళులు అర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో సంబంధించి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

# బాబుతో నేను నిరసన కార్యక్రమంలో సంతకాల సేకరణ

సంతకవిటి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలో బాబుతో నేను నిరసన కార్యక్రమంలో భాగంగా సంతకవిటి బస్‌స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమం మాజీ తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, మండల టీడీపీ సీనియర్ నాయకులు గట్టి రఘుబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, సిహెచ్.మహేష్‌బాబు, ఎంపటాపు మురళి, వావిలపల్లి రమేష్, పులిట గ్రామ మాజీ సర్పంచ్ కొంచాడ త్రినాధరావు, పేడాడ సత్యం, గురుగుబిల్లి రాజులునాయుడు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

సంతకవిటి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



ఉద్యోగ రీత్యా సింగపూర్‌లో ఉన్న నవీన్ మల్లెల సిరిపురం జెడ్పీహెచ్ స్కూల్ క్రీడాకారులకు సుమారు 20వేలు రూపాయలు విలువ చేసే క్రీడా దుస్తులను అతని స్నేహితులు లెంక జగన్ (యుఎస్ఎ) ద్వారా పంపించారని హెచ్ఎం వి.వెంకటరావు తెలియజేశారు. వారికి పాఠశాల తరపున అభినందనలు తెలిపారు. హెచ్ఎం వజ్జ వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు ఈ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ.మహాలక్ష్మమయ్య, వెంకటరావు, ఆదినారాయణ, వెంకటరమణ, ఈశ్వరమ్మ, ధనలక్ష్మి, స్వామి, శ్రీరామమూర్తి, శ్రీనివాసం, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రామకృష్ణ, పి.రామమూర్తి, మురళి, శంకర్‌బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొని అభినందించారు.

# బాబుకు అండగా అక్కున చేర్చుకోండి

## ప్రజలకు నిమ్మక జయకృష్ణ పిలుపు

వీరఘట్టం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు అండగా నిలబడి అక్కున చేర్చుకోవాలని పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ పిలుపునిచ్చారు. వీరఘట్టం మండలం చలివెంద్రి గ్రామంలో మంగళవారం బాబుతో నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడును అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు ఈ రాష్ట్రానికి, యువత కోసం, ప్రజల కోసం ఎన్నో ప్రయోజనాలను చేకూర్చి ఎంతగానో మేలు చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమామహేశ్వరరావు, వెలగవాడ శ్రీనివాసరావు, నివర్తి శశికుమార్, వి.కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాగునీటి బోరు, రచ్చబండ కావాలని వినతి

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కార్యాలయంలో మండల కేంద్రంలోని ముస్లింవీధికి చెందిన మన్మధరావు, రాము, లక్ష్మి, ప్రసాదరావు, వనజ తదితరులు తాగునీటి బోరు మరియు రచ్చబండ కావాలని మామిడి శ్రీకాంత్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. మాజీ ఎఎంసి వైస్‌చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డితో పాటు జోగారావు, వసంత్, ప్రకాష్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీలోని జోగేశ్వరవీధికి చెందిన గుమ్మిడి శ్రావణి (16) అనే ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రావణి తల్లిదండ్రులు శ్రీను, లక్ష్మిలు తరచూ గొడవ పడుతుండడంతో తీవ్ర మనస్థాపం చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ లభ్యమైందని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ యాసిన్ తెలిపారు. ఇదిలా ఉండగా శ్రావణి తల్లి లక్ష్మి కొబ్బరిబొండాలు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తుండగా తండ్రి రిక్షా కార్మికుడిగా పని చేస్తూ మద్యానికి బానిసై తరచూ ఇంటిలో గొడవలు పడుతుండేవాళ్లని స్థానికులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రుల గొడవ కారణంగా చిన్నారి జీవితం అర్ధాంతరంగా ముగియడంతో కుటుంబంలోనూ, వీధిలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి.

28-9Pg10:Layout 1 1/1/02 6:28 AM Page 1



ఆట



# ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ, తేలిపోయిన మిడిలార్డర్

**రాజ్‌కోట్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్‌తో కలిసి రోహితశర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మాక్స్‌వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లిపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లి మ్యాక్స్‌వెట్ బౌలింగ్‌లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లి కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ ఫర్వాలేదనిపించగా కెఎల్‌రాహుల్ పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్రజడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్‌వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఈ సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

## అఫ్ఘానిస్థాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం



**కాబూల్:** ఆఫ్ఘనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 2023 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ నుంచి వైదొలుగుతానని తెలిపాడు. గాయాల బారిన పడకుండా కెరీర్‌ను ప్రొలాంగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా పొట్టి క్రికెట్‌కు అందుబాటులో ఉంటానని అన్నాడు. 2016లో ఆఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో ఆరంగేట్రం చేసిన నవీన్ 2021లో తన చివరి వన్డే ఆడాడు. కెరీర్‌లో కేవలం 7 వన్డేలు మాత్రమే ఆడిన నవీన్ 24 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నవీన్ తన వన్డే కెరీర్‌లో 14 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ గణాంకాలు 4,42గా ఉన్నాయి. నవీన్ ఐపిఎల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొంటున్నాడు. ఐపిఎల్ 2023లో కోహ్లితో గొడవతో నవీన్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్‌ఖాన్ తర్వాత అంతటి పాపులారిటీ ఉన్న నవీన్ ఫ్రాంచైజీ క్రికెట్ కోసం తన అంతర్జాతీయ కెరీర్‌ను వదులుకున్నాడు. ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్ జట్టు తమ రెండో వరల్డ్‌కప్ ఆడేందుకు నిన్ననే భారత్‌కు వచ్చింది. వార్మప్‌గేమ్ కోసం ఆఫ్ఘన్‌క్రికెటర్లు త్రివేండ్రంలో ల్యాండయ్యారు. తమ తొలి వరల్డ్‌కప్‌లో లీగ్‌స్టేజ్ దాటలేని ఆఫ్ఘన్ టీమ్ ఈసారి అగ్రశ్రేణి జట్లకు షాక్ ఇచ్చి సంచనాలు క్రియేట్ చేయాలని భావిస్తుంది. ఆఫ్ఘన్ జట్టులో నవీన్, రషీద్‌ఖాన్, మొహ్మద్ నబీ, రహ్మానుల్లా గుర్బాజ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

## ఎవర్ని సెలెక్ట్ చేయాలో మీరు చెప్తారా?

### జర్నలిస్టులపై మండిపడిన బాబర్ ఆజమ్!

**ఇస్లామాబాద్:** భారత్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం అన్ని జట్లు వరుసగా ఇక్కడకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ కూడా భారత్‌కు బయల్దేరింది. దీని కన్నా ముందు మీడియాతో ఆ టీం కెప్టెన్ బాబర్ ఆజమ్ మాట్లాడాడు. ఈ ప్రెస్ మీట్‌లో విలేకరుల ప్రశ్నలకు బాబర్ వెటకారంగా సమాధానాలు చెప్పడం వైరల్ అవుతోంది. ఇటీవలే పాకిస్తాన్ వరల్డ్ కప్ టీంను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో యువ పేస్ సంచలనం నసీంషాకు చోటు దక్కలేదు. గాయంతో ఇబ్బంది పడుతున్న అతను వరల్డ్ కప్ మిస్సయ్యాడు. అయితే పాక్ జట్టులో సరైన క్వాలిటీ స్పిన్నర్ లేదని వైస్ కెప్టెన్ షాదాబ్‌ఖాన్, మహ్మద్ నవాజ్, ఉసామా మిర్‌ను స్పిన్ బౌలింగ్ ఆప్షన్లుగా తీసుకున్నారు. ఈ క్రమంలో పాకిస్తాన్ దగ్గర సరైన స్పిన్నర్ లేదని, సెలెక్ట్ చేసిన స్పిన్నర్లు అంత గొప్పగా లేరని విలేకరులు ప్రశ్నించారు. ఈ క్వశ్చన్ ఏ మాత్రం నచ్చని బాబర్ సదరు విలేకరిని ఏకిపారేశాడు. సెలెక్ట్ చేసిన వాళ్లు బాగలేకపోతే ఎవరు మంచి స్పిన్నరో మీరే చెప్పండి అంటూ నిలదీశాడు. ఈ టీంను విలేకరులు తమ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి చూస్తున్నారని, అందుకే వాళ్లు అంత గొప్పగా లేరని అంటున్నారని బాబర్ చెప్పాడు.

# అమ్మాయిలు అదరగొట్టారు

## సింగపూర్‌ను చిత్తు చేసిన భారత్ మహిళల హాకీ టీం!

**హాంగ్‌ఝూ:** చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్‌తో టాప్‌లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్‌సింగ్ బజ్వా, అనంత్ జీత్‌సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్‌లో 18 యేళ్ల ఇషాసింగ్ చెలరేగింది. టీం ఈవెంట్‌లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె 25 మీటర్ల మహిళల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్‌లో 24 ఏళ్ల షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్‌లో 58,60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో కువైట్‌కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీద్ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెలరేగింది. సింగపూర్‌ను ఏకంగా 13,0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్‌లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్‌కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో



క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5,0 తేడాతో ఓడి ఇంటి ముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్‌లాండ్ జోడీపై విజయంతో రౌండ్ 16లో7 అడుగుపెట్టిందీ జంట. ఈ స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం అయిదో స్థానంలో నిలిచింది. ఇక భారత వుషూ ప్లేయర్ నారెమ్ రోషిబినా దేవి ఫైనల్ చేరింది. 2018లో కాంస్యం సాధించిన ఆమె ఈ సారి స్వర్ణం కోసం పోటీ పడనుంది. వరుసగా టెన్నిస్ ప్లేయర్లు ఇంటి దారి పడుతున్న సమయంలో డబుల్స్ ప్లేయర్లు రామ్‌కుమార్ రామనాథన్, సాకేత్ మైనేని జోడీ సెమీఫైనల్ చేరింది. దీంతో టెన్నిస్‌లో కూడా భారత్‌కు ఒక పతకం ఖాయమైనట్లే. ఇక ఆసియా గేమ్స్‌లో ఇప్పటి వరకు పాకిస్తాన్ చేతిలో ఓడని భారత పురుషుల స్క్వాష్ బృందం ఈసారి ఓటమిపాలైంది. పూల్ ఎ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌చేతిలో 2,1 తేడాతో భారత్ ఓడింది.



## ఆసియా క్రీడల్లో ఈషాసింగ్‌కు స్వర్ణం

### హార్షం వ్యక్తం చేసిన తెలంగాణ సిఎం కెసిఆర్

**హాంగ్జౌ:** చైనాలోని హాంగ్ ఝూ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. ఈషాసింగ్, మనుబాకర్, రిథిమ్ సంగ్వాన్‌లతో కూడిన భారత మహిళల జట్టు షూటింగ్‌లో పసిడి ప్రదర్శన కనబరిచింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో భారత మహిళల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ఈ జట్టులో తెలంగాణ అమ్మాయి ఈషాసింగ్ కూడా సభ్యురాలు కావడంతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం హార్షం వ్యక్తం చేసింది. దీనిపై తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. తెలంగాణ బిడ్డ ఈషాసింగ్ టీం స్వర్ణం సాధించిందంటూ సంతోషం వెలిబుచ్చారు. ఆసియా క్రీడల షూటింగ్ ఈవెంట్లో ఈషాసింగ్ టీమ్ 1759 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ అంతర్జాతీయ వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించడం ద్వారా తెలంగాణ ఖ్యాతిని జగద్విదితం చేయాలని ఆకాంక్షించారు.

# వాణిజ్యం

## ఎయిర్‌బ్యాగ్‌ల కేసుపై మహీంద్రా వివరణ


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తయారు చేసిన వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌ల పనితీరులో ఎలాంటి లోపం లేదని కంపెనీ స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి మహీంద్రా వాహనం కారణమంటూ నమోదైన కేసుపై సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఉపయోగిస్తున్న కారులోని ఎయిర్‌బ్యాగ్‌లలో ఎలాంటి లోపం లేదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ అపూర్వ్ మిశ్రా గతేడాది జనవరి14న కాన్పూర్ నుంచి లక్నోకు మహీంద్రా ఎస్‌యుపి వాహనంలో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్‌యుపి వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో అపూర్వ్ సీటు బెల్టు పెట్టుకున్నా, కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోలేదని ఆయన తండ్రి ఆరోపించారు. తన కుమారుడికి మృతికి మహీంద్రా సంస్థ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సహా మరో 12 మంది కారణమని ఆరోపిస్తూ కోర్టులో అపూర్వ్ తండ్రి కేసు వేశారు. ఈ నేపథ్యంలో మహీంద్రా వాహనాల్లో భద్రతా ప్రమాణాలపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. దీంతో మహీంద్రా సంస్థ ఈ కేసు గురించి ఒక ప్రకటన విడుదల చేసింది. అలానే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోక పోవడానికి గల కారణాలు వివరించింది.



అపూర్వ్ ఎస్‌యుపిలో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టుకున్నప్పటికీ, ప్రమాద సమయంలో కారు పల్టీలు కొట్టిన కారణంగా ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోలేదని వెల్లడించింది. కొంతమంది ఆరోపిస్తున్నట్లు తమ వాహనంలో ఎయిర్‌బ్యాగ్‌లు లేవనే వాదనలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత విషయంలో తమ సంస్థ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, దర్యాప్తు బృందాలు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపింది. అలాగే బాధితుడిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని ప్రకటనలో పేర్కొంది.

## టాప్ ఇండియన్ స్టార్టప్‌గా 'జెప్టో'


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఇటీవల యూనికార్న్‌గా అవతరించిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో మరో ఘనత సాధించింది. ఎక్కువ మంది ఇష్టపడే వర్క్ ప్లేస్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. లింక్డిన్ తాజాగా విడుదల చేసిన టాప్ 25 అంకుర సంస్థల జాబితాలో టాప్ స్టార్టప్‌గా నిలిచింది. ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ అయిన లింక్డిన్ బుధవారం 'టాప్ 25 ఇండియన్ స్టార్టప్'ల పేరిట జాబితా విడుదల చేసింది. నిపుణులు పని చేయాలనుకునే అంకుర సంస్థలకు యాన్యువల్ ర్యాంక్స్ ఇచ్చింది. అందులో జెప్టో ఫస్ట్ ర్యాంకుని సాధించింది. ఉద్యోగంలో ఎదుగుదల, ఉద్యోగార్థుల ఆసక్తి, సంస్థలో ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం వంటి కారణాలలో జెప్టో ఈస్థానంలో నిలిచింది. దీంతో గతేడాది నాలుగో స్థానంలో ఉన్న ఈ స్టార్టప్ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని అగ్రగామిగా నిలిచింది.



జెప్టో తర్వాత స్థానాల్లో ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటిటి ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్ఎం, స్కూరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. 'ఈ యేడాది జాబితాలో ఉన్న 20 అంకుర సంస్థల్లో 14 కొత్త స్టార్టప్‌లు కావడం విశేషం. ఇది దేశంలో స్టార్టప్ రంగంలో ఉన్న అపారమైన సామర్థ్యానికి అద్దంపడుతోంది' అని లింక్డిన్ ఇండియా తెలిపింది.

## టెక్ సిఇఒ దారుణ హత్య..


**వాషింగ్టన్, సెప్టెంబరు 27:** ఫోర్బ్స్ అండర్-30 జాబితాలో స్థానం సంపాదించుకున్న టెక్ కంపెనీ సిఇఒ, 26యేళ్ల పావ లాపెరే దారుణ హత్యకు గురయ్యారు. ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో చనిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. డేటా క్యూరేటింగ్ కంపెనీ ఎకోమ్యాప్ టెక్నాలజీస్ కో-ఫౌండర్ లాపెరే అమెరికాలోని బాల్టిమోర్ సిటీ కౌంటీలోని ప్రముఖ అపార్ట్‌మెంట్ మౌంటన వెర్నాన్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ అపార్ట్‌మెంట్ సర్వీస్ విభాగం నుంచి సమాచారం అందుకున్న బాల్టిమోర్ పోలీస్ డిపార్ట్‌మెంటన (బిపిడి) అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలమీద తీవ్రగాయమై మరణించినట్లు పోలీసు



లు గుర్తించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు. సిఇఒ హత్యలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న జాసన్ డీన్ బిల్లింగ్స్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల ప్రకారం జాసన్ డీన్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. హత్య చేస్తాడు. అఘాయిత్యాలకు పాల్పడతాడు. ఇతరులకు హాని కలిగించేలా అతను చేయాల్సినందతా చేస్తాడని' తాత్కాలిక పోలీసు కమిషనర్ రిచర్డ్ వర్లీ తెలిపారు. లాపెరే మరణంపై ఈ-కోమ్యాప్ టెక్నాలజీ సిబ్బంది విచారం వ్యక్తంచేస్తున్నారు. ఊహించలేని విషాదం. ఆమె మరణానికి కారణమైన పరిస్థితులు తీవ్ర బాధని కలిగిస్తున్నాయని ట్వీట్ చేసింది. ఈ-కోమ్యాప్ వృద్ధిలో లాపెరే దూరదృష్టి, అంకిత భావం కలిగిన గొప్ప లీడర్' అంటూ కొనియాడింది. వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం, లాపెరే స్టార్టప్ కంపెని ఇ-కోమ్యాప్ టెక్నాలజీ సిఇఒగా బాధ్యతలు నిర్వహించేవారు. ఫోర్బ్స్ అండర్ 30 ధనవంతుల జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యేడాది ఆగస్టులో, ఈ-కోమ్యాప్ విలువ 8 మిలియన్లకు చేరుకుందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

## సిగ్నేచర్ గ్లోబల్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 27:** సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది లిస్టింగ్ సమయంలోనే 15.5 శాతం ప్రీమియం ధరతో బిఎస్ఇలో దూసుకుపోయింది. దీంతో కంపెనీ షేర్ ఒక్కొక్కటి రూ.445 వద్ద జాబితా చేయబడింది. అయితే కంపెనీ మాత్రం షేర్ ధర ప్రైస్ బ్యాండ్ రూ.366-385గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 22 వరకు తెరవబడింది. సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా బిఎస్ఇలో రూ.445 వద్ద జాబితా చేయబడింది. కంపెనీ ఇంట్రాడేలో గరిష్టంగా రూ.474 రేటుకు చేరింది. అంటే మొదటి రోజే ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లు దాదాపు 20శాతానికిపైగా మంచి లాభాలను అందుకున్నారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.730 కోట్లను సమీకరించింది. దీని కోసం రూ.1.57 కోట్ల విలువైన తాజా షేర్లు జారీఅయ్యాయి. అలాగే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది.




రియాల్టీ రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ కరోనా తర్వాత మిడిల్ క్లాస్ ప్రజల అవసరాలకు గృహాలను నిర్మించే పనిలో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ-నేషనల్ కేపిటల్ రీజియన్‌లో సరసమైన గృహాలపై ప్రధానంగా దృష్టిసారించిందని సిగ్నేచర్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ప్రదీప్ అగర్వాల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజత్ కతురియా వెల్లడించారు.

## మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ టైఅప్

**ముంబై, సెప్టెంబరు 27:** మానవ జీవితంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఓపెన్‌ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి రాకతో ఏఐ టెక్నాలజీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది. గూగుల్ వంటి దిగ్గజాలతో పాటు పలు సంస్థలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో తమ మార్కు చూపించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భారతీయ సాంకేతిక ప్రపంచాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫోసిస్ జత కట్టింది. సంయుక్తంగా జెన్‌ఏఐ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి ఇరు దిగ్గజాలూ సిద్ధమయ్యాయి. తద్వారా ఇన్ఫోసిస్ టోపాజ్, అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీసెస్, అజూర్ కాగ్నిటివ్ సేవల అభివృద్ధికి రెండూ సహకరించుకోనున్నాయి. ఇరు కంపెనీలు తమ సొల్యూషన్స్‌తో ఎంటర్‌ప్రైజ్ ఫంక్షన్స్ మెరుగుపరచేందుకు కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను ఓ చోట చేర్చనున్నాయి. ఇంటిగేటెడ్ సొల్యూషన్స్ డేటా, ఏఐ కలయికతో బిజినెస్ ఉత్పాదకత పెంచడానికి, ఆదాయ వృద్ధిలో కొత్త మార్గాల అన్వేషణకు నడుం బిగించినట్లు ప్రకటన విడుదల చేశాయి. మైక్రోసాఫ్ట్ సహకారంతో ఇన్ఫోసిస్ టోపాజ్ తన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, డిజిటల్ నుంచి ఏఐ సొల్యూషన్‌లకు మారడానికి ప్రయత్నిస్తోంది. ఇందు కోసం అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్ మరియు అజూర్ కాగ్నిటివ్ సేవలను ఉపయోగించనుంది. ఈ తరహా ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌లు కస్టమర్ల ఉత్పాదకసామర్థ్యాన్నిపెంచి, టర్న్-అరౌండ్ టైం ని తగ్గిస్తాయి. తద్వారా భవిష్యత్ కొత్త వ్యాపారాల్లో పెట్టుబడులకు ద్వారాలు తెరుస్తాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలకు ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి సూచీలు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మూలంగా సూచీలు ఉదయం నష్టాలు చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 173.22 పాయింట్లు పెరిగి 66,118.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.75 పాయింట్లు పెరిగి 19,716.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఎన్‌బి షేరు ఇంట్రాడేలో నాలుగేళ్ల గరిష్టానికి చేరింది. దీంతో మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకు చేరువైంది. చివరకు షేరు విలువ 2.48 శాతం పెరిగి 81.30 రూపాయల వద్ద నిలిచింది.

## బైజూస్‌లో ఉద్యోగాల కోత..

**బెంగళూరు, సెప్టెంబరు 27:** దేశీయ అతిపెద్ద ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా దాదాపు 3,500 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. బైజూస్ ఇండియాకు ఇటీవలే కొత్త సిఇఒగా అర్జున్ మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే భారీ మార్పులకు సంస్థ సిద్ధం కావడం విశేషం. తొలగించబోయే ఉద్యోగుల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఉంటారని తెలుస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాల కోసం వెచ్చిస్తున్న వ్యయాన్ని తగ్గించుకోవాలన్నది ప్రణాళిక. అలాగే వివిధ విభాగాలను విలీనం చేసి అన్నింటినీ బైజూస్ కిందకే తీసుకొచ్చేందుకు అర్జున్ మోహన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కంపెనీలోని సీనియర్ ఉద్యోగులకు తెలియచేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారమే ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిధుల ప్రవాహంలో ఇప్పటికే ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీలైనంత వేగంగా పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలను అమలు చేసి వ్యయాలను నియంత్రించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండు విభాగాల్లో ఒకే స్టాఫ్‌ను ఉంచాలని బైజూస్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అదనంగా ఉన్నవారిని బయటకు పంపనున్నారు. అనుబంధ సంస్థ 'ఆకాశ్ సహా విదేశీ వ్యాపారాల్లో ఎలాంటి తొలగింపులు ఉండబోవని తెలుస్తోంది. బైజూస్‌లో 2021లో అత్యధికంగా 52వేల మంది ఉద్యోగులు పనిచేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 35వేలకు చేరి ఉంటుందని అంచనా.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.